

# ధర్మసేవకై సంసిద్ధం

## రూహి సంస్థానము







2వ పుస్తకం

# ధర్మ సేవకై సంసిద్ధం

రూహి సంస్థానము

Books in the Series:

Below are the current titles in the series designed by the Ruhi Institute. The books are intended to be used as the main sequence of courses in a systematic effort to enhance the capacity of youth and adults to serve their communities. The Ruhi Institute is also developing a set of courses that branch out from the third book in the series for training teachers of Bahá'í children's classes, as well as another set from Book 5 for raising up animators of junior youth groups. These, too, are indicated in the list below. It should be noted that the list may undergo change as experience in the field advances, and additional titles will be added as a number of curricular elements under development reach the stage where they can be made widely available.

| | |
|---|---|
| Book 1 | *Reflections on the Life of the Spirit* |
| Book 2 | *Arising to Serve* |
| Book 3 | *Teaching Children's Classes, Grade 1* |
| | *Teaching Children's Classes, Grade 2* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 3* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 4* (branch course) |
| Book 4 | *The Twin Manifestations* |
| Book 5 | *Releasing the Powers of Junior Youth* |
| | *Initial Impulse: The first branch course of Book 5* |
| | *Widening Circle: The second branch course of Book 5* |
| Book 6 | *Teaching the Cause* |
| Book 7 | *Walking Together on a Path of Service* |
| Book 8 | *The Covenant of Bahá'u'lláh* |
| Book 9 | *Gaining an Historical Perspective* |
| Book 10 | *Building Vibrant Communities* |
| Book 11 | *Material Means* |
| Book 12 | (forthcoming) |
| Book 13 | *Engaging in Social Action* |
| Book 14 | (forthcoming) |

Copyright © 1998, 2003, 2021 by the Ruhi Foundation, Colombia
All rights reserved. Edition 2.1.1.PE.PV (provisional translation) published September 2021

Originally published in Spanish as *Levantémonos a servir*
Copyright © 1987, 1996, 2020 by the Ruhi Foundation, Colombia
ISBN 978-958-52941-0-3

Permission for a limited printing of this book in Telugu has been granted to by the Ruhi Institute.

Ruhi Institute
Cali, Colombia
Email: instituto@ruhi.org
Website: www.ruhi.org



# బోధనలో ఆనందం

## ఉద్దేశ్యం

భగవద్వచనాన్ని సాటివారితో పంచుకోవడంలోనే

బోధనలో ఆనందం దాగి ఉందని గ్రహించడం

## 1 వ విభాగము

రూహి సంస్థానం అందించే *'ధర్మ సేవకై సంసిద్ధం'* అనే పుస్తకం, అది నిర్వహించే తరగతుల క్రమంలో రెండవది. ఇందులో 'అధ్యయనం-ఆచరణ' అనే రెండు ప్రక్రియలు కొనసాగుతాయి. మీ స్వీయ-ఆధ్యాత్మికతనూ, మేధాసంపత్తినీ మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నించడం, సమాజపరవర్తనకు దోహదపడటం అనే ద్వివిధ లక్ష్యాలను నెరవేర్చడానికి మీరు ప్రవేశించిన సేవాపథంలో ముందుకు సాగడంలో ఉపకరించడమే దీని ప్రధాన లక్ష్యం. మొదటి శిక్షణాక్రమంలో పాల్గొనడం ద్వారా, మనం సూచించే మార్గం ఏదైతే ఉన్నదో అది, బహాఉల్లా దివ్యలేఖనాలలో స్పష్టీకరింపబడిన ఒక నూతన ప్రపంచ వ్యవస్థ లక్ష్యసాధనపై మన దృష్టిని నిలిపి మనం సాగించే కార్యక్రమాలన్నీ ఒక సేవాకార్యక్రమాల శ్రేణితో రూపొందించబడ్డాయని ఇప్పటికే మీరు గ్రహించి ఉంటారు. అలా, మన జీవితాలకూ, మానవజీవితాలకూ బహాఉల్లా బోధనలను అనువర్తింప చేయడానికి మనం చేసే ప్రయత్నాల గురించి, మనం "సేవామార్గంలో సహపయనం" గా వ్యవహరించే మరొక పుస్తకంలో, ఉంది. తన దివ్యావిష్కరణను గురించి బహాఉల్లా ఈ వాక్కులలో స్వయంగా ఇలా వెల్లడించాడు.

> **''ఓ నా సేవకులారా! పవిత్రమును, దైవనిర్దేశితమును నగు నా దివ్యావిష్కరణము - మహోత్కృష్ట ప్రభలను వెదజల్లు యమూల్యరత్నముల నసంఖ్యాకములుగ తన యగాథముల యందున నిక్షిప్తపరచుకొనియున్న మహాసముద్రము వంటిది. ఈ మహాసాగర తీరములను చేర జాగృతుడై, యత్నించుట ప్రతి యన్వేషకుని కర్తవ్యము; తద్వారా, ఆతడు తన యన్వేషణోత్సాహమునకును, తా నొనరించిన యత్నములకును అనువుగ; భగవంతుని యనుల్లంఘనీయ, నిగూఢ దివ్యఫలకముల యందలి పూర్వనిర్దేశిత యపలబ్ధములలో భాగము నొందవచ్చును.''[1]**

ఈ మొదటి భాగంలో బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసముద్రంలో దాగిఉన్న విజ్ఞతామౌక్తికాలను మనం కనుగొని వాటిని ఇతరులతో పంచుకొన్నపుడు మన హృదయాలను నింపివేసే ఆనందం వంకకు మన ఆలోచనలు మరలుతాయి. ఆయన పవిత్రలేఖనాలలో మనం కనుగొన్న దివ్యమార్గదర్శన మౌక్తికాలు ఎంతటి ఉత్కృష్టమైనవో, ఎంతటి మనోజ్ఞమైనవో 1వ పుస్తకాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఇప్పటికే మీరు గ్రహించారు. మరికొన్ని ఉల్లేఖనాలపై పర్యాలోచన చేద్దాం.

> **''భగవద్వాణి యొక దీపిక; ఆ దీప్తియే ఈ వాక్కులు: మీరు ఒకే వృక్ష ఫలములు, ఒకే శాఖ పత్రములు''[2]**
>
> **''నా దృష్టిలో సమస్త వస్తువుల యందున న్యాయమే నా కత్యంత ప్రియమైనది. నన్ను కాంక్షించితివేని దానికి విముఖుడవు కావలదు; నేను నిన్ను విశ్వసింపవచ్చునుగాన దానిని అలక్ష్యము చేయవలదు.''[3]**
>
> **''మీరు వసియించు యుగపుటవసరములను గురించి తీవ్రముగ యోచింపుడు; మీ చర్చలను దాని యావశ్య కతల మీదను, అవసరముల మీదను కేంద్రీకరింపుడు.''[4]**
>
> **''సమస్త మానవులును నిత్యపురోగమనశీల నాగరికత నొక్కదానిని పురోగమింపజేయ సృజియింపబడి నారు.''[5]**
>
> **''ప్రపంచము గతియించిపోవును; కాని భగవత్ప్రేమ శాశ్వతముగా నుండును.''[6]**
>
> **''నీవే నా దివ్వె, నీ యందున్నది నా దీప్తి. అందుండి నీ ప్రకాశమునొందుము; నను వినా అన్యుల నరయ వలదు. ఏలయన, నిన్ను సమృద్ధునిగా సృజియించి, నీ పై నా యౌదార్యానుగ్రహములను వర్షించినాను.''[7]**

ఈ చిన్నచిన్న ఉల్లేఖనాలను మీరు కాలక్రమేణా కంఠస్థం చేయగలరు.

## ౨వ విభాగము

ఈ భాగం యొక్క ప్రధానాంశంపై చర్చలను ఆరంభించడానికి ముందు, మునుపటి విభాగంలోని మొదటి ఉల్లేఖనాన్ని మరొకసారి చదివి, ఈ క్రింది అభ్యాసాలను కొనసాగించండి:

1. ఈ క్రింది వాక్యాలను పూరించండి.

   అ. బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసాగర ____________________చేరుకొనుటకు__________________ ________________ మన కర్తవ్యం.

   ఆ. బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసాగర తీరములను చేరుకొనుటకై మనం యత్నించవలె, తద్వారా భగవంతుని ఫలకముల యందున పూర్వనిర్దేశితములైన __________________________________ యందున మనం భాగమునొంద వచ్చును.

   ఇ. బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసాగరము నుండి మనం భాగం పంచుకొనే ఉపలబ్ధములు (ప్రతిఫలములు) మన ___________________________కూ, మన __________________________________కూ అనుగుణంగా ఉంటాయి..

2. "జాగృతుడై" అన్న మాటకు అర్థం ఏమిటి?____________________________________________________________________

   ______________________________________________________________________________________________

3. "చేర యత్నించుట" అన్న మాటలకు అర్థం ఏమిటి?____________________________________________________________

   ______________________________________________________________________________________________

4. ప్రతి అన్వేషకుడు దేనిని చేర యత్నింపవలె?__________________________________________________________________

   ______________________________________________________________________________________________

5. అనువుగా ('అనుగుణంగా) అన్న మాటకు అర్థం ఏమిటి?______________________________________________________

   ______________________________________________________________________________________________

6. మనం చేసే ప్రయత్నాలకు అనువుగా ('అనుగుణంగా) తన దివ్యావిష్కరణ మహాసముద్రపు ఉపలబ్ధములు పొందగలమని బహాఉల్లా మనకు ప్రవచిస్తున్నాడు.

   అ. మనం ఈ ఉపలబ్ధముల గ్రహీతలం కావడానికి చేసే ప్రయత్నాలకు కొన్ని ఉదాహరణలను ఇవ్వండి:___________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ఆ. మనం అందుకునే ఉపలబ్ధములకు కొన్ని ఉదాహరణలను ఇవ్వండి. ________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

   ______________________________________________________________________________________________

## 3వ విభాగము

బహాఉల్లా దివ్యావిష్కరణమొక మహాసముద్రం వంటిమనీ, దాని అగాధములలో అమూల్యములైన మౌక్తికాలు నిక్షిప్తమై ఉన్నాయని తెలుసుకుని, మనలోని ప్రతి ఒక్కరమూ దాని ప్రతిఫలాలను అందుకోవడానికీ, దాని తీరలను చేరుకోవడంలో ఇతరులకు సహాయం చేయడానికీ గట్టిగా కృషిచేస్తాం; అయితే, ఈ మహాసముద్ర తీరాలు ఎంత దూరంలో ఉన్నయో మనలను మనం ప్రశ్నించుకోవాలి. బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

> **''ఓ నా సేవకులారా! నిజైకదైవము నాకు సాక్ష్యము! మహత్తరమును, దురవగాహాగాధమునునైన ఈ యుత్తుంగ సాగర మాశ్చర్యకరముగ మీ సామీప్యముననే యున్నది. మీ జీవనాడికన్నను యిదియే మీకెంత చేరువగనున్నదో వీక్షింపుడు. అభిలషించితిరేని, కనురెప్పపాటు వేగమున దానిం జేరి ఈ యనశ్వరోప కృతికిని, ఈ భగవత్కృపకును, ఈ యమర పురస్కృతికిని, మహాశక్తి సమన్వితమును, అనిర్వచనీయమును నగు ఈ మహదనుగ్రహమునకును పాత్రులు కండు.''[8]**

1. "ఈ మహత్తరమును, దురవగాహాగాధమును నైన ఉత్తుంగ సాగరం" అనే పదబంధం దేనిని సూచిస్తుంది?____________________

2. ఈ మహాసాగరం మనకు ఎంత సమీపాన ఉన్నది?____________________

3. ఈ మహాసాగరాన్ని మనం ఎంత త్వరగా చేరుకోగలం?-____________________

4. ఈ క్రింది వాక్యాలను పూరించండి:

అ. బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసాగరం ________________ మనకు సమీపంగా ఉన్నది.

ఆ. బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసాగరం మన జీవనాడికన్నను మనకు ________________ ఉన్నది..

ఇ. మనం అభిలషించినట్లయితే ____________ వేగమున ఆయన దివ్యావిష్కరణ సాగరమును ______, ఆయన______________ నకు_______ కాగలము.

ఈ. ________________ కనురెప్పపాటు వేగమున ఆయన దివ్యావిష్కరణ సాగరమును చేరి, ఆయన మహదనుగ్రహము నకు పాత్రులము కాగలము.

## 4వ విభాగము

బహాఉల్లా దివ్యావిష్కరణ మహాసముద్రమును చేరుకున్న తరువాత మనం, ఆయన దివ్య ధర్మానికీ మానవజాతికీ సేవచేసే ప్రయత్నములలో, దాని కోశాగారముల యందున్న దివ్య మార్గదర్శన మౌక్తికాలను, మన ప్రార్థనల ద్వారా, మనంచేసే ధ్యానం ద్వారా వెలికితీసి, వాటిని యధేచ్ఛగా, హృదయపూర్వకంగా ఇతరులతో పాటుపంచుకుంటాము. ఈ పవిత్ర కర్తవ్యాన్ని మనకు నిరంతం గుర్తుచేసే ఈ క్రింది ఉల్లేఖనాన్ని కంఠస్థం చేయడానికి కొంత సమయాన్ని వెచ్చించగలరు.

> **''భగవన్మార్గము నందలి ఓ పథికుడా! ఆయన కారుణ్యాంబుధి యందలి నీ భాగమును గ్రహియింపుము; తదగాధముల యందున నిగూఢముగ దాగియున్న వాటిని గోలుపోవలదు. తదైశ్వర్య పరిగ్రహీతవుగమ్ము. భూ స్వర్గముల యందలి సర్వులపైనను సంప్రోక్షితమైన యెడల, యీ మహాంభోధి బిందువొక్కటియే**

**సర్వశక్తిమంతుడును, సమస్త జ్ఞానియును, సకల వివేకియును నగు భగవంతుని యనుగ్రహముతో వారిని సుసంపన్నుల నొనరింపవచ్చును. దాని జీవప్రదాన జలములను పరిత్యాజ్య హస్తములతో సంగ్రహించి సమస్త సృజితములపైనను సత్వరమే చిల్కరింపుము. తన్మూలమున, మానవ నిర్దేశిత పరిధులనుండి యవి ప్రక్షాళిత ములై, భగవంతుని మహాపీఠమగు యీ పరమపవిత్ర, మహోజ్జ్వల దివ్యస్థలి సామీప్యత నొందవచ్చును.''**[9]

## 5వ విభాగము

అధ్యయనం-ఆచరణ అనే రెండు పద్ధతుల ద్వారా రూహి సంస్థానం వారి తరగతులను నిర్వహిస్తూ మనం ముందుకు సాగినపుడు సేవాపథంలో మన సామర్థ్యం ఇనుమడిస్తుంది.; మన హృదయాలకు అత్యంత ఆనందాన్ని తెచ్చిపెట్టి, మన ద్వివిధ లక్ష్యాలను — పిల్లల ఆధ్యాత్మిక విద్యాతరగతులను బోధించడం, ఆధ్యాత్మిక సశక్తీరణ కార్యక్రమంలో కిశోరప్రాయులు పాల్గొనేలా చూడడం, రూహి సంస్థానం వారి ప్రధానశ్రేణి పుస్తకాలను అధ్యయనం చేయడంలో ఒక బృందానికి సహకరించడంలో మనకు తోడ్పడే సేవాకార్యక్రమాలను చేపట్టగలుగుతాం. మనం ఇతరులతో- యువకులతో, వృద్ధులతో-పాలుపంచుకునే భగవద్వచనమే మన ఈ ఆధ్యాత్మిక పయనం అంతటా మనకు నిరంతర ప్రేరణ ఆవుతుంది. అందుచేత, మనం తరచుగా దానిపైనా (అంటే భగవద్వచన శక్తిపైన), మానవ హృదయం మీద అది చూపే ప్రభావంపైనా దృష్టిని పెట్టడం సముచితం. దాని శక్తిని గురించి ఈ క్రింది ఉల్లేఖనంలో బహాఉల్లా ఇలా ప్రవచించాడు:

**''భగవద్వచనమును మానవహృద్భూముల యందున వేళ్లూనుకొనిన చిఱుమొలకతో పోల్పవచ్చును. విజ్ఞతాయుత, పవిత్రీకృత, పావన వాగ్జలములతో తదభివృద్ధికి తోడ్పడుట మీ విధి; తద్వారా, దాని మూలము సుస్థిరమై, తత్శాఖలు స్వర్గములయంత సమున్నతములుగను, తదతీతములుగను విస్తరింపవచ్చును.''**[10]

1. భగవద్వచనమును దేనితో పోల్పవచ్చు? ______________________________

2. భగవద్వచన వృక్షపు వేర్లను ఎక్కడ నాటడం జరగింది?______________________________

3. ఈ వృక్షపు ఎదుగుదలను ఎలా కొనసాగించాలి?______________________________

4. ఈ వృక్షము ఎంతటి ఎత్తులకు విస్తరించగలదు? ______________________________

5. భగవద్వచనమును ఇతరులతో పంచుకోవడం ఎంత ప్రధానమో కొన్ని వాక్యాలలో వివరించండి.

______________________________
______________________________
______________________________
______________________________
______________________________

## 6వ విభాగము

దైనందిన జీవితాలలో మనం నిమగ్నమై ఉండే వివిధ కార్యకలాపాలను గురించి ఆలోచిద్దాం. మన శరీరాలకు పోషణ చేసుకుంటాం. నవీన పరిజ్ఞానాన్ని సంపాదించుకునేందుకూ, మన బుద్ధికుశలతను విస్తరింప చేసుకునేందుకూ అధ్యయనాలను చేస్తుంటాం. సమాజానికి ఉపకరించే సభ్యులుగా జీవించేందుకని మన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటాం. క్రీడలలోనూ, వినోద కార్యక్రమాలలోనూ పాల్గొంటాం. మన మేధోప్రగతికీ, మన భౌతికసౌఖ్యానికీ సర్వప్రధానమైన ఇటువంటి అనేక కార్యకలాపాలు మన సమయంలో అధికాంశాన్ని ఆక్రమిస్తాయి. అయితే, ప్రతిరోజునా - ఆధ్యాత్మికతా యుతమైన ప్రత్యేక క్షణాలు కూడా ఉంటూ ఉంటాయి. మనం ప్రార్థిస్తున్నప్పుడూ, మిత్రులతో కలిసి కానీ,

ఒంటరిగా కానీ మనలను మనం దృఢీకరించుకుంటున్నప్పుడూ, మన పరిజ్ఞానాన్నే, దివ్యబోధనలనో - అనేకానేక విధానాలలో ఏదో ఒక విధానంలో - బహాఉల్లా దివ్యావిష్కరణా మహాసముద్రంలో నిక్షిప్తమై ఉన్న ముత్యాలను కనుగొనడంలో మన చుట్టూ ఉన్నవారికి సాయపడు తున్నప్పుడో చోటుచేసుకునే ప్రత్యేక క్షణాలు కూడా ఉంటాయి. ఈ క్షణాలు అమూల్యమైనవి కావా?

ఈ దివ్యాశీస్సులలో పాలుపంచుకో గలగడాన్ని మించిన మహదానందం మరొకటి ఉందా?

మానవాళి సముద్ధరణకు మనలను అంకితం కమ్మని, అబ్దుల్-బహా మననెలా ప్రోత్సహించాడో మనమెప్పుడూ గుర్తుంచుకోవాలి:

**"మనమందరమూ ఒక దివ్యలక్ష్యంలో సమైక్యమై ఉన్నాము, ఐహిక లక్ష్యమేదీ మనది కాదు, మన ప్రియతమ అభిలాష ప్రపంచవ్యాప్తంగా భగవత్ప్రేమను పరివ్యాప్తం గావించడమే."** [11]

మీరు 1వ విభాగంలో కంఠస్థం చేసి ఉన్న ఉల్లేఖనాలలో ఒకదానిని ఒక మిత్రుడితో పంచుకునే అవకాశమే మీకు తటస్థించిందను కోండి. మీ మనస్సులో మీరు అనుభూతి చెందే ఆనందం ఎక్కడినుండి వస్తుంది? బహాఉల్లా వాక్కులతో మీ మిత్రుడి మనస్సు సముద్ధరింప బడాలని సహజంగానే మీరు ఆశిస్తారు. అయితే, ఆ మిత్రుడో, మిత్రురాలో మీరు ఆశించిన ఉత్సాహాన్ని ప్రదర్శించక పోతేనో? మీ మనస్సులోని ఆనందం ఆవిరైపోతుందా, పోదా? ఎందుకని?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

## 7వ విభాగము

జీవితాలలో మనం చేసే పనులన్నింటిలోనూ, సాటివారితో భగవద్వచనాన్ని పంచుకోవడంలో మనం గడిపే క్షణాలకు విశేషమైన ఆశీస్సులు ప్రసాదించబడి ఉన్నాయని గ్రహించినప్పుడు సేవ వల్ల మనకు కలిగే ఆనందం, సదరు కార్యక్రమంలోనే ఉన్నదనే అత్యంత ప్రధాన నిర్ణయానికి వచ్చివేస్తాం. మనం చేసే కార్యక్రమాలు సరైన ఫలితాలను తీసుకురావాలనే మనం ఆశిస్తాం; అయితే, ఫలితాల పట్ల అతి వ్యామోహాన్ని పెంచుకున్నా, ప్రశంసకో, విమర్శకో విపరీతంగా ప్రభావితులం అయినా మనం -- బోధనవల్ల కలిగిన ఆనందాన్ని కోల్పోతాం. సేవకు మనలను ప్రేరేపించవలసింది భగవంతుని పట్ల ఉండే ప్రేమ; అంతే తప్ప, విజయాన్ని సాధించాలి, ప్రయోజనాలను అందుకోవాలి, గుర్తింపును పొందాలి అన్న -- కాంక్ష మాత్రం కాదు. సంతోషపూరితమైన సేవకు కావలసింది: వీటన్నింటి పట్లనూ విరాగం (నిర్లిప్తత). ఈ అంశం గురించి సమీక్షించడంలో ఈ క్రింది ఉల్లేఖనాలు మీకు ఉపకరిస్తాయి:

**"ఓ ద్వంద్వదృష్టియుత మానవుడా! ఒక నేత్రమును మూసి వేరొక నేత్రమును తెరువుము. ప్రపంచమును, దానియందలి సకలమును అవలోకింపక యొక కంటిని మూయుము, ప్రియతముని పవిత్రసౌందర్యమును వీక్షించుటకై వేరొక చక్షువును వివృతమొనరింపుము."**[12]

**"ఓ మిత్రులారా! అంతముగాక తప్పని యందమునకై అనంతసౌందర్యమును పరిత్యజింపవలదు; ఈ ధూళియుత మర్త్యలోకముపై మీ మమకారములను నిలుపవలదు."** [13]

**"ఓ వాక్పుత్రుడా! నీ వదనమును నాదెసకు మరల్చి, సర్వస్వమును పరిత్యజింపుము, ఏలయన నా సామ్రాజ్య మనశ్వరము, నా సార్వభౌమాధికార మాద్యంతరహితము. నన్నుగాక, అన్యునాశించి నీ వీవిశ్వమును**

**నిరవధికముగ నన్వేషించినను, నిశ్చయముగ, నీ శోధన నిరర్థకమే."** [14]

**"ఓ ఉపకృతినొందిన అపరిచితుడా! నా శక్తియుతహస్తముచే నీ హృదయజ్యోతిని వెలిగించితిని; స్వార్థ, మోహములనెడి విరుద్ధపవనములతో దానిని ఆర్పివేయకు. నన్ను స్మరియించుటయే నీ సకలరుగ్మతలకు నివారణోపాయమని మరువకు. నా ప్రేమను నీ నిక్షేపనిధి గావించుకొని, అదియే నీకు దృష్టి, జీవన మనునటుల దానిని ప్రవర్ధమానము గావించు."** [15]

**"విరాగము సూర్యుని వంటిది; ఏ హృదయమునం దది ప్రకాశించిననూ, 'దురాశ, 'నేను' అనబడు అగ్నిని అణచి వేయును. అవగాహనాజ్యోతితో శోభిల్లిన దృష్టియుతుడు నిస్సంశయంగా ప్రపంచమునుండియు, తదాడంబరముల నుండియు తనను విముక్తము గావించుకొనును. మిమ్ము విచారగ్రస్తులను చేయు వీలును ప్రపంచమునకును, దాని నికృష్టతకును కల్పింపవలదు. సంపదలు విలాసములను చేకూర్పని, పేదరికము విలాపమును కల్పింపని యాతడు సంతోషాత్ముడు."** [16]

1. ప్రపంచం నుండి విముక్తం కావడమంటే సన్యాసిలా జీవించడమా? ____________________

2. ఈ ప్రపంచం నుండి విముక్తం కావడమూ, అదే సమయంలో వస్తుసంచయాన్ని సమకూర్చుకోవడమూ సాధ్యమా? ________

________________________________________

3. ఒక వ్యక్తి తన జీవితంలోని ప్రతిఘడియనూ నిజంగా తన పనికే అంకితం చేస్తున్నట్లైతే, అతడు/ఆమె ఈ ప్రాపంచిక వస్తు సంచయం నుండి విముక్తి చెందినట్లేనా? ______________________________

________________________________________

4. ఒక వ్యక్తి కేవలం తన మౌలికావసరాలను తీర్చుకోవడానికి సరిపడేంత పనిని మాత్రమే చేస్తూ, మిగతా సమయంలో ఏమీ చేయ కుండా ఉండిపోతే, అతడు/ఆమె ఈ ప్రపంచం నుండి విముక్తి చెందినట్లేనా? ____________________

________________________________________

5. సేవారంగంలో ఉన్నప్పుడు భౌతికంగా కలిగిన అసౌకర్యాన్ని సహించలేని వ్యక్తి ప్రపంచం నుండి విముక్తి చెందినట్లేనా? ________

________________________________________

6. భౌతిక వస్తుజాలంతోపాటు మనం వ్యామోహానికి లోనయ్యే అంశాలెన్నో ఉంటాయి. మీరు కనుక ఇక్కడ ఉన్నలాంటి వ్యక్తి అయితే, దేనిపట్ల వ్యామోహానికి లోనై ఉంటారు?

   __ తానొక సేవాకార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు దానినెవరూ పట్టించుకోకపోతే, ఇక అంతటితో దానిని వదిలివేసే వ్యక్తి

   __ తాను పంచుకుంటున్న భావాలను ఎవరైనా అంగీకరించనప్పుడు నిస్పృహకు లోనయ్యే వ్యక్తి

   __ ఇతరులు తిరస్కరిస్తారేమోనన్న భయం కొద్దీ తన నమ్మకాలను దాచుకునే వ్యక్తి

7. విరాగం అనేది అనాసక్తతకో, అజాగ్రత్తకో సంకేతం కాదు. ఇక్కడ ఉన్నవాటిలో ఏది, మనం విరాగులం కాదు అనడానికి సంకేతం?

   ______ ఇతరుల ప్రగతిని చూసి ఆనందానికి లోనవడం.

   ______ కొందరు పిల్లలు సరిగ్గా ప్రవర్తించకపోవడంతో ఇక ఆ తరగతికి బోధించకపోవడం.

   ______ తాను సాధించిన ఫలితాలను గొప్పగా చెప్పుకోవడం.

   ______ కష్టపడి చదవడం, తాను సాధించిన ప్రగతితో సంతృప్తి చెందడం.

______ ప్రజాసంక్షేమానికి ఉపకరించడంలో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి కష్టించి పనిచేయడం.

______ తన వృత్తిలో సమున్నతస్థాయిని సాధించేందుకై శ్రమించడం.

______ పరిశుభ్రతను పాటిస్తూ, ఇంటిని శుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవడం.

______ తన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవడం.

______ ఇతరుల సంక్షేమం పట్ల శ్రద్ధను వహించడం.

______ తన ప్రయత్నాలకు మెప్పు లభించనప్పుడు మనస్సును కష్టపెట్టుకోవడం.

8. ప్రతి ఒక్కరికీ విరాగం ఎంత ప్రధానమంటే, ఈ విభాగంలోని ఉల్లేఖనాలను అన్నింటినీ కంఠస్థం చేయవలసిందిగా కోరడమైనది.

## 8వ విభాగము

ఆహ్లాదభరితమైన సేవాజీవితానికి లభించే ఆశీస్సులను అందుకోవాలంటే, కృషి చేయాలన్న అభిలాషతో ఉండాలి మనం, అలాగే మన ప్రయత్నాలకు ఒక స్థాయి త్యాగమూ అవసరమౌతుంది. "త్యాగం," అనే మాటను తరచుగా మన దైనందిన జీవితాలలో ఉపయోగిస్తూనే ఉంటాం. మన స్నేహితురాలు తన పర్యటనను ముగించుకుని ఉదయానికల్లా తిరిగి వచ్చేస్తుందంటే, తనను తీసుకురావడానికని మనం ముందుగానే నిద్ర నుండి మేలుకుంటాం. కొన్ని గంటల నిద్రను త్యాగం చేశామని మనం అనవచ్చు. మన ఆప్తులెవరో అనారోగ్యం పాలై ఉంటారు. మన అభిమానవ్యాసంగం నుండి కొన్ని గంటల సమయాన్ని మనం వదులుకుంటాం. జీవితంలో మనమెంతో కష్టించి పనిచేయవలసిన సందర్భాలు వస్తూ ఉంటాయి; ఒక లక్ష్యాన్ని అందుకోవడం కోసం, మన సౌఖ్యాన్ని త్యాగం చేస్తున్నామని మనం అనుకోవచ్చు.

మనందరికీ కూడా - మన సమయాన్నీ, శక్తినీ, వీలున్నంత వరకూ, మన భౌతికవనరులలో కొంత భాగాన్ని సైతం ఉదారంగా వెచ్చిస్తూ, దివ్యధర్మాన్ని సేవించాలన్న ఆకాంక్ష ఉంటుంది. అలా వెచ్చిస్తున్నప్పుడు - సేవాపథంలో, మనం ఈ ప్రాపంచిక వస్తువులను త్యజించ వచ్చు గాక;, అయినప్పటికీ, ఆధ్యాత్మికంగా మనం అభివృద్ధి చెందుతున్నప్పుడు మనకు అందేదే అసలైన సంతోషమని మనం గుర్తుంచు కోవాలి. రాబోయే శిక్షణాక్రమాలలో మనకు - త్యాగనిరతిని గురించి మరింతగా సమీక్షించుకునే అవకాశం ఉంటుంది. ఒక చెట్టు అంకురించ డానికి విత్తనం తనను తానెలా త్యాగం చేసుకుంటుందో, అలాగే సమున్నతమైన దానికోసం స్వల్పమైన దానిని పరిత్యజించడం లాంటిది ఇందులో ఉన్నదని మొదటినుండీ మనం గుర్తుంచుకోవడం ముఖ్యం. త్యాగం సంతోషప్రదాయిని; నిరంతరయత్నాన్ని చేయాలని మనం అభిలషించేంత వరకూ, ఆ ఆనందం మనకు లభ్యం కాదు.

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

**"ఆయనను మన మన్వేషింపవలెననిన కృషి యావశ్యకము; ఆయనతో పునరైక్యతయను మకరందమును గ్రోలవలె ననిన పట్టుదల యావశ్యకము; మన మీచషకమును చవిచూసినచో, ప్రపంచమునే త్యజియింతుము."** [17]

ఇక, అబ్దుల్-బహా మనకు ఇలా సూచిస్తున్నాడు:

**"కనుక, మీరు విశ్రమింపవలదు, స్థిమితము నాశింపవలదు, ఈ క్షణభంగుర ప్రాపంచిక విలాసములకు మోహితులు కావలదు, ప్రతి బంధమునుండియూ విముక్తులు కండు, భగవంతుని దివ్యసామ్రాజ్యమున పూర్ణ స్థిరత్వ సముపార్జనమునకై మనఃపూర్వకముగా కృషి సల్పండి. స్వర్లోకైశ్వర్యముల నార్జించుకొనండి. దిన దినమునకూ మరింత దీప్తిని సంతరించుకొనండి. ఏకత్వ ద్వారమునకు చేరువ, మరింత చేరువ కండు."** [18]

మన లక్ష్యాల సాధనకు మనం ప్రయత్నాన్ని చేసితీరవలసిందేనని అందరం నమ్ముతాం. అయితే, ఈ చిన్న నమ్మకంలో మనం

మరచిపోకూడని ఆచరణాత్మక సూచనలు కొన్ని దాగి ఉన్నాయి. ఒకటి, అవసరమైన శక్తి పరిమాణానికీ, నెరవేర్చవలసిన లక్ష్యం లేదా బాధ్యత స్థాయికీ మధ్యన పరస్పర సంబంధం ఒకటి ఉందని మనం గుర్తుంచుకోవడం అవసరం.. స్వల్పయత్నంతోనే ఈ లక్ష్యాన్ని లేదా బాధ్యతను సాధించివేయవచ్చునని కనుక మనం భావిస్తున్నట్లైతే, మనలను మనం మోసం చేసుకుంటున్నామన్న మాట. అయితే, లెక్కలోకి తీసుకోవలసింది ప్రయత్నపు స్థాయిని మాత్రమే కాదు. స్థైర్యమూ, పట్టుదలా అవసరం. ఏకాగ్రత కావాలి. ఒక దానినుండి మరోదానికి దూకుతూ, పనిని చేయకుండా వదిలివేయడం కాకుండా, బాధ్యతలను నిర్వర్తించే అలవాటు అత్యవసరం. సగం సగం మనస్సును పెట్టి చేసే యత్నాలు ఎలాంటి ఫలితాలనూ ఇవ్వవు. బాలల ఆధ్యాత్మిక విద్యాతరగతి నొకదానిని ఊహించుకోండి. ప్రతి తరగతికీ సిద్ధం కావడానికీ, పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవడంలో విద్యార్థినీవిద్యార్థులకు తోడ్పడుతున్నంతసేపూ ఏకాగ్రతతో ఉండడానికీ, క్రమం తప్పకుండా పిల్లల తల్లి దండ్రులను సందర్శించడానికీ, వారం వారం వారి ప్రగతిని పరిశీలిస్తూ ఉండడానికీ గాను అధ్యాపకుడు కొన్ని గంటలను వెచ్చించాలి. ఎప్పుడో ఒకసారి అలా సిద్ధపడుతూ, అలసట కలిగినప్పుడు తరగతిని ముందే అర్ధాంతరంగా ముగించివేస్తూ, ప్రతి విద్యార్థిని గురించీ ఆలోచించ డానికీ, ఆ బాలుడి/బాలిక ప్రగతిని గురించి తల్లిదండ్రులతో చర్చించడానికీ అవసరమైన సమయాన్ని ఇవ్వలేని అధ్యాపకుడున్న - తరగతి "గతి" ఏమిటి? వేరే పని కారణంగా - అంటే, కేవలం, పట్నంనుండి తనను చూడవస్తున్న మిత్రుడితో సమయాన్ని గడిపేందుకని - తరగతిని రద్దు చేసివేస్తే?

మనం చేపట్టే ప్రతి ప్రయత్నానికీ తప్పకుండా అవసరమయ్యే కృషి పరిమాణమూ, నాణ్యతా - ఈ రెండింటి పట్లనూ మనం శ్రద్ధను వహించవలసిందేనని మనలను ఒప్పించడానికే - ఈ వ్యాఖ్యలు. ఇది కేవలం మనం పాల్గొనే సేవాకార్యక్రమాలకు మాత్రమే కాదు; మన అభివృద్ధికీ అనువర్తిస్తుంది. ఈ పుస్తకపరంపరకు సంబంధించిన మొదటిదానిలో మనం చర్చించుకున్న ఆధ్యాత్మికపరమైన అలవాట్లు—క్రమం తప్పకుండా ప్రార్థనలను చేయడం, ప్రతి రోజూ పవిత్రలేఖనాలను పఠించడం, బోధనలకు అనుగుణంగా జీవితాలను ఎలా మలుచుకోవాలో పర్యాలోచించడం, ఆధ్యాత్మిక (భక్తి) సమావేశాలలో మనస్ఫూర్తిగా పాల్గొనడం—కూడా నిరంతర ప్రయత్నం మీదనే ఆధార పడి ఉంటాయి. ప్రయత్నాన్ని గురించిన వ్యాఖ్యలు కొన్ని ఈ దిగువన ఉన్నాయి. వాటిల్లో ఏవి మీకు నిజంగా ఉపకరిస్తాయో నిర్ణయించు కుని, ఈ విషయం గురించి సమీక్షను ఇంకా సాగించండి.

______ తెలివైనవాడివే అయితే, కష్టించి పని చేయనక్కర లేదు

______ అంతదూరం వెళ్లడమెందుకు; అడ్డదారినే అన్వేషించా లెప్పుడూ.

______ కష్టే ఫలి.

______ గొప్పకలలు కను, నీ ఆశలు నిజమౌతాయి.

______ ఫలితాన్ని బట్టే ప్రయత్నం.

______ మహాయత్నం, మధురఫలం

______ మొదట్లో విజయుడివి కాకపోయినా, పదే పదే ప్రయత్నించు

______ నీకోసం పనిచేసేవాళ్లను తెచ్చుకోగలిగినప్పుడు, నీవెందుకు పనిచెయ్యడం?

______ దీనికి మరీ ఎక్కువ యత్నం అవసరమంటే, ఇక దీనికి అర్థం లేదన్నమాట.

______ స్థిరంగా, క్రమంతప్పకుండా వేసే చిన్నచిన్న అడుగులే సుదూరాలకు తీసుకుపోతాయి.

______ విలువైనదేదీ సులభంగా లభించదు.

______ ఔన్నత్యానికి హృదయపూర్వక అంకితబావం కావాలి.

______ వెయ్యిమైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలౌతుంది.

______ ఏదోలా బ్రతకడం, కుదరని పని. .

______ పనులు జరుగాలని ఎదురు చూడకూడదు; మనమే వాటి వెంటపడాలి

______ అదృష్టం ఉంటేనే విజయం.

______ మాయతో సాధించలేం, మన జంట లక్ష్యాన్ని.

______ మనలను మనం ప్రతిరోజూ పరిగణనకు తెచ్చుకోవాలి.

మనం మన ఆధ్యాత్మిక, మేధో పరమైన అభ్యుదయాన్ని సాధించేందుకూ, సమాజపరివర్తనకు తోడ్పడేందుకూ శ్రమిస్తూ సేవా పథంలో పయనిస్తాం. ఈజంట లక్ష్యపు సాధనకు మన పరంగా పెద్ద ప్రయత్నమే అవసరమన్నది స్పష్టం. బహాఉల్లా అంటున్నాడిలా:

**"అప్రతిమానుడైన దివ్యస్రష్ట - సమస్తమానవులనూ ఒకే పదార్థమునుండి సృజియించి, తన యన్య ప్రాణుల కన్నను వారి యథార్థతను మిన్న గావించినాడు. కావున, జయాపజయములైనను, లాభనష్టములైనను మనుజుని స్వయంకృతముల పైననే ఆధారితములు కావలె. ఆతడెంత యధికముగా ప్రయత్నించిన, అంత మహత్తరముగ నుండు నాతడి పురోగమనము."** [19]

మీరు ఈ పవిత్రలేఖన భాగాన్ని ఇంతవరకూ కంఠస్థం చేసి ఉండకపోతే, ఇప్పుడు చేయండి.

## 9వ విభాగము

సేవనుండి ఆనందాన్ని పొందేందుకుగాను, మనం కొన్ని దృక్పథాలను పెంపొందించుకోవాలి. ఉదాహరణకు, సేవ రూపేణా భగవంతుడు మనకు ప్రసాదించిన అనుగ్రహానికి మనం కృతజ్ఞులమై ఉండాలి; భగవంతుడి దివ్యధర్మాన్ని సేవిస్తూ, ఆయన కేదో ఉపకారం చేస్తున్నామనుకోవడం ఊహకు అందని విషయం కదా! నిరాశావాదాన్ని వీడి, ప్రపంచం పట్ల ఆశావహ దృక్పథంతో జీవితాన్ని ఆస్వాదించడాన్ని కూడా మనం నేర్చుకోవాలి. సేవాపథంలో ఎదురయ్యే అవరోధాలను, మనం ముందుకు సాగేందుకు మెట్లుగా మార్చుకోవచ్చు. కష్టాల మధ్యన కూడా, విశ్వాసపూరిత నయనాలతో మనం భవిష్యత్తులోకి చూడవచ్చు. అబ్దుల్-బహా వెలువరించిన ఈ వాక్కులు, మన యత్నాలకు స్వాభావికతను చేకూర్చవలసిన ఆశనూ, ఆశావహదృక్పథాన్నీ సూచిస్తాయి.

**"విత్తనము తొలుత యెంత చిన్నదియై యుండినను, తుద కది మహావృక్షము. విత్తనమును చూడవలదు, వృక్షమును, దాని పుష్పములను, దాని ఆకులను, దాని ఫలములను జూడుము."** [20]

**"మరి, దున్నవడిన దేవదేవుని క్షేత్రములయందున నిజ దివ్యహాలికుడు తన దాక్షిణ్య హస్తములతో నాటి, అనుగ్రహముల, ఆశీస్సుల వర్షముతో నీరువోసి యిపుడు సత్యాదిత్యుని ఉష్ణోగ్రతా, శోభలతో పరిపోషింపు చున్న యీ చిరుబీజపు ప్రాధాన్యతం దెలియుము."** [21]

**"ఎదుగుచు వృద్ధినొందు వృక్షమును జూచినయపుడు, దాని ఫలసాయముపై ఆశావహులు కండు. అది, వికసించి, తుదకు ఫలముల నిచ్చును. ఎండుదారువునో, వృద్ధవృక్షములనో జూచితివేని, ఫలసాయపు టాశ యుండదు.."** [22]

**"కావున, భగవత్ప్రియతములు, ఈ ఆశావృక్షమును పరిశ్రమపూర్వకముగ, తమ ప్రయాసాజలములతో పెంచి, పోషించి, పరిపోషింపవలె.."** [23]

**"భగవంతు డొసగు ఆశీస్సులకు హృదయము విముఖమైనచో, ఆనందము నెటులాశింపగలదది? తన యాశా విశ్వాసములను భగవత్కృపయం దుంచనిచో, విశ్రామము నెట కనుగొనగలదది?"** [24]

పై లేఖనభాగాలను సమీక్షించుకునేందుకై, దిగువ వాక్యాలను పూర్తి చేయండి:

1. విత్తనము తొలుత యెంత చిన్నదియై యుండినను, తుద కది ______________________.

2. మనం విత్తనాన్ని చూడకూడదు, మనం చూడవలసింది ______________________
______________________

3. ఇకప్పుడు, మనం గుర్తించవలసింది, భగవంతుడు తన దాక్షిణ్య హస్తములతో ______________________
______________________
__________ ప్రాధాన్యతను.

4. ఎదుగుతూ వృద్ధి చెందుతున్న వృక్షాన్ని చూసినప్పుడు, మనం ______________________
______________________

5. ఎదుగుతూ వృద్ధి చెందుతున్న వృక్షాన్ని చూసినప్పుడు, మనం ______________________
______________________ అన్న ఆశాభావంతో ఉండాలి.

6. ప్రయాసాజలములతో, మనం ______________________
______________________.

7. భగవంతు డొసగు ఆశీస్సులకు హృదయము విముఖమైనచో______________________
______________________

8. హృదయము తన యాశా విశ్వాసములను భగవత్కృపయం దుంచనిచో ______________________
______________________.

ఇప్పుడొక క్షణంపాటు ఆలోచించండి: వినయోపేత కృతజ్ఞతాభావ సమ్మిళితమైన మన ఆనందాన్విత ఆశావహస్ఫూర్తి సాటివారికి సంతోషప్రదమేనని మీరు అంగీకరిస్తారా? మరి, దివ్యధర్మ సేవకై సంసిద్ధమౌతూ, మానవజాతి సమీకరణాయుగమైన, నవయుగోదయపు శుభవర్త మానాన్ని మనం తీసుకువెళుతున్నామని మనమెప్పుడూ మనస్సులో ఉంచుకోవాలి. బహాఉల్లా ఈ వాక్కులు మన హృదయాలలో ప్రతిధ్వనించు గాక:

> **"క్రియాశీలురు సంతోషాత్ములు; అవగావానాశీలురు సంతోషాత్ములు; సత్యమునకు కట్టువడి, స్వర్గస్థిత సమస్తమునుండియు, భువిపైనగల సకలమునుండియు విముక్తుడైన మానవుడు సంతోషాత్ముడు."**[25]

## ప్రస్తావిత గ్రంథాలు


1. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్-తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, #153) [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), CLIII, par. 5, p. 369.]

2. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #132 [Ibid., CXXXII, par. 3, p. 326.]

3. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు (ఆంధ్రప్రదేశ్-తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ #2) [ Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 2, p. 3.]

4. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #106 [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CVI, par. 1, p. 241.

5. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #109 [Ibid., CIX, par. 2, p. 243.]

6. Bahá'u'lláh, in *Women: Extracts from the Writings of Bahá'u'lláh, 'Abdu'l-Bahá, Shoghi Effendi and the Universal House of Justice*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá'i´ Publishing Trust, 1986, 1997 printing), no. 53, p. 26.

7. నిగూఢ ప్రవచనములు, అరబ్బీ #11 [*The Hidden Words*, Arabic no. 11, p. 6.]

8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #153 [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CLIII, par. 5, p. 370.]

9. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #129 [Ibid., CXXIX, par. 1, p. 316.]

10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #43 [Ibid., XLIII, par. 9, p. 109.]

11. From a talk given on 19 November 1911, published in *Paris Talks*: *Addresses Given by 'Abdu'l-Bahá in 1911* (Wilmette: Bahá'i´ Publishing, 2006, 2016 printing), no. 32.2, p. 121.

12. నిగూఢ ప్రవచనములు, పారశీకం #12 [*The Hidden Words*, Persian no. 12, p. 26.]

13. నిగూఢ ప్రవచనములు, పారశీకం #14 [Ibid., Persian no. 14, p. 26.]

14. నిగూఢ ప్రవచనములు, అరబ్బీ #15 [Ibid., Arabic no. 15, p. 7.]

15. నిగూఢ ప్రవచనములు, పారశీకం #32 [Ibid., Persian no. 32, p. 33.]

16. Bahá'u'lláh, in *The Bahá'í World: Volume One, 1925–1926* (Wilmette: Bahá'í Publishing Trust, 1926, 1980 printing), p. 42.

17. *The Call of the Divine Beloved: Selected Mystical Works of Bahá'u'lláh* (Haifa: Bahá'i´ World Centre, 2018), no. 2.12, p. 17.

18. *Tablets of the Divine Plan: Revealed by 'Abdu'l-Bahá to the North American Bahá'ís* (Wilmette: Bahá'i´ Publishing Trust, 1993, 2006 printing), no. 13.6, pp. 95–96.

19. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #34 [*Gleanings from the Writings of Bahá'u'lláh*, XXXIV, par. 8, p. 91.]

20. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2010, 2015 printing), no. 40.3, pp. 118–19.

21. Ibid., no. 40.3, p. 119.

22. From a talk given on 11 May 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'i´ Publishing, 2012), par. 2, p. 153.

23. *Selections from the Writings of 'Abdu'l-Bahá*, no. 206.13, pp. 356–57.

24. From a talk given by 'Abdu'l-Bahá on 21 November 1911, published in *Paris Talks*, no. 34.8, p. 133.

25. Bahá'u'lláh, *Epistle to the Son of the Wolf* (Wilmette: Bahá'í Publishing Trust, 1988, 2016 printing), p. 139.



# ఉత్తేజభరిత చర్చలు

## ఉద్దేశ్యం

చర్చ సందర్భంగా, ఆధ్యాత్మిక సిద్ధాంతాలను
పరిచయం చేయగల సామర్థ్యాన్ని సముపార్జించుకోవడం.

## 1వ విభాగము

భగవద్వచనాన్ని సాటివారితో పంచుకోవడమన్న కార్యం వల్ల మనకు కలిగే అంతులేని ఆనందం గురించి, ఈ పుస్తకం మొదటి భాగంలో మనం చర్చించుకున్నాం. సేవాపథంలో మనం పయనించే కొద్దీ, బహాఉల్లా దివ్యావిష్కరణనుండి మనం ఏర్పరచుకునే అవగాహనలను మిత్రులతోనూ, పరిచయస్తులతోనూ చర్చించడానికి అనేకానేక అవకాశాలు మనకు వస్తూ ఉంటాయి. ఇక, మనం పెంపొందించుకోవలసిన అతిముఖ్యమైన ప్రావీణ్యతలలో – అర్థవంతమూ, ఉత్తేజభరితమూ అయిన చర్చకు మనం తోడ్పడేలా చేసేవీ ఉన్నాయి. ఈ రెండవ, మూడవ భాగాల ఉద్దేశ్యం: ఈ విషయంలో మీకు సహకరించడమే. ఇక్కడ మీరు: సందర్భోచితంగా ఆధ్యాత్మిక నియమాలను ప్రస్తావించడం ద్వారా, చర్చాస్థాయిని ఎలా పెంచాలన్న దానిని గురించి నిశితంగా ఆలోచిస్తారు. తరువాయి భాగంలో, మీ గ్రామంలోకానీ, సామీప్యప్రాంతంలోకానీ ఒక చైతన్యతర సమాజాన్ని నిర్మించడానికి చేస్తున్న సక్రమప్రయత్నంలో భాగంగా, కొన్ని ముఖ్యాంశాలపై చర్చల పరంపరను ఎలా ప్రారంభించి, కొనసాగించవచ్చునో మీరు అధ్యయనం చేస్తారు.

ఈ తదుపరి విభాగాలలో మనం చేసేది: వివిధ అంశాలపై పలు వివరణలను పరిశీలించడం; సరిగ్గా ఉల్లేఖనాలే కాకపోయినా, అవన్నీ – అబ్దుల్-బహా ప్రసంగాల, దివ్యఫలకాల అధారంగా కూర్చబడినవీ, ఆయన ఉపయోగించిన అనేకానేక పదబంధాలతో కూడినవీను. మీరు ప్రతి వివరణనూ అనేక పర్యాయాలు చదవాలి, అందులోని భావనాక్రమాన్ని గుర్తించాలి, వాటిని: మీ బృందసభ్యులతో కలిసి – ఎవరికివారు సహజరీతిలో వ్యక్తం చేయగలిగేంత వరకూ – వంతులవారీగా పెద్దగా చదువుతూ ఉండాలి. చర్చను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో దివ్యధర్మ బోధనలను వినియోగించడం సందర్భోచితమైనప్పుడు, వాటిని అవలీలగా పలకగలిగేలా తయారవడంలో, ఈ అభ్యాసం మీకు ఉపకరిస్తుంది.

అయితే, దివ్యలేఖన భాగాలను కంఠస్థం చేయడాన్ని ఈ భాగంలోనూ మీరు కొనసాగిస్తారు; ఎందుకంటే, మానవహృదయంలోనికి చొచ్చుకుపోగలిగేదీ, మీ ఉపన్యాసంతో సమ్మిళితం చేసినప్పుడు, శ్రోతపై ప్రగాఢమైన ప్రభావాన్ని కలిగించేదీ అయిన ఒక విశిష్ట శక్తి వాటికి – ఉన్నది. కాకపోతే, చర్చలో దివ్యలేఖనాల ఉల్లేఖనాలను ప్రస్తావించడానికి విజ్ఞత కావాలి. దివ్యధర్మబోధనలను వివరించే క్రమంలో, నేరుగా పవిత్రలేఖన భాగాలను ఉటంకించడానికీ, మన మాటలను ఉపయోగించడానికీ మధ్యన సంయమనాన్నీ, సమతౌల్యతనూ, పాటించడం అవసరం. ఈ సమతౌల్యతను సాధించే నిమిత్తం – దివ్యలేఖనాల అధ్యయనానికీ, వాటికి అనుగుణంగా మీ ఆలోచనలూ, అనుభూతులూ రూపుదిద్దుకునేలా చూసుకోవడానికీ గాను మీరు ఎంతో సమయాన్నీ, శక్తినీ వెచ్చించడం అవసరమౌతుంది.

## 2వ విభాగము

మీరు అధ్యయనం చేయవలసిన మొదటి వివరణ మానవాళికి ఒక దివ్యప్రబోధకుని ఆవశ్యకతకు సంబంధించినది:

జీవితాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు, ఖనిజ, వృక్ష, జంతు, మానవ ప్రపంచాలలో ప్రతిదానికీ కూడా – ఒక ప్రబోధకుడు అవసరమని మనం గమనిస్తాం. తోటకు తోటమాలి కావాలి. పుష్కలమైన పంట దిగుబడిని సాధించాలంటే, భూమికి రైతు అవసరం. మనిషిని కనుక ఒంటరిగా అడవిలో వదిలివేస్తే, అతడు జంతువిధానాలను అనుసరిస్తాడు. అతనికి విద్యను నేర్పితే, కార్యసాధనలో సమున్నత శిఖరాలను అందుకుంటాడు. ప్రబోధకులే లేకపోతే, నాగరికతే ఉండదు.

భౌతికపరమనీ, మానవపరమనీ, ఆధ్యాత్మికపరమనీ – విద్య మూడు రకాలు. భౌతిక విద్య శారీరకాభివృద్ధికి సంబంధించినది. మానవసంబంధిత విద్య – నాగరికతకూ, ప్రగతికీ సంబంధించినది. అది పరిపాలన, సామాజిక వ్యవస్థ, ప్రజాసంక్షేమం, వాణిజ్యం-పరిశ్రమలు, కళలు-విజ్ఞానశాస్త్రాలు, మహత్తరావిష్కరణలు, మహత్కార్యాలు వంటి రంగాలకు సంబంధించినది. ఆధ్యాత్మిక విద్యలో – దైవపరిపూర్ణతల సముపార్జన ఉంటుంది. ఇదే అసలైన విద్య; ఎందుకంటే, దీని సహాయంతోనే మానవుని మహోదాత్తలక్షణమైన ఆధ్యాత్మిక (ధార్మిక) స్వభావం అభివృద్ధిచెందుతుంది.

ప్రగతిసాధనలో, మానవాళికి – భౌతిక, మానసీయ, ఆధ్యాత్మిక విద్యావేత్తగా విస్పష్టసాధికారత గల ఒక దివ్యప్రబోధకుడు అవసరం. ఏ వ్యక్తి అయినా, "నేను గొప్ప జ్ఞానసంపన్నుడిని, అటువంటి ప్రబోధకుడి అవసరం నాకు లే," దని అంటే, అతను ప్రత్యక్షనిదర్శనాన్ని తిరస్కరిస్తున్నట్లే. ఇది: "నాకు చదువు అవసరం లేదు; నా స్వంత ఆలోచనతో, తెలివితో ప్రవర్తిస్తాను, ఉదాత్తస్థాయిని నా అంతట నేనే సాధిస్తా," నని ఒక పిల్లవాడు అనడం లాంటిదే.

శరీరపోషణ, ఆరోగ్యం వంటి అంశాలను సమన్వయపరచుకోవడంలో తనకు సహకరించగల, విజ్ఞానార్జన, ఆవిష్కరణ, పరిశోధనలలో పురోగమించేలా తనకు స్ఫూర్తిని ఇవ్వగల, ఇంకా ముఖ్యంగా – ఆత్మ సంబంధితమైన జీవితాన్ని తనకు ప్రసాదించగల ఒక పరిపూర్ణ ప్రబోధకుని అవసరం, మానవజాతికి ఎప్పుడూ ఉంటూనే వచ్చింది. సామాన్యమానవుడు ఇటువంటి సంక్లిష్టకార్యాలను సాధించలేడు. కేవలం, భగవంతుని దివ్యావతారాలకు మాత్రమే వాటిని సాధించగల శక్తి ఉంది. విశ్వమానవాళికి దివ్యవిద్యాప్రదాతలుగా ఉండేందుకని, ఎప్పటికప్పుడు భగవంతుడు ఎంచుకుని పంపుతూ వచ్చిన మహనీయులు వీరు.

1. ఈ వివరణను మీ బృందంలో పలుమార్లు చదివి, దీని సారాంశాన్ని తెలుసుకోవడంలో ఒకరికొకరు సహకరించుకోండి. ఇందులో ప్రస్తావించబడిన భావాలకు సంబంధించి ఒకరికొకరు ప్రశ్నలను వేసుకుంటూ సహజరీతిలో, స్థిమితం (అవలీల) గా వాటిని వ్యక్తం చేయడాన్ని మీరు సాధన చెయ్యాలి.

2. తరువాత, మీ రిక్కడ స్పష్టీకరించడం నేర్చుకున్న భావాలను ఒక చర్చలో ఎలా పరిచయం చేయవచ్చునో, మీ బృందంలో చర్చించండి. నిస్సందేహంగా, మీరు మీ మిత్రులతో – ఉన్నట్టుండి, అకస్మాత్తుగా – విద్య అనేది మూడు రకాలు అని చెప్పరు. ఇకప్పుడు, పై భావాలు సందర్భోచితాలేనని నిరూపణ అయ్యే రకరకాల వ్యవహరణా *(interaction)* లను గురించి ఆలోచించడం మీకు సముచితం. ఒక వేళ చర్చనీయాంశం – సామాజిక నైతిక పతనమో, ప్రపంచ సంక్షేమానికి ఎలా కృషి చేయడమో అనుకోండి. మిత్రులతో కుటుంబ సభ్యులతో, పరిచయస్తులతో మీరు పాల్గొనే వివిధ చర్చలను గురించీ సమీక్షించు కోండి. వారి మనస్సులను ఆక్రమించుకుని ఉన్న సమస్యలలో, ఈ వివరణలో ప్రస్తావితమైన భావాలు కేంద్రంగా జరిగే చర్చకు వారు మొగ్గుచూపేలా చేసేవి ఏవైనా ఉన్నాయా?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

3. ఇప్పుడు మీరు అధ్యయనం చేసి ఉన్నలాంటి అంశాలపై జరిగే చర్చలలో, తరచూ ప్రశ్నలు తలెత్తుతూ ఉంటాయి.''మీరు చెబుతున్న ఆ దివ్యబోధకులు ఎవరెవ,'' రని మిమ్మల్ని ఎవరైనా అడిగితే మీ రేమని జవాబిస్తారు?

________________________________________

________________________________________

________________________________________

4. బహావుల్లా దివ్యలేఖనాల నుండి, మానవాళికి ఒక దివ్యప్రబోధకుని ఆవశ్యకతను గురించిన కొన్ని ఉల్లేఖనాలను ఈ దిగువన ఇవ్వడం జరిగింది. వాటిని సమీక్షించి, కనీసం ఒక్కదానినైనా కంఠస్థం చేయండి. ఆ విధంగా మీరు మీ సంభాషణలో దివ్యలేఖన భాగాలను సందర్భోచితంగా సమ్మిళితం చేయగలరు.

> **''సమస్త మానవులును నిత్యపురోగమనశీల నాగరికత నొక్కదానిని పురోగమింపజేయ సృజియింపబడినారు.''[1]**
>
> **''నిజైకదైవము—సమున్నత మాయన వైభవము—మానవులకు స్వయంప్రకటితుడగుట యందలి పరమార్థము వారి యథార్థాంతర్యముల ఖనియందలి నిక్షిప్తమణులను బహిర్గత మొనరించుటయే.''[2]**
>
> **''మానవులచెంతకు తన దివ్యావతారముల నంపుటయందున భగవంతుని యుద్దేశ్యము ద్విముఖీనము. మొదటిది: మనుష్యసంతతి నజ్ఞానతిమిరము నుండి విముక్త మొనరించి, నిజావగాహనాజ్యోతి దెసకు వారిని నడిపించుట. రెండవది: మానవాళి శాంతి సౌఖ్యముల ననివార్య**

వెునరించి, వాటి స్థాపనకు సకలసాధనములనూ సమకూర్చుట."[3]

"మానవులకు సర్వకాల సర్వావస్థలయందునను తమ కుపదేశించి, తమను నిర్దేశించి, తమకు శిక్షణ నొసగి, బోధించు నట్టి యొకని అవసరముండును."[4]

## 3వ విభాగము

భగవంతుడిని, కేవలం ఆయన దివ్యావతారాల ద్వారా మాత్రమే ఎలా తెలుసుకోవచ్చునో, ఈ క్రింది పేరాలలో వివరించడం జరిగింది; మిత్రులతో సంభాషిస్తున్నప్పుడు అవి మీకు ఉపకరిస్తాయి:

> అనంత విశ్వాన్ని గురించి ఆలోచించండి. సృష్టికర్త ప్రమేయం లేకుండా అది సృష్టించబడి ఉండడం సాధ్యమేనా? అలా సృష్టించబడింది తన సృష్టికర్త అధివాస్తవికతను ఎప్పటికైనా గ్రహించగలదా? సృష్టి యావత్తునూ పరిశీలిస్తే, క్రింద ఉన్నది ఏదీ, తనకన్నా ఉన్నతమైన దాని శక్తిని గ్రహించ జాలదని మనకు అవగత మౌతుంది. కనుక, తా మెంతటి పరిణామానికి లోనైనప్పటికీ రాయైనా సరే, చెట్టైనా సరే – దృక్–శ్రవణ (అంటే చూడగల, వినగల) శక్తులను గురించి ఎన్నడూ ఊహించనైనా ఊహించలేవు. జంతువు ఎప్పటికీ మానవుడి అధివాస్తవికతను గ్రహించనూ లేదు, మానవచైతన్యశక్తిని అవగతం చేసుకోనూ లేదు. ఇక మన సృష్టికర్త అధివాస్తవికతను మనం, అంటే సృష్టించబడిన వాళ్లం, ఎలా అర్థం చేసుకోగలం?
>
> భగవంతుడు మన అవగాహనకు ఎన్నటికీ అందకపోయినప్పటికీ, ఆయనను గురించి తెలుసుకునే అవకాశం మనకు లేకుండా పోలేదు. భగవంతుని దివ్యావతారమైన ఒక విశిష్టమూర్తి, ఎప్పటికప్పుడు, భువిపై అవతరించడం జరుగుతూనే వచ్చింది. ఈ పవిత్రావతారమూర్తులలో: భగవంతుని పరిపూర్ణత, వదాన్యత, తేజస్సు – స్వచ్ఛమై, మెరుగుపెట్టబడిన అద్దంలో ప్రతిఫలించే సూర్యబింబంలా – దృగ్గోచరమౌతాయి. అద్దం సూర్యుడిని ప్రతిబింబిస్తుందీ అంటే, దాని అర్థం – సూర్యుడు తన సమున్నతస్థానం నుండి దిగి అద్దంలోకి వచ్చివేశాడని కాదు. ఆ విధంగానే, భగవంతుడు పవిత్రమైన దేవభూమి నుండి ఈ జీవనోపరితలం (భూమి) మీదికి దిగిరాడు. మరి దీని అర్థం ఏమిటంటే: భగవంతుని దివ్యనామాల, లక్షణాల, పరిపూర్ణతలను గురించి మానవజాతి తెలుసుకున్నదంతా కూడా ఆయన దివ్యావతారాలకే అనువర్తిస్తుందని.

1. ఈ వివరణను మీ బృందంలో పలుమార్లు చదివి, ఇందులోని విషయాన్ని గురించి ఒకరికొకరు వేసుకున్న ప్రశ్నలకు జవాబులను చెప్పుకున్న తరువాత, ఆయా భావాలను ఒక స్థాయి అలవోకతో వ్యక్తం చేయడాన్ని మీరు సాధన చెయ్యాలి.

2. ఇప్పుడు, మీ రిక్కడ తెలుసుకున్న భావాలను ఒక చర్చలో, సహజరీతిలో, ఎలా పరిచయం చేయగలరో మీ బృందంలో చర్చించండి. భగవంతుడి ఉనికిని గురించి కానీ, (మానవ) జీవితలక్ష్యం గురించి కానీ జరిగే చర్చలో ఈ పరిచయాన్ని సులభంగానే చేయవచ్చు. ఈ భావాలను మీ కుటుంబంతోనూ, మిత్రులతోనూ పంచుకోవడానికి మీకు అవకాశాన్ని కల్పించే చర్చలో, తలెత్తే కొన్ని ఇతర అంశాలూ, ప్రశ్నలూ ఏమిటి?

3. ఒక వేళ, మీ మిత్రులతో జరుగుతున్న ఒక చర్చలో, మీరిప్పుడు అధ్యయనం చేసి ఉన్న భావాలను పరిచయంచేసే అవకాశం కలిగిందనుకోండి. "భగవంతుని దివ్యావతారం ద్వారా, ఆయనను గురించి మనకు తెలిసిన (కొన్ని) అంశా లేమిటి?" అని మిమ్మల్ని ఎవరైనా అడిగితే, మీ రేమని జవాబిస్తారు?

4. మిత్రులతో ఈ అంశం గురించి మాట్లాడేటప్పుడు ఉటంకించేందుకు వీలుగా, బహాఉల్లా దివ్యలేఖనాల నుండి ప్రస్తావితాలైన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఒకదానినో, కొన్నింటినో మీరు కంఠస్థం చేయవచ్చు:

> **"సత్యసూర్యోద్భవులైన ఈ తేజోమూర్తులను గురించిన పరిజ్ఞానము నొందుట, వారిని యెఱుగుటమూలమున దక్క, సమస్తవస్తు మూలమైన ఆయనను గురించిన పరిజ్ఞానసాధనయూ, ఆయనను గురించిన యెఱుకయూ అసాధ్యములు."[5]**

> **"దివ్యావతార స్వరూపుడు సర్వదా భగవంతుని ప్రతినిధియే, భగవంతుని ప్రవాచకుడే. నిజమున కాయన, భగవంతుని మహోత్కృష్టబిరుదప్రభాతము, ఆయన మహోన్నతలక్షణోదయస్థానము."[6]**

> **"అంతియేగాక, భగవంతుని యీ దివ్యావతారములయందలి ప్రతియొక్కరి సమస్త కార్యకలాపము లును – వారికి చెందినది యేదైనను, మున్ముందు వారు ప్రదర్శించునది యేదైనను – దైవ నిర్దేశితములే ననియూ, ఆయన దివ్యేచ్ఛాపరమలక్ష్యముల యభివ్యక్తీకరణమనియూ దృఢముగా విశ్వసింపుడు."[7]**

## 4వ విభాగము

మతపరమైన ఏకత్వం అన్నది అనేకమందికి ఆసక్తిని గొలిపే అంశం, కనుక, మీకు పలు సందర్భాలలో ఈ దిగువన ఉన్న భావాలు, ఉపకరిస్తాయి :

> ఏ దీపంనుండి ప్రసరించినా, వెలుగును మనం ప్రేమించాలి. ఏ తోటలో వికసించినా, గులాబీని మనం ప్రేమించాలి. ఏ మూలంనుండి అవతరించినా, సత్యాన్ని మనం అనుసరించాలి. ఒకే దీపికను అంటిపెట్టుకుని ఉండడమనేది, మనలను మరో దీపం ఇచ్చే వెలుగును అభిమానించనివ్వదు. సత్యాన్ని అన్వేషించడంలో మనం, పూర్వం ఏర్పరుచుకుని ఉన్న భావాలనూ, పక్షపాతధోరణులనూ విడనాడాలి. మన కలశం స్వార్థపూరితమైతే, ఇక అందులో జీవనజలానికి స్థానం ఉండదు.
>
> మతమనేది ప్రపంచానికి వెలుగు. అది మన అడుగులకు దిశానిర్దేశం చేస్తుంది, మనకు అంతులేని ఆనందద్వారాలను తెరిచిపెడుతుంది. మహత్తరమైన అని మతాల బోధనలనూ (పిడివాదపు) సంకుచిత విశ్వాసాల పరిమితులూ, అంధానుకరణమూ లేకుండా సంశోధిస్తున్నప్పుడు, ఒకే పునాదిపై అవి నెలకొని ఉన్నాయని మనకు తెలియవస్తుంది. అవి అన్నీ భగవంతుని గురించిన జ్ఞానాన్నే వెల్లడిస్తాయి; మానవప్రపంచాభ్యున్నతిని ఆకాంక్షిస్తాయి.
>
> అయితే, దేశ, కాలావసరాలనుబట్టి , ప్రతి మతమూ ప్రచారం చేసే సామాజిక నియమనిబంధనలలో వ్యత్యాసా లుంటాయి. అయితే, తత్త్వపరంగా మతాలన్నీ ఒక్కటే. అవి విశ్వాసాన్నీ, జ్ఞానాన్నీ, సునిశ్చయాన్నీ, న్యాయాన్నీ, దైవభక్తినీ, ఉదాత్తమనస్తత్వాన్నీ, భగవత్ప్రేమనూ, దాతృత్వాన్నీ పెంపొందిస్తాయి. స్వచ్ఛతనూ, విరాగాన్నీ, సహిష్ణుతనూ, ఓరిమినీ, స్థైర్యాన్నీ అవి బోధిస్తాయి. ఈ మానవసుగుణాలు ప్రతి దివ్యపాలనాకాలంలోనూ పునరావృతమౌతూ ఉంటాయి.
>
> మతానికి మౌలికస్వభావమైన ఏకత్వాన్ని – పక్షపాతాల వల్లనూ, అంధానుకరణల కారణంగానూ, అనేకమంది గ్రహించలేకపోతూ ఉండడం దురదృష్టకరం. సత్యమే మానవాళికి భగవంతుని మార్గదర్శకత్వం; సత్యంలో శాఖలు లేవు; అది ఒక్కటే. మనం కనుక, పూర్వపూర్వం ఏర్పరుచుకుని ఉన్న భావాలను అవతలపెట్టి, స్వతంత్రంగా సత్యశోధన గావించినట్లైతే, మన అన్వేషణ సమైక్యత వంకకే దారి తీస్తుంది. మతం మనలను సమైక్యపరచాలి; ప్రజలలో అది అనురాగబంధాలను నెలకొల్పాలి. విరోధానికీ, కలహానికీ హేతువైతే మాత్రం, ఇక అది (మతం) లేకపోవడం ఉత్తమం.

1. ఈ వివరణను మీరు మునుపటి విభాగంలో మాదిరిగానే, మీ బృందంలో అనేక పర్యాయాలు చదివి, ఆయా భావాలపై ఒకరినొకరు ప్రశ్నలను వేసుకుంటూ, వాటిని చక్కగా వ్యక్తీకరించడాన్ని సాధన చేయండి.

2. ఇక్కడ అధ్యయనం చేసిన భావాలను, ఏదైనా ఒక చర్చలో – అంటే, ప్రజల మనస్సులలో మరీ తరచుగా మెదిలే మతసంక్షోభం గురించి జరిగేది – సమ్మిళితం చేయడంలో మీ రెలా వ్యవహరిస్తారో మీ బృందంలో చర్చించండి. అయితే, మీరు ఉండవలసింది కూడా సత్యాన్వేషణ ప్రాముఖ్యతపై చర్చించుకునే వారూ, ప్రచారాలకు ప్రభావితులు కానివారూ అయిన పలువురు మిత్రులతోనే. మీరు ఈమధ్య కాలంలో మిత్రులతోనూ–పొరుగువారితోనూ, సహకార్యకర్తలతోనూ–పరిచయస్తులతోనూ జరిపిన చర్చలను పునరావలోకనం చేసుకోండి. వారి మనస్సులను ఆక్రమించుకున్న సమస్యలలో, ఈ భావాలు కేంద్రంగా జరిగే చర్చతో ప్రయోజనాన్ని పొందేవి కొన్నైనా ఉన్నాయా?

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

3. చర్చలో పై భావాలను పంచుకున్న తరువాత, "సకల మతాలకూ సర్వసాధారణమైన (కొన్ని) సత్యాలేమి," టని మిమ్మల్ని ఎవరైనా అడిగితే మీరెలా జవాబిస్తారు?

________________________________________________

________________________________________________

________________________________________________

4. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ప్రస్తావించబడిన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఒకటి రెండింటిని కంఠస్థం చేయవలసిందిగా మీకు సూచించడమైనది:

**"ఏ జాతీయులైనను, ఏ మతస్థులైనను, ప్రపంచజను లెల్లరును – ఒకే దివ్యమూలమునుండి తమ స్ఫూర్తి నొందెద రనుటకును, వా రెల్లరును ఒకే దైవానుయాయులనుటకును సందియ మేదియు నుండరాదు."[8]**

**"సర్వమతానుయాయులతో స్నేహసౌహార్ద స్ఫూర్తితో సహవాసము చేయుడు."[9]**

**"ఓ మానవ బాలలారా! దైవధర్మాన్నీ, ఆయన మతాన్నీ సృష్టించటంలోగల ప్రధానఉద్దేశ్యం – మానవాళి ప్రయోజనాలను పరిరక్షించడం, మానవజాతి మధ్య ఐక్యతను పెంపొందించడం. . ."[10]**

**"ప్రేమనూ, ఐకమత్యమునూ పెంపొందించుటకే భగవంతుని మతమువున్నది; దానిని వైరమునకును, కలహమునకును కారణము కానీయవలదు."[11]**

## 6వ విభాగము

మీరు అధ్యయనం చేయవలసిన తదుపరి విషయం – విజ్ఞానశాస్త్రానికీ, మతానికి మధ్యన ఉన్న అనుబంధం.

మతం విజ్ఞానశాస్త్రానికి అనుగుణ్యమై ఉండాలి. మనం నిజాన్ని గ్రహించగలిగేందుకు గాను, భగవంతుడు మనకు తార్కిక (విచక్షణా) శక్తిని ప్రసాదించాడు. విజ్ఞానశాస్త్రమూ, మతమూ – రెండూ కూడా, తార్కిక ప్రమాణాలను అందుకోవలసి ఉంటుంది. కనుక, అవి పరస్పరం అనుసరణీయాలై ఉండాలి. అవి: మానవమేధ మహోన్నతశిఖరాలకు ఎగసిపోగలిగేందుకూ, మానవాళి గగనయానం చేయగలిగేందుకూ ఉపకరించే రెండు రెక్కలు. ఒక్కటే రెక్కచాలదు.

విజ్ఞానశాస్త్రం దైవానుగ్రహమే. అది భౌతికప్రపంచ సిద్ధాంతాలను కనుగొంటుంది, ప్రకృతి మనకు విధించిన పరిమితులను మనం అధిగమించగలిగేలా చేస్తుంది. వైజ్ఞానిక సాధనాల సహాయంతో మనం మామూలు కంటికి అగుపించని వస్తువులను చూస్తాం, క్షణ మాత్రంలో సుదూరప్రాంతాలతో సమాచార వినిమయం చేసుకుంటాం. గతాన్నీ, వర్తమానాన్నీ విజ్ఞానశాస్త్రం అనుసంధానిస్తుంది, భవిష్యత్ మర్మాలను గ్రహిస్తుంది. వైజ్ఞానికావిష్కరణల మీదనే ప్రజాభ్యుదయం ఆధారితమౌతుంది.

భగవంతుడి మతం సత్యాన్ని సముద్ధరిస్తుంది, జ్ఞానానికి తోడ్పాటు నిస్తుంది, మానవజాతి సభ్యతను నేర్పుతుంది. మతరహిత విజ్ఞానశాస్త్రం భౌతికవాదాన్ని ప్రతిపాదించే సాధనమౌతుంది; చివరికి నిస్పృహకు దారి తీస్తుంది. మతం విజ్ఞానశాస్త్రాన్ని వ్యతిరేకిస్తే, వట్టి మూఢవిశ్వాసంగా నిలిచిపోతుంది. మతమూ, విజ్ఞానశాస్త్రమూ సామరస్యపూర్వకంగా కలిసి పయనిస్తే, మానవాళికి దుఃఖహేతువులైన విద్వేష, కాఠిన్యాలలో అధికాంశం అంతరించిపోతాయి.

1. ఎప్పటిలాగే, విషయాన్ని సహజంగా వ్యక్తీకరించగలిగేంత చక్కగా నేర్చుకునే వరకూ, వివరణను – పేరా పేరానూ – మీ బృందంలో పలుమార్లు చదివి, ఒకరినొకరు ప్రశ్నలను వేసుకోండి.

2. "'మతం గతః', మానవాళి సమస్యల నన్నింటినీ పరిష్కరించేది 'సైన్సే'" నని ఎవరైనా అంటే, మీ రెలా స్పందిస్తారు? మతమంటే మూఢవిశ్వాసం కాదనీ, విజ్ఞానశాస్త్ర రహితమైతేనే అది అలా తయారౌతుందనీ, మతరహితవిజ్ఞానశాస్త్రం భౌతికవాద జనితమైన నిస్పృహకు దారి తీస్తుందని స్పష్టీకరించడం మీకు ఉపయుక్తమేనా? అలా దారితీయడం ఎలా జరుగుతుందో మీరు ఉదాహరణలను ఇవ్వగలరా?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

3. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ప్రస్తావించబడిన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఒకదానినో, కొన్నింటినో కంఠస్థం చేయవలసిందిగా మీకు సూచించడమైనది:

> **"సర్వశక్తివంతుడు మానవునకు ప్రసాదించిన యీ యుపకృతుల యందున మేధోపురస్కృతి ప్రప్రథమము, అగ్రగణ్యమును. . . . ఈ పురస్కృతి మానవునకు సమస్త విషయసత్యమును గ్రహియించు శక్తి నొసగి, సముచితమగుదాని దెసకు పథనిర్దేశము గావించి, సృష్టిరహస్యముల నెఱుగుటయం దాతడికి దోడ్పడును."[12]**

> **"ప్రపంచము నవలోకించి, ఒకింత తడవు దానిని గురించి పర్యాలోచింపుము. అది తన స్వీయగ్రంథమును నీ కన్నులయెదుట దెరచి, దానియందున స్రష్టయు, సర్వజ్ఞుడునునగు నీ ప్రభుని దివ్యలేఖిని లిఖియించిన దానిని వెల్లడి సేయును."[13]**

> **"జ్ఞానము మానవుని జీవితమునకు రెక్కలవంటిది, ఆతడి యారోహణమునకు నిశ్రేణి (నిచ్చెన) వంటిది, ప్రతి యొక్కనికిని దాని సముపార్జన మనివార్యము."[14]**

## 6వ విభాగము

ప్రజల హృదయాలలో ఈనాడు, సర్వత్రా ప్రతిధ్వనిస్తున్న అంశం – మానవకోటి ఏకత్వం; చాలామంది, ఇక్కడ ప్రస్తావితమైన భావాలను మీతో కలిసి చర్చించడాన్ని స్వాగతిస్తారు.

రంగురంగుల పువ్వులు అనేక పరిమళాలతో ప్రక్కప్రక్కగా పెరుగుతూ ఉండే ఉద్యానం (తోట) కంటికి ఇంపుగా ఉంటుంది. పుష్పానికీ పుష్పానికీ తేడా ఉన్నప్పటికీ, ప్రతిదీ ఒకే వర్షంతో తడిసి పులకిస్తుంది, ఒకే సూర్యుడి వెచ్చదనాన్ని ఆస్వాదిస్తుంది. మానవకోటికి సైతం ఇది వర్తిస్తుంది. అది పలు జాతులతో, వర్ణాలతో రూపుదిద్దుకున్నది. అయినప్పటికీ, అందరూ ఒకే భగవంతుని నుండి వచ్చారు; అందరి మూలమూ ఒక్కటే. సంగీతంలో ఒక పరిపూర్ణరాగం వెలువడేందుకు విభిన్నస్వరాల మేళవింపు జరిగినట్లుగా, మానవజాతిలోని భిన్నత్వం సామరస్యానికి మూలం కావాలి.

మనుగడకు సమైక్యత అవసరం. జీవితానికి హేతువే ప్రేమ. భౌతిక ప్రపంచాంశాలన్నీ ఆకర్షణసిద్ధాంత కారణంగా సంఘటితమై ఉంటాయి. ఆ సిద్ధాంతమే కొన్ని మూలకాలను సంఘటితం గావించి, చక్కని పుష్పంగా రూపొందిస్తుంది. ఆ ఆకర్షణ ఉపసంహరింపు కావడంతోనే ఆ మూలకాలు విడిపోయి, పుష్పం తన ఉనికిని కోల్పోతుంది. మానవకోటికి సైతం ఇది వర్తిస్తుంది! మానవాళిని కలిసి ఉంచే శక్తులు: ఆకర్షణ, సామరస్యం, సమైక్యత.

సమస్త ప్రపంచప్రజలనూ సమైక్యపరచడానికని ఒక ప్రణాళికను రూపొందించాడు బహాఉల్లా. వారిని సమైక్యతావలయంలోనికి తీసుకురావడానికి సకల ప్రయత్నాలనూ మనం చేయాలి. మనం మనకన్నా విభిన్నంగా ఉండే వివిధ తెగల, జాతుల, మతాల, భావాల ప్రజానీకాన్ని కలుసుకున్నప్పుడు, ఈ వైవిధ్యాలను మన మధ్య అవరోధాలను కానివ్వకూడదు. వాళ్లందరినీ, మానవాళి అనబడే అందమైన వనంలో వికసిస్తున్న రంగురంగుల గులాబీలుగా మనం భావించుకోవాలి; వారి మధ్యన ఉన్నందుకు ఆనందించాలి.

1. గత విభాగాలలో మాదిరిగానే, పై వివరణను అధ్యయనం చేసిన తరువాత, మీ చుట్టూ చోటుచేసుకుంటున్న వివిధ చర్చలను గురించి ఆలోచించండి. ఈ భావాలను ప్రజలతో పంచుకోవడానికి మీకు అవకాశాన్నిచ్చేవీ, వారి మనస్సుల్లో మెదిలేవీ అయిన కొన్ని సమస్య లేవిటి?

________________________________________

________________________________________

________________________________________

________________________________________

2. మానవకోటి ఏకత్వం గురించిన సంభాషణ, సమైక్యతకు మన సమాజంలో ఉన్న ప్రాధాన్యతకు సంబంధించిన చర్చకు దారి తీయవచ్చు. దానికి, మన మెలా దోహదం చేయగలమో కొన్ని మాటల్లో చెప్పగలరా?

________________________________________

________________________________________

________________________________________

3. మిత్రులతో ఈ అంశం గురించి మాట్లాడేటప్పుడు ఉటంకించేందుకు వీలుగా, బహాఉల్లా దివ్యలేఖనాల నుండి ప్రస్తావితాలైన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఒకదానినో, కొన్నింటినో మీరు కంఠస్థం చేయవచ్చు:

**''ఓ ప్రియుతవములారా! ఐక్యతాపటవేశ్మము నిర్మితమైనది; మీ రొండొరుల నపరిచితులుగ భావించుకొనవలదు. మీ రొకే వృక్షఫలములు; ఒకే శాఖపత్రములు.''**[15]

**''ఐక్యతాజ్యోతి యెంతటి శక్తివంతమైనదనిన, అది సమస్తభూమినీ జ్యోతిర్మయ మొనరింప గలదు.''**[16]

**''మీ వదనములను సమైక్యతదెసకు సారించి, తత్ జ్ఞానప్రభను మీపై భాసిల్లనిండు. సమావిష్టులై, భగవంతుని నిమిత్తము, మీ కలహమూలమును పెకలించివేయుడు.''**[17]

**''మైత్రీ, కారుణ్య, సమైక్యతా ప్రదాయినికి సుదృఢముగ కట్టుబడియుండుట మానవునకు యుక్తము.''**[18]

## 7వ విభాగము

ఎంతో మందికి అత్యంత ప్రధానాంశమైన న్యాయం గురించిన చర్చలకు తోడ్పాటును అందించడంలో, ఈ వివరణ మీకు ఉపకరిస్తుంది:

వ్యక్తులలో సామర్థ్యవైవిధ్యం మానవ మనుగడకు సహజం. అందువల్ల, అందరూ అన్నివిధాలా ఒకేలా ఉండడం అసాధ్యం. అయినప్పటికీ, మానవవ్యవహారాలు పూర్తిగా న్యాయసిద్ధాంతంతోనే నియంత్రించ బడాలి. న్యాయం పవిత్రంగా ఉండాలి; ప్రతి ఒక్కరి హక్కులూ పరిరక్షితం కావాలి.

న్యాయానికి పరిమితులు లేవు; అదొక సార్వత్రిక లక్షణం. మానవజీవిత రంగాలన్నింటా అది విలసిల్లాలి. సమాజంలోని ప్రతి సభ్యుడూ/సభ్యురాలూ నాగరికతాఫలాలను ఆస్వాదించాలి, ఎందుకంటే: మనమంతా ఒకే మానవసంచయానికి చెందిన వాళ్లం. ఈ సమాజ సభ్యుడు ఒక్కడు వేదనలోనో, దుస్థితిలోనో ఉంటే, తక్కిన సభ్యులందరూ తప్పక బాధపడతారు. ఒకరు వ్యథ చెందడమూ, తక్కినవారు సుఖంగా ఉండగలగడమూ, ఎలా? అవసరమైన స్పందనా, సామరస్యమూ నేటి సమాజంలో లోపించాయి; ఇది సరిగ్గా నిర్మితమై లేదు. సమస్త మానవప్రపంచ సుఖసంతోషాలకూ హామీ నివ్వగల చట్టాలూ, నియమాలూ కావాలి.

ప్రతిఫలం, శిక్ష అనబడే స్తంభాల మీద న్యాయం సంస్థాపితమై ఉన్నది. విశ్వాసమూ, దైవదండనాభీతీ లేనివారు పాలన చేసే ప్రభుత్వాలు అధర్మపూరితమైన చట్టాలను అమలుచేస్తాయి. అణచివేత నిలుపుదల కావాలంటే ప్రతిఫలాపేక్షా, శిక్షాభయమూ రెండూ అవసరమే. చట్టసభల సభ్యులకూ, పాలనాధికారులకూ తమ నిర్ణయాలవల్ల కలిగే ఆధ్యాత్మిక పరిణామాలను గురించి తెలిసి ఉండాలి. తమ చర్యల పర్యవసానాలు తమను ఈ ఐహిక జీవితానంతరం కూడా వెంటాడుతాయని నమ్మే, తమ తీర్పులను దైవన్యాయపు త్రాసులో తూయడం జరుగుతుందని తెలుసుకునే పాలకులు నియంతృత్వానికీ, అణచివేతకూ దూరంగా ఉంటారు.

1. పై భావాలను సహజరీతిలో వ్యక్తం చేయడమెలాగో నేర్చుకున్న తరువాత, చర్చలోని ఏ ఏ అంశాలకు వివరణ వల్ల కలిగే అవగాహనలతో ప్రయోజనం చేకూరుతుందో ఆలోచించండి:

2. అన్యాయం ఏనాటికీ అంతరించదని నమ్మే వ్యక్తి పట్ల మీరెలా స్పందిస్తారు?

3. న్యాయం గురించి బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ఉటంకించబడి, మీరు కంఠస్థం చేయదగిన ఉల్లేఖనాలు కొన్ని ఇక్కడున్నాయి:

**“న్యాయమే మానవజ్యోతి. ఈర్ష్య, అసూయలనెడు ప్రతికూల వాయువులచే దానిని ఆర్పివేయకుడు. న్యాయ లక్ష్యము – మానవులయందున సమైక్యత నవతరింపచేయుటయే.”**[19]

**“న్యాయతేజముతో ఏ తేజమునూ పోల్చజాలము. ప్రపంచవ్యవస్థయూ, మానవజాతిప్రశాంతయూ దానిపైననే ఆధారితములు.”**[20]

**“ప్రపంచమునకు జ్ఞానము నిచ్చునది న్యాయమే, ఏలయన, ప్రతిఫలము, శిక్ష యనబడు రెండు స్తంభము లచే నిది సముద్ధరింపబడియున్నది. ప్రపంచ జీవన మూలములు, యీ రెండు స్తంభములే.”**[21]

## 8వ విభాగము

పేదలకూ, సంపన్నులకూ మధ్యన ఉన్న అంతరం రోజురోజుకూ విస్తరిస్తున్నది; దీనిని గురించీ, సంబంధిత విషయాలపైనా మిత్రులతో చర్చించడంలో, క్రింది వివరణ మీకు ఉపకరిస్తుంది.

ఈ నాడు, ఆదానప్రదానాలూ, అన్యోన్య సంబంధాలూ లోపించినందువల్ల, సమాజసభ్యులు కొందరు, అమితసౌఖ్యంగా, సువిలాస సంతుష్టులై ఉండగా, వారి సాటివారు కూటికీ, గూటికీ అవస్థలు పడుతున్నారు. అపార సంపన్నులు కొందరు కాగా, తక్కినవారు కటిక పేదరికంలో కాలాన్ని వెళ్లదీస్తున్నారు.

కొందరు అపారసంపదలను సమీకరించుకోవడానికీ, తక్కినవారు అభాగ్యులై పోవడానికీ వీలులేని విధంగా సమాజచట్టాలు రూపు దిద్దుకోవాలి, అమలు కావాలి. స్థాయిపరంగానూ, సామర్ధ్యపరంగానూ తేడా లనేవి సృష్టికి సహజం, కనుక అంతా సమానమై పోవాలని దీని అర్థం కాదు. శోచనీయమైన అధిక సంపదల సమీకరణతో పాటు, కృంగదీసే పేదరికాన్నీ అరికట్టవచ్చు. పెట్టుబడిదారుడికి (సంపన్నుడికి) సంపదహక్కు ఉందంటే, మనుగడకు తగిన మార్గం పనివాడికి ఉండడమూ అంతే ధర్మం. కటిక దారిద్ర్యాన్ని గమనించినప్పుడు, ఎక్కడో మనకు అణచివేతా అగుపిస్తుంది.

విషయసారాంశం ఏమిటంటే: మానవుడి స్థితిగతులలో దైవన్యాయం వెల్లివిరియాలన్నదే. ఆర్థిక పరిస్థితి మొత్తం మీదా, మౌలికాంశాలు దైవస్వభావాన్ని సంతరించుకోవాలి, మనో, ఆత్మ ప్రపంచాలతో అనుసంధానమై ఉండాలి. సంపన్నులు తమ అమితైశ్వర్యం నుండి వితరణ గావించాలి; వారు తమ మనస్సులను మెత్తబరుచుకుని, దాక్షిణ్యబుద్ధిని పెంపొందించుకోవాలి. శాశ్వత ఆర్థిక సవరణలను నెలకొల్పడానికి సంపన్నులు అత్యంత మనఃపూర్వకంగా చర్యలను తీసుకునేటంతగా మనస్సులు కలిసిపోవాలి; ప్రేమకు ప్రాథమ్యత ఏర్పడాలి. సమాజంలో దుర్భర పేదరికం నెలకొని ఉండగా, అంతులేని సంపదను తాము సమీకరించుకుని ఉండడం న్యాయబద్ధం కాదని, వారు తమకుతామై గ్రహించాలి. వా రావిధంగా, తాము సౌఖ్యంగా జీవించేందుకు అవసరమైన సంపదను ఉంచుకుని, మిగిలినదాన్ని ప్రదానం గావిస్తారు.

1. వివరణను ఆమూలాగ్రంగా చదవండి, మామూలు విధానంలోనే దీనిని మీ బృందంలో అధ్యయనం చెయ్యండి. సంపదకూ, పేదరికానికి సంబంధించిన పలు సమస్యలు ప్రజాహృదయాలలో నెలకొని ఉన్నాయి—ఉపాధి, వేతనాలు, ఇంటివసతి మొ. వి. వాటిలో కొన్ని. మరి, ఈ వివరణలోని భావాలతో, చర్చాపరంగా, ప్రయోజనాన్ని పొందే ఇతర అంశాలను గురించి మీరు ఆలోచించగలరా?

__________________________________________

__________________________________________

__________________________________________

__________________________________________

2. పై భావాలను మీరు వ్యక్తం చేయడాన్ని విన్నవా రెవరైనా,'' డబ్బున్నవాళ్లు అర్థం చేసుకుని, కఠినమైన పన్ను చట్టాలకు సహకరించి, తాము నిజంగా చెల్లించవలసిన దాన్ని మనస్ఫూర్తిగా చెల్లిస్తారంటారా, మీరు? అది సాధ్యమని మీకెలా అనిపించిం,'' దని అడిగితే, మీ రేమని జవాబిస్తారు?

__________________________________________

__________________________________________

__________________________________________

3. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ప్రస్తావించబడిన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఒకదానినో, కొన్నింటినో కంఠస్థం చేయవలసిందిగా మీకు సూచించడమైనది:

**''. . . మీకును, ఇతరులకును ప్రయోజనకరములగు శ్రేష్ఠ, అద్భుతఫలముల నిండు. ఓ అవగాహనాశక్తిగల**

**మనుష్యులారా! అవ్విధముగ వృత్తియందుననూ, కళలయందుననూ నియతులగుటు ప్రతి యొక్కరి విధి, ఏలయన సంపద్రహస్యము లందే దాగియున్నవి. . . ''[22]**

**''దాక్షిణ్యము దెసకు నీ కన్నులు మరలినచో, నీకు లబ్ధిప్రదమైనవానిని పరిత్యజించి, మానవాళికి ప్రయోజనకరమగు దానిని అంటిపెట్టుకొని యుండుము. మరి, నీ కన్నులు న్యాయము వంకకు సారింప బడెనేని, నీకై నీవెంచుకొనిన దానిని నీ సామీప్యునకై యెంపిక చేయుము.''[23]**

**''తనకన్న తన సోదరునికే ప్రాధాన్యత నిచ్చువాడు ధన్యుడు.''[24]**

**''సమస్త ధర్మకార్యములును – వాటి నొనరించినవారికి లాభించుటకు భగవంతుని యొద్ద నిక్షిప్తపరుపబడిన నిధులగుటచే, సత్కార్య మెద్దియును వృధాపోలేదు, పోదు. .''[25]**

**''పరిమితుల నతిక్రమింపక, అతివ్యయపరులుగ గణుతికెక్కక, భగవద్భీతులు కండు..''[26]**

## 9వ విభాగము

పక్షపాతం అనే అంశం గురించిన చర్చలలో పాల్గొనడంలో, ఈ క్రింది భావాలలో కొన్ని మీకు సహకరిస్తాయి:

మత, జాతి, స్త్రీ–పురుష, సాంస్కృతిక, ఆర్థికపరమైన సకలవిధ పక్షపాతాలూ మానవజాతి నిర్మాణాన్ని ధ్వంసం చేస్తాయి; పక్షపాతం భగవంతుని ఆదేశాలకు విరుద్ధం కూడా. ఎందుకంటే, ఈ విధమైన పక్షపాతాలలో ఏదో ఒకదాని కారణంగా ప్రేరేపితమైన యుద్ధ–రక్తపాతాలతో వేల సంవత్సరాలుగా మానవాళి వేదనకు లోనౌతూ వచ్చింది. అవి కొనసాగినంత వరకూ, మానవాళికి ప్రశాంతత ఉండదు.

ప్రేమనూ, సమైక్యతనూ నెలకొల్పాలన్న పరమలక్ష్యంతోనే భగవంతుడు తన దివ్యప్రవక్తలను పంపించాడు. దివ్యగ్రంథాలన్నీ లిఖితపూర్వక ప్రేమవాక్కులే. అవి కనుక వైముఖ్య హేతువులుగా నిరూపణ అయితే, ఇక అవి నిష్ఫలమైనట్టే. కనుక, ప్రత్యేకించి మతపరమైన పక్షపాతం, భగవంతుని అభీష్టానికీ, ఆదేశానికీ విరుద్ధమన్నమాట.

జాతి (దేశ) పరమైన పక్షపాతం ఎంతమాత్రమూ సమర్థనీయం కాదు. ప్రపంచమంటే ఒకటే భూమి, ఒకే దేశం. దేశాలను విభజిస్తున్న రేఖలూ, హద్దులూ ఊహాత్మకమైనవి; అవి భగవంతుడు సృష్టించినవి కావు. తనకు ఇరువైపులా ఉన్న వారి నిమిత్తం సృష్టించబడి, అందరికీ ప్రకృతిసిద్ధమైన మార్గంగా ఉన్న ఒక నదిని, ప్రజలు – రెండు దేశాలకు మధ్యన సరిహద్దు రేఖగా నిర్ణయించి, ఆ వైపుకూ, ఈవైపుకూ చెరొక పేరునూ నిర్ణయిస్తారు. జీవితానుగ్రహాలను యుద్ధానికీ, వినాశానికీ హేతువులను గావించేలా ప్రజలను ప్రేరేపించే యోచనా, అజ్ఞానమూ కాదా ఇది?

జాతివివక్ష (పక్షపాతం) మూఢత్వమే తప్ప మరొకటి కాదు. మనిషి చర్మపు రంగు, కేవలం – వాతావరణానికీ, పర్యావరణానికీ అతని/ఆమె పూర్వీకులు కాలక్రమేణా అలవాటు పడుతూ వచ్చిన దాని ఫలితమే. సత్ప్రవర్తనే మానవాళికి సరైన ప్రామాణికత. ఔన్నత్యమనేది జాతిపైనా, రంగుపైనా ఆధారితం కాదు. విశ్వాసం, చిత్తశుద్ధి, మంచిపనులు, మెచ్చదగిన మాట – ఇవే భగవంతుని ద్వారసీమ వద్ద ఆమోదయోగ్యమైనవి.

స్త్రీలను సుదీర్ఘకాలంపాటు పురుషుల వశవర్తులను చేసి, వారికి అన్యాయం చేయడం జరిగింది. స్త్రీ పురుషవైవిధ్యం భౌతిక ప్రపంచానికి అవసరమే కానీ, ఆధ్యాత్మిక ప్రపంచంలో వారు సమానులే. భగవంతుని దృష్టిలో స్త్రీ, పురుష వివక్ష అన్నది లేనేలేదు. సమస్త మానవాళికీ మేధాశక్తినీ, గ్రహణశక్తినీ ప్రసాదించాడాయన. సద్గుణాలను అలవరచుకోగల సామర్థ్యం అందరికీ ఉన్నది. ఒక వ్యక్తి స్త్రీయా, పురుషుడా అన్నది, వివక్షాప్రదర్శనకు ప్రాతిపదిక అయ్యే పరిస్థితి నేడు లేదు.

భగవంతుడు, పాత నిబంధనలోని వాక్కుల ప్రకారం: ''మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుద,'' మని

పలకడం జరిగింది. స్పష్టంగా ఇది స్త్రీకి సైతం వర్తిస్తుంది. మానవుడు భగవంతుని ప్రతికృతిగా సృజించబడినాడు; అంటే, మానవుడి అధివాస్తవికతలో దైవలక్షణాలు ప్రతిఫలించి, అభివ్యక్తమైనాయన్నమాట. సమస్త మానవాళి విషయంలోనూ ఇదే నిజం. ఏదో ఒక రంగునూ, సంస్కృతినీ, జాతీయతనూ సంతరించుకున్నవారు మాత్రమే భగవంతుని పోలికతో సృజించబడినారనడం ఎంత అధర్మం? కేవలం సంపన్నులే ఆయన పోలికతో సృష్టించబడ్డారని ధ్వనించడమైనా, దైవసామీప్యతకు ప్రామాణికత: 'సమాజంలో ఉన్నతస్థానంలో ఉండడమే,' నని భావించడమైనా ఎంత అసంబద్ధం? వివక్షలను విసర్జించడం ద్వారానూ, దివ్యసామ్రాజ్యపు నైతికవిలువలను సంతరించుకోవడం ద్వారాను తప్ప, మానవాళి జ్ఞానాన్ని సాధింపజాలదు.

1. గత విభాగాలలో మాదిరిగానే ఈ వివరణను అధ్యయనం చేసి, పక్షపాత నిర్మూలన లక్ష్యంగా జరిగే చర్చలో మీ మిత్రులూ, సాటివారూ లేవనెత్తిన కొన్ని సమస్యలను గురించి ఆలోచించండి.

2. పై భావాలను మీరు వ్యక్తం చేయడాన్ని విన్నవారెవరైనా,"పక్షపాతాన్ని ఉంచుకుని, దానిని పట్టించుకోకుండా ఉండొచ్చా?" అని అడిగితే, మీ రేమని జవాబిస్తారు?

3. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ప్రస్తావించబడిన, ఈ దిగువ ఉల్లేఖనాలలో ఏదో ఒకదానిని, ఈ భావాలపై జరిగే మీ చర్చలలో చేర్చగలిగే అవకాశాన్ని మీరు కల్పించుకోవచ్చు:

**"ప్రపంచమొక దేశము, తత్పౌరులే మానవాళి."**[27]

**"ప్రపంచమునందలి చిరువెలుక లన్నియూ, ఒకే దివ్యవృక్షమునుండి యావిర్భవించినవి, ఒకే దివ్యసముద్ర బిందువులూ, సమస్తప్రాణులూ ఒకే దివ్యమూర్తికి తమ యస్తిత్వమును ఋణపడి యున్నవి"**[28]

**"వాస్తవమున కీనాడు, సమస్త మానవాళి సేవకును తన నంకిత మొనరించుకొను వాడే మానవుడు."**[29]

**"సూర్యకాంతినీ, తత్ప్రభాసమునూ సత్ప్రవర్తనాజ్యోతి యధిగమించును."**[30]

**"మానవుని విశిష్టత ఆభరణములయందుననో, ఐశ్వర్యముననో కాక, ధర్మవర్తన, నిజావగాహనల యందున నెలవై యుండును."**[31]

**"మూఢవిశ్వాసప్రతిమలను ఛిద్రము సేయుటలో, మానవుల భ్రమాన్విత ముసుగులను చింపి వేయుటలో అనుగ్రహపూర్వకముగ సాహాయ్యము నొందుటను, సర్వావస్థలయందుననూ భగవంతుడు నీ కనుగ్రహించుగాక."**[32]

**"వ్యర్థముగ కలహించువాడు, తన యనుజునిపై నాధిక్యతనాశించు నాతడు మనుష్యులలోకెల్ల యుపేక్షితుడు!"**[33]

## 10వ విభాగము

స్త్రీ, పురుష సమానత్వానికి సంబంధించిన ఈ క్రింది వివరణలోని భావాలను, మిత్రులతో సంభాషిస్తున్నప్పుడు, తరచూ మీరు విని యోగించగలరు :

> భౌతిక సూర్యుడు తన వెలుగుతో, వేడిమితో భూమిమీదగల సమస్త వస్తువుల అధివాస్తవికతనూ అభివ్యక్తం చేస్తూ ఉంటాడు. చెట్టులో నిక్షిప్తమై ఉన్న ఫలం, సూర్యశక్తికి స్పందనగా, దాని కొమ్మల మీద కనిపిస్తుంది. అదే విధంగా, సత్యసూర్యుడు ఆధ్యాత్మికాకాశంలో పూర్ణతేజస్సుతో ప్రకాశిస్తూ, గతంలో గోచరమై ఉండని వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తాడు. అందువల్లనే, ఈ యుగంలో, స్త్రీ, పురుష సమానత్వ నియమం సంపూర్ణంగా గుర్తించబడి, ఇప్పుడు నిరూపిత వాస్తవమైంది.
>
> భగవంతుని దృష్టిలో స్త్రీ, పురుషుల మధ్యన ఏ వ్యత్యాసమూ లేదని విస్పష్ట పదజాలంతో పేర్కొని ఉన్నాడు బహాఉల్లా. తరతరాలుగా నెలకొనిఉన్న అసమానత, పురుషాధిక్యతా ఫలితమేమీ కాదు; ఇది కేవలం, స్త్రీలకు తమ సమస్త శక్తిసామర్థ్యాలనూ వృద్ధి చేసుకునే సమానావకాశాన్ని ఇవ్వకపోవడం వల్లనే. తమ విషయంలో, ఇంతటి వివక్ష ఉన్నా, మహోన్నత ఫలితాలను సాధించిన అసంఖ్యాక మహిళల జీవితాలను చరిత్ర అక్షరబద్ధం గావించింది.
>
> అటువంటి మహిళే, పారశీక కవయిత్రి తాహిరా. స్త్రీలను సంపూర్ణంగా పురుషులకు వశవర్తులను చేసిన ఒకానొక దేశంలో, ఆమె 19వ శతాబ్దపు తొలినాళ్లలో జన్మించింది. భగవంతుని నవీన దివ్యావిష్కరణ సత్యాన్ని అంగీకరించిన తొలి మహిళ ఆమె. నవయుగోదయాన్ని వీక్షించడంతోనే, స్త్రీ, పురుష సమానత్వానికి సంబంధించిన వాస్తవం గుర్తింపుకు నోచుకునే సమయం ఆసన్నమైందని పూర్తిగా విశ్వసించిందామె. ఈ సత్యాన్ని ప్రచారం చేయడానికి, ఆమె తన శక్తిసామర్థ్యాలను ధారపోసింది. ఆమె విజ్ఞాన, వాక్చతురతలు సమకాలీన మహావిద్వాంసులను నివ్వెరపరిచాయి. నిరంకుశ ప్రభువుకూ, అజ్ఞానులూ, గర్విష్ఠులూ అయిన మతనేతలకు చెందిన శక్తులన్నీ తన మీదికి విజృంభించినా, సత్యాన్ని పలకడానికి క్షణమాత్రమైనా సంకోచించలేదామె. చివరికి, తానెంతో స్థైర్యంతో అనుసరించిన దివ్యధర్మం కోసం, ఆమె తన ప్రాణాన్నే అర్పించింది.
>
> భగవంతుడు ఉద్దేశించని దానిని విశ్వసించడం అజ్ఞానమూ, మూఢవిశ్వాసమూ కూడా. ఈనాడు విద్యావంతులయ్యేందుకూ, మానవయత్న సంబంధితములైన సమస్త రంగాలలోనూ, పురుషులతో సమానస్థాయిని అందుకోవడానికీ అవసరమైన ప్రతి అవకాశాన్నీ మహిళలకు కల్పించవలసిందే. ఆధ్యాత్మికలోకంలో మాదిరిగానే, ఈ ప్రపంచంలోనూ స్త్రీ పురుష సమానత్వం వాస్తవస్వరూపాన్ని సంతరించుకునే వరకూ మానవజాతి వాస్తవప్రగతి సాధ్యం కాదు.

1. ఎప్పటిలాగే, మీ బృందంతో ఈ వివరణను అధ్యయనం చేసి, ఆయా భావాలను వ్యక్తం చేయడాన్ని సాధన చేయాలి. ఇది కలిగిస్తున్న అవగాహనలనుండి ప్రయోజనం పొంది ఉండగల ఏ చర్చలలోనైనా మీరు పాల్గొనడం ఈమధ్య కాలంలో జరిగిందా? చర్చలలోని అంశాలేమిటి?

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

2. మానవయత్నానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ స్త్రీలు, పురుషులతో సమానస్థాయిని పొందాలంటే, నేటి సమాజంలో నెలకొని ఉన్నవీ, మారవలసినవీ అయిన కొన్ని విశ్వాసాలూ, వైఖరులూ ఏమిటి?

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

3. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ఉటంకించబడి, మీరు కంఠస్థం చేయదగిన ఉల్లేఖనాలు కొన్ని ఇక్కడున్నాయి:

**''భగవంతుని దృష్టియందున స్త్రీ, పురుషులు సమానులై యున్నారు, సదా సమానులుగనే యుందురు.''**[34]

**''మేము మిమ్మందరిని ఒకే ధూళివయూలవమున ఏల సృజియించితిమో మీ రెరుగరా? ఒకడింకొకనిపై యాధిక్యత వహియింపరాదనియే.''**[35]

**''దైవకారుణ్యహస్తము యీ దివ్యయుగమున సమస్త వివక్షలనూ తొలగించినది. భగవత్సేవకులును, సేవికలును ఒకే స్థాయియందున గణియింపబడినారు.''**[36]

## 11వ విభాగము

మీరు అధ్యయనం చేయవలసిన చివరి వ్యాసం, విశ్వ (సార్వత్రిక) విద్య అనే అంశాన్ని గురించి.

ప్రస్తుత కాలానికి అత్యంత సత్వరావసరం: విద్యావ్యాప్తి. తన ముఖ్యప్రాధాన్యతలలో విద్యకు స్థానాన్ని కల్పించనంత వరకూ ఏ దేశమూ అభ్యున్నతిని సాధించజాలదు. ఒక ప్రజానీకమేదైనా పతనమైందంటే, అందుకు ప్రధానకారణం విజ్ఞానం అందుబాటులో లేకపోవడమే.

విద్యాభ్యాసం శైశవదశలోనే ఆరంభం కావాలి. తమ పిల్లలను విద్యావంతులను చేయడానికీ, ఆధ్యాత్మిక, నైతిక శాసనాలకు అనుగుణంగా వారి నడవడికలను తీర్చిదిద్దడానికీ, కళలలోనూ, శాస్త్రాలలోనూ వారిని సుశిక్షితులను గావించడానికీ తాము చేయగలిగిందంతా చేయడం ప్రతి తల్లికీ, తండ్రికీ బాధ్యత. మానవజాతికి తొలి విద్యాదాతలు తల్లులే; జ్ఞానమనే వక్షం మీద వారు తమ పిల్లలకు పాలుపట్టాలి. ప్రతి బిడ్డకూ విద్యను నేర్పవలసిందే; అలక్ష్యం చేయవలసిన అంశం కాదిది. అవసరమైన ఖర్చును తల్లిదండ్రులు భరించుకోగలిగితే, భరించవలసిందే. అలా కానట్లైతే, సమాజమే బిడ్డ విద్యకు వనరులను సమకూర్చాలి.

విద్య – సమున్నతస్థాయిని సాధించాలన్న తృష్ణను, ప్రతి మానవుడిలోనూ పెంపొందించాలి. మానవసంబంధిత పరిపూర్ణతల పట్ల ముగ్ధులమై, వ్యామోహంతో వాటి సాధనలో నిమగ్నులం కావాలి. ఆధ్యాత్మిక విశిష్టతనూ, నిజాయితీ, విధేయత, మానవసేవ, ప్రేమ, న్యాయం వంటి మానవప్రపంచసుగుణాలతో అందరికీ తెలియరావడాన్నీ మనం అపేక్షించాలి. శాంతిసమైక్యతలకు ప్రాచుర్యాన్ని కల్పించడానికీ, జ్ఞానాన్ని ప్రోత్సహించడానికీ గాను మనం చేసే యత్నాలతో విశిష్టతను సంతరించుకునేందుకై మనం యత్నించాలి. ప్రజలను అటువంటి మార్గంలో పయనింప చేయడమే అసలైన విద్యా బాధ్యత.

1. ఈ వ్యాసాన్ని మీ బృందంతో అధ్యయనం చేసిన తరువాత, విద్య గురించి మీ మిత్రులకు గల సమస్యలలో కొన్నింటిని గుర్తించేందుకు ప్రయత్నించండి. పై భావాలు వారి సమస్యలను పరిష్కరిస్తాయా?

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

2. బహాఉల్లా దివ్యలేఖనాలనుండి ప్రస్తావించబడిన, ఈ క్రింది ఉల్లేఖనాలలో ఒకదానినో, కొన్నింటినో కంఠస్థం చేయవలసిందిగా మీకు సూచించడమైనది:

**''మానవుడు విజ్ఞాన, నిపుణతా విహీనునిగ విడువబడుట వాంఛనీయము కాదు, ఏలయన, అప్పుడాతడు కేవల మొక నిష్ఫలవృక్షమే యగును.''**[37]

**'' . . . మీ మేధస్సులనూ, అభీష్టములనూ భువియందలి ప్రజల, తత్సంబంధీకుల విద్యపై నిల్పుడు.''**[38]

**"కళలును, హస్తకళలును, శాస్త్రములును, అస్తిత్వ ప్రపంచమును సముద్ధరిస్తాయి, తదౌన్నత్యమున కుపయుక్తములై యున్నవి."[39]**

**"వాస్తవమునకు, జ్ఞానము మానవున కొక యథార్థ సంపద; కీర్తికిని, అనుగ్రహమునకును, ఆనందము నకును, ప్రశస్తికిని, ఆహ్లాదమునకును, సమ్మోదమునకును మూలము."[40]**

## 12వ విభాగము

ప్రతి ఒక్కరి మనస్సులోనూ మెదులుతున్న సమస్య – శాంతి. శాంతిస్థాపన అత్యంత ప్రధానమూ, అత్యవసరమూ కూడా. మునుపటి వివరణలలో పేర్కొనబడిన నియమాలపై మీరు కొంత పర్యాలోచనను చేసి ఉన్నారు కనుక, విశ్వశాంతి సమస్యపై సమీక్షించుకోవడం ఉపయుక్తమని మీరు గ్రహిస్తారు:

అయితే, యుద్ధనిర్మూలనకు ప్రత్యక్షచర్యలను తీసుకోవడమన్నది చాలావరకూ ప్రభుత్వాల మీదనే ఆధారితమై ఉంటుంది. దేశాల మధ్యన అంతర్జాతీయ సహకారం అనేక రకాలుగా ఉన్నందువల్ల, శాంతిసాధన నిమిత్తం – వివాదాల పరిష్కారానికీ, ఆయుధాల తగ్గింపుకూ రాజకీయపరమైన ఒప్పందాలు తప్పనిసరౌతాయి. అటువంటి చర్యలు అత్యంత ప్రధానమైనవే అయినా, అవి: ఇంతకుముందు చర్చించుకున్న నియమాలను ప్రపంచవ్యాప్తంగా నెలకొల్పడం జరగనంతవరకూ – శాశ్వతశాంతికి దారి తీయవు. ప్రజలు వాస్తవాన్వేషణను తెలుసుకుని, సత్యం ఒక్కటేనని గ్రహించనంత వరకూ, కాలం చెల్లిన వైరాలు కొనసాగుతూనే ఉంటాయి కదా? అని మనలను మనం ప్రశ్నించుకోవలిసిందే. మనందరికీ మూలం ఒక్కటే. భగవంతుడు తన దివ్యావతారాల ద్వారా మనలను కాపాడి, మనందరికీ విద్యాదానం చేస్తాడు. వారి బోధనలు ప్రేమ, మైత్రి అనబడే పునాది మీదనే నెలకొని ఉన్నాయి. మతాల ఏకత్వం అంగీకృతమైనప్పుడే, మతపరమైన కలహం అంతరిస్తుంది. మతమనే కాంతి, శాంతిమార్గాన్ని శోభాయమానం గావిస్తుంది. అజ్ఞానమేఘాలను చెదరగొట్టి, శాంతికి బృహత్తర ప్రతిబంధకాలైన సర్వవిధ పక్షపాతాల కపటాన్నీ బహిర్గతం చేయడానికి మతమూ, విజ్ఞానశాస్త్రమూ సమన్వయపూర్వకంగా పనిచేయడం అవసరం కాదా? అని కూడా మనం ప్రశ్నించుకోవాలి. ప్రస్తుతం సంపన్నులకూ, పేదలకూ మధ్యన ఉన్న అంతులేని అంతరాన్ని ప్రపంచమంతటా పరిష్కరించకపోతే, శాంతియుత ప్రపంచం నిర్మితం కాగలదా? అన్నది మనం వేసుకోవలసిన మరో ప్రశ్న. మానవప్రయత్న రంగాలన్నింటిలోనూ పురుషులతో సమానమైన స్థాయిలో మహిళలను పురోగమించ నివ్వనంత వరకూ, చరిత్రలోని అధికాంశానికి స్వాభావికతను చేకూర్చిన హింస శాంతికీ, నిజమైన అభ్యుదయానికీ స్థానాన్నివ్వదు. ఎదుగుతున్న తరాలకు అటువంటి నియమాల ప్రకారం విద్యను నేర్పాలి, లేని పక్షంలో శాంతికి సంబంధించిన అన్ని ఆశలూ వమ్మైపోతాయి. ఈ క్రింద ఉన్న బహాఉల్లా వాక్కులను కంఠస్థం చేయండి; తద్వారా, వాటిని మీరు మానవజాతి భవిత గురించి ఆందోళన చెందుతున్న వారితో పంచుకోవచ్చు:

**"మానవజాతి యైక్యత సుస్థిరముగ సంస్థాపితము కానంతవరకు తత్సంక్షేమమును, శాంతిసంరక్షణలును సాధ్యపడనివి."[41]**

## ప్రస్తావిత గ్రంథాలు


1. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, **2020, 109,** [*Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), CIX, par. 2, p. 243.]
2. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**132** [Ibid., CXXXII, par. 1, p. 325.]
3. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**34** [Ibid., XXXIV, par. 5, p. 89.]
4. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas* (Wilmette: Bahá'í Publishing Trust, 1988, 2005 printing), no. 11.1, p. 161.
5. Bahá'u'lláh, *The Kitáb-i-Íqán: The Book of Certitude* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2018 printing), par. 151, p. 131.
6. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**28** *[Gleanings from the Writings of Bahá'u'lláh*, XXVIII, par. 2, p. 77.]
7. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**24** [Ibid., XXIV, par. 1, p. 66.]
8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**111** [Ibid., CXI, par. 1, p. 246.]
9. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**43** [Ibid., XLIII, par. 6, p. 106.]
10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**110** [Ibid., CX, par. 1, p. 244.]
11. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 15.4, p. 220.
12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**95** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, XCV, par.1, pp. 219–20.]
13. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 9.13, p. 141.
14. Ibid., no. 5.13, p. 51.
15. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**112** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CXII, par.1, pp. 247–48.]
16. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**132** [Ibid., CXXXII, par. 3, p. 326].
17. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**111** [Ibid., CXI, par. 1, p. 246.]
18. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 7.20, p. 90.
19. Ibid., no. 6.25, pp. 66–67.
20. Bahá'u'lláh, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice* (Wilmette: Bahá'í Publishing Trust, 2006, 2018 printing), par. 42, p. 41.
21. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 3.23, p. 27.
22. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, **2018,** పారశీకం #**80** [*The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Persian no. 80, p. 51]
23. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 6.19, p. 64.
24. Ibid., no. 6.37, p. 71.
25. Bahá'u'lláh, in *Huqúqu'lláh—The Right of God: A Compilation of Extracts from the Writings of Bahá'u'lláh and 'Abdu'l-Bahá and from Letters Written by and on Behalf of Shoghi Effendi and the Universal House of Justice*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá'i´ Publishing Trust, 2007), no. 16, p. 16.
26. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**118** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CXVIII, par. 2, p. 283.]

27. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #117 [Ibid., CXVII, par. 1, p. 282.]

28. Bahá'u'lláh, cited by Shoghi Effendi, *The Promised Day Is Come* (Wilmette: Bahá'í Publishing Trust, 1996, 2018 printing), par. 279, p. 187.

29. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #117 *[Gleanings from the Writings of Bahá'u'lláh*, CXVII, par. 1, p. 282.]

30. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 4.11, p. 36.

31. Ibid., no. 6.3, p. 57.

32. Ibid., no. 6.3, p. 58.

33. నిగూఢ ప్రవచనములు, పారశీకం #5 [*The Hidden Words*, Persian no. 5, pp. 23–24.]

34. Bahá'u'lláh, in *Women: Extracts from the Writings of Bahá'u'lláh, 'Abdu'l-Bahá, Shoghi Effendi and the Universal House of Justice*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá'i´ Publishing Trust, 1986, 1997 printing), no. 54, p. 26.

35. నిగూఢ ప్రవచనములు, అరబ్బీ #68 [*The Hidden Words*, Arabic no. 68, p. 20.]

36. Bahá'u'lláh, in the compilation *Women*, no. 3, p. 3.

37. Bahá'u'lláh, in *Excellence in All Things: A Compilation of Extracts from the Bahá'í Writings*, compiled by the Research Department of the Universal House of Justice (London: Bahá'i´ Publishing Trust, 1981, 1989 printing), no. 5, p. 2.

38. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #156 [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CLVI, par. 1, p. 378.]

39. Bahá'u'lláh, *Epistle to the Son of the Wolf* (Wilmette: Bahá'í Publishing Trust, 1988, 2016 printing), p. 26.

40. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas*, no. 5.13, p. 52.

41. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #131 [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXXI, par. 2, p. 324.]



# ధర్మపరిజ్ఞానాన్ని పెంపొందించే అంశాలు

**ఉద్దేశ్యం**

ఆధ్యాత్మిక ప్రాధాన్యతాంశాలపై చర్చించేందుకై మిత్రులనూ, పొరుగువారినీ సందర్శించే అలవాటును పెంపొందించుకోవడం.

## 1వ విభాగము

మునుపటి భాగం మాదిరిగానే ఇది కూడా – మనం అర్థవంత, ఉత్తేజభరిత చర్చలలోకి ప్రవేశించేలా చేయగల సామర్థ్యాలకు సంబంధించినది. రెండవ భాగంలో మన దృష్టి: ఆధ్యాత్మిక నియమాల ప్రస్తావనతో చర్చాస్థాయిని పెంచేవిగా నిరూపితమయ్యే పలు సందర్భాల మీద ఉంటూ వచ్చింది. ఇక్కడ – సమాజజీవితానికి ప్రధానమైన అంశాలను సంయుక్తంగా అధ్యయనం చేసేందుకని మిత్రుల నివాసాలకూ, పొరుగిళ్లకూ మనం వెళ్లడం (గృహ సందర్శనల) మీదికి మన దృష్టి మరలుతుంది.

క్రమబద్ధమైన ఆధ్యాత్మిక (భక్తి) సమావేశాలు, బాలల ఆధ్యాత్మిక విద్యాతరగతులు, కిశోరప్రాయుల సమావేశాలు, అధ్యయనకేంద్రాలు, ఇంకా వివిధ రకాల (శిక్షణా) శిబిరాలు వంటి పరస్పర సంబంధమున్న కార్యక్రమాల సంచయంలో, ప్రపంచవ్యాప్తంగా పలు గ్రామాలకూ, సామీప్య ప్రాంతాలకు చెందిన మిత్రబృందాలు విశేషంగా పాల్గొంటున్నాయి. ఏ ప్రదేశంలోనైనా ఈ కార్యక్రమవిధానం వేళ్లూనుకుని, అనేకమంది – సంఖ్యాత్మకంగా అంతకంతకూ పెరుగుతూ – సేవాకార్యక్రమాలకు అంకితమౌతూ ఉండే కొద్దీ, పరిమాణంలోనూ, శక్తిలోనూ 'మిత్రుల కేంద్రకం' ఎదుగుతుంది. గ్రామంలోనైనా, సామీప్యప్రాంతంలోనైనా ఎన్నెన్నో ఇళ్లను క్రమవిధానంలో సందర్శించడమనే కార్యక్రమం, ఇప్పుడు వేగాన్ని సంతరించుకుంటున్న సమాజ నిర్మాణ ప్రక్రియలో ప్రధాన మౌలికాంశం. అటువంటి సందర్శనలలో, వైవిధ్యభరిత అంశాలను చర్చించడం జరుగుతుంది. ఉదాహరణకు, విద్యా సంబంధిత అంశాలపై చర్చించేందుకని, బహాయి బాలల తరగతి అధ్యాపకుడు కిశోరప్రాయుల తల్లిదండ్రులను చాలా తరచుగా వెళ్లి కలుసుకుంటూ ఉంటాడు. ప్రయోక్తలుగా, శిక్షకులుగా సేవలను అందిస్తున్నవారు – మానవజీవితంలోని ఈ ఆశావహ సంవత్సరాలకు సంబంధించిన సమస్యలకూ, అవకాశాలకూ అనువర్తించే అంశాలను చర్చించేందుకని – కిశోరప్రాయుల, యువజనుల ఇళ్లకుసైతం అటువంటి సందర్శనలను నిర్వహించవలసిన అవసరం ఉంటుంది. కుటుంబ సభ్యులతో – దివ్యధర్మపరిజ్ఞానాన్ని దృఢీకరించే అంశాలపై జరిగే చర్చలూ అంతే ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. మొత్తం మీద, సమాజంలో వ్యక్తమౌతున్న మైత్రీభావ సంస్కృతిపై అటువంటి సందర్శనల ప్రభావాన్ని ఎక్కువగా అంచనావేయడానికి లేదు.

## 2వ విభాగము

ఈ భాగం కోసమని, పైన వర్ణితమైన ప్రక్రియ పురోగమిస్తున్న ఒక ఊహాత్మక సామీప్యప్రాంతాన్ని అధ్యయనం చేస్తాం; ఒక ఇంటిని (గృహాన్ని) సందర్శించేటప్పుడు జరిగేలాంటి చర్చను సమీక్షించడానికి నేపథ్యంగా, దానిని ఉపయోగిస్తాం.

> విశ్వవిద్యాలయంలో మూడవ సంవత్సరం చదువుతున్న యువతి – అలెహాంద్రా. తనూ, తన అన్నదమ్ముల్లో ఒకతనూ (అతనూ విద్యార్థే) తమ తల్లిదండ్రులతో కలిసి, మనమిప్పుడు చర్చించుకుంటున్న ఊహాత్మక సామీప్యప్రాంతంలో తాము పుట్టి పెరిగిన ఇంట్లో నివసిస్తూ ఉంటారు. ఈ నలుగురూ, ఈ మధ్యనే ఈ సామీప్యప్రాంతానికి తరలివచ్చిన మరో యువజంటా – ప్రార్థనలను చేసుకోవడానికీ, తమ చుట్టూతా దాదాపుగా 8,000 జనాభా మధ్యన ఏర్పాటౌతున్న కార్యక్రమాల ప్రగతిపై సమాలోచనలను చేసుకోవడానికీ గాను – వారం వారం కలుసుకుంటూ ఉంటారు. ప్రతివారమూ జరిగే ఈ సమావేశాలకు, మరో ముగ్గురు – అంటే: ఆరు మాసాల క్రితం మొదలైన బాలల తరగతిలో బోధించే ఒక అధ్యాపకురాలూ, తాము ఇంకా చిన్నగా ఉన్నప్పుడు తమ బృందానికి ప్రయోక్తగా ఉండి, తమ తల్లిదండ్రులను కలుసుకోవడానికి క్రమం తప్పకుండా వస్తూ ఉండిన అలెహాంద్రా అన్నయ్య సహకారంతో ఒక కిశోరప్రాయుల బృంద కార్యక్రమాలను సంచాలన చేస్తున్న పదిహేడేళ్లప్రాయపు యువజనులు ఇద్దరూ – కూడా వచ్చి పాల్గొంటూ ఉంటారు.
>
> ముందుగా మనం సమీక్షించే చర్చలు: అలెహాంద్రాకూ, ఆ సామీప్యప్రాంతంలో అందరికీ బాగా తెలిసినవారూ, గౌరవనీయులూ అయిన సాంచేజ్ దంపతులకూ మధ్యన జరిగినవి. కూతుళ్లనూ కొడుకులనూ పెంచి పెద్దచేసి, ఇప్పుడు అరవయ్యవ పడిలో జీవితాలను గడుపుకుంటున్న ఈ భార్యాభర్తలు, అలెహాంద్రా వాళ్ల ఇంటికి కొన్ని గృహసముదాయాల అవతలగా నివసిస్తూ ఉంటారు. సాంఛేజ్ దంపతులు అక్షరాస్యులే కానీ, సాధారణవిద్యను అంతగా అభ్యసించిన వారేమీ కాదు. వారికి లభిస్తున్న అపారగౌరవం – వారు ఉదారగుణంతోనూ, సత్కార్యాలతోనూ కూడిన జీవితం వల్ల ఏర్పరచుకున్న విజ్ఞత మూలాన లభించిందే. బహాయి బోధనలను గురించి వారికి కొంతకాలంగా తెలుసు కానీ, వాటిని శ్రద్ధగా పరిశోధించాలని మాత్రం, ఈ మధ్యనే నిర్ణయించుకున్నారు. సమాజంలో చేరాలన్న తమ ఆకాంక్షను, అలెహాంద్రా తల్లిదండ్రులకు, వారొక వారం క్రితమే తెలియచేశారు. వారి కోసం స్వాగత సమావేశాన్నొక దానిని

ఏర్పాటు చేయడం జరిగింది; దానితోపాటే, దివ్యధర్మం గురించిన తమ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడంలో వారికి ఉపకరించే అనేక అంశాల పరంపరను పంచుకునేందుకని, అలెహాండ్రా – పలు వారాల పాటు – వారిని వెళ్లి కలిసివస్తూ ఉండాలనీ కూడా నిర్ణయం జరిగింది. ఈ సందర్శనల కథనాన్ని గమనిస్తూ, అధ్యయనపూర్వకంగా ఆయా అంశాలను మీరు సమీక్షించగలరు; అదే సమయంలో, అటువంటి సందర్భాలలో చోటుచేసుకునే చర్చ విశిష్టతను సైతం విశ్లేషించగలరు.

## 3వ విభాగము

సాంజీజ్ దంపతులతో తన మొదటి చర్చ భగవంతుని శాశ్వత దివ్యఒడంబడికను గురించిన ఈ క్రింది వివరణ ప్రాతిపదికన జరిగేలా ప్రణాళికను వేసుకుంటుంది అలెహాండ్రా:

ఏకైకుడూ, సామ్యరహితుడూ, స్వయంపోషకుడూ అయిన భగవంతుడు సమస్తవస్తు సృష్టికర్త. మానవమేధకు భగవంతుని తత్త్వం అంతుబట్టదనీ, ఎందుకంటే – పరిమితమైనది అపరిమితమైనదానిని అవగతం చేసుకోజాలదనీ బహాఉల్లా మనకు ప్రబోధిస్తున్నాడు. ఆయనకు సంబంధించి ప్రజలు ఏర్పరుచుకునే రూపాలు, వారి ఊహల పర్యవసానాలే తప్ప మరేమీ కాదు. భగవంతుడు మానవుడు కాడు; కేవలం ఒక విశ్వవ్యాప్పృత శక్తి కాదాయన. మన అస్తిత్వమూలమైన ఆయనను ప్రస్తావించడానికని మనం తప్పనిసరిగా ప్రయోగించ వలసిన స్వర్లోకపిత, దైవశక్తి, పరమాత్మ వంటి పదాలు ఆయన పేర్లనూ, లక్షణాలనూ మనుష్యభాషలో వ్యక్తం చేస్తాయి తప్ప, ఆయనను వర్ణించడానికి ఎంతమాత్రమూ చాలనివే.

నిగూఢ ప్రవచనములలో మనం ఇలా చదివాం :

> **''ఓ మనుష్యతనయా ! నిన్ను సృష్టించుటను ప్రేమించినందుననే, నిన్ను సృజించితిని. నీకు నావుకరణము చేసి, నీ యాత్మను జీవసారముతో నింపు నిమిత్తము నన్ను ప్రేమింపుము.''**[1]

ఈ పవిత్రలేఖన భాగంలో, బహాఉల్లా – మన అస్తిత్వానికి అసలు కారణం భగవంతునికి మనపట్ల ఉన్న ప్రేమేనని చెబుతున్నాడు. మనలను సంరక్షించి, జీవింపచేసి, మనలను జీవసారంతో నింపే ఈ ప్రేమను మన మెప్పుడూ మనస్సులో ఉంచుకోవాలి. కష్టంలోనైనా, సుఖంలోనైనా, విషాదంలోనైనా ఆహ్లాదంలోనైనా – ఆయన ప్రేమ ఎప్పుడూ మనలను ఆవరించుకునే ఉంటుందని మనం గుర్తుంచుకోవాలి.

తన ప్రేమ కొద్దీ మనలను సృష్టించిన మీదట, భగవంతుడు – మనతో ఒక దివ్యమైన ఒడంబడికను చేసుకున్నాడని బహాయి బోధనల ద్వారా మనకు తెలియవస్తున్నది. ''ఒడంబడిక'' అనే మాటకు – ఇద్దరికో అంతకన్నా ఎక్కువ మందికో మధ్యన చేసుకోబడిన ప్రమాణం లేదా వాగ్దానమని అర్థం. శాశ్వత ఒడంబడిక ప్రకారం, సకలవదాన్యుడైన సృష్టికర్త ఏనాడూ మనలను పరిత్యజించి వేయడు; తన ఇచ్ఛాలక్ష్యాలను ఎప్పటికప్పుడు తన దివ్యావతారాల ద్వారా మనకు తెలిసేలా చేస్తూనే ఉంటాడు.

''అవతరించడ,'' మనే క్రియాపదానికి వ్యక్తం కావడమనీ, అంతకుముందు తెలియరానిది ఏదో ప్రకటితం కావడమనీ అర్థం. భగవంతుని దివ్యావతారాలు భగవద్వచనాన్ని మనకు వెలువరించే విశిష్టమూర్తులు. భగవదేచ్ఛానుసారంగా మనమెలా జీవించాలో, అసలైన ఆనందాన్నెలా సాధించాలో మనకు ప్రబోధించే విశ్వవిద్యాప్రదాతలు వారు. అబ్రహామ్, శ్రీకృష్ణుడు, మోషే, జొరాతుష్ట్ర, బుద్ధుడు, క్రీస్తు, మహమ్మదు – ఇంకా మానవచరిత్రలో ఈ యుగానికి దివ్యావతారద్వయమైన బాబ్, బహాఉల్లా – వీరందరూ భగవంతుని దివ్యావతారాలే!

ఆ విధంగా, భగవంతుని శాశ్వత ఒడంబడికలో, ఆయన పాత్ర ఎప్పుడూ నిర్వర్తించబడుతూనే వస్తున్నది. మరి, మనం వేసుకోవలసిన ప్రశ్న: ''దివ్య ఒడంబడికలో నా పాత్రను ఎలా నిర్వర్తిస్తున్నా,'' నని. సర్వమతాల పవిత్రగ్రంథాలలోనూ మనకు అగుపించే ప్రత్యుత్తరం: భగవంతుని దివ్యావతారాన్ని గుర్తించి, ఆయన బోధనలకు విధేయులమై ఉండడం ద్వారానని. ఈ రకమైన ప్రతిస్పందన మనకు మన జీవితాల పరమలక్ష్యాన్ని – అంటే, భగవంతుడిని తెలుసుకుని, ఆయనను ఆరాధించడమని – సూచిస్తుంది.

లఘు అనివార్య ప్రార్థనలో, మనం:

**"ఓ దేవా! నిన్నరయుటకు, నిన్నారాధించుటకు నన్ను సృజియించితి వందుకు నేనే సాక్షి. నీ శక్తికిని, నా యశక్తతకును, నీ కలిమికిని, నా లేమికిని సాక్ష్యమునిత్తు నీక్షణాన.**

**"ఆపత్సహాయకుడవు, స్వయమాధారుడవు అయిన నీవు తప్ప అన్యదైవము లేడు,"**[2] అని వెల్లడించుకుంటాం.

భగవంతుడిని తెలుసుకోవడం, ఆయన దివ్యావతారాల ద్వారా తప్ప మనకు సాధ్యం కాదు కనుక, మన జీవితాల పరమలక్ష్యాన్ని మనం తెలుసుకోగల ఏకైక మార్గం: వారిని గుర్తించి, వారి బోధనలను అనుసరించడమే. భువిపై ధర్మమూ, శాంతీ సంస్థాపితమౌతాయని సమస్త పవిత్రగ్రంథాలలోనూ గావించబడిన వాగ్దానం సాకారమౌతున్న కాలంలో జీవించే మహద్భాగ్యానికి పాత్రులమైనందుకు గాను, ఈనాడు మన హృదయాలు కృతజ్ఞతాభావంతో ఉప్పొంగిపోతున్నాయి. బహాఉల్లా ఇలా ఉద్ఘోషిస్తున్నాడు:

**"భగవంతుని మహామహోపకృతులు మానవులపై యభివర్షితమైనయట్టి, ఆయన మహాకృప సమస్తసృజితాంశములకును అనుగ్రహీతమైనయట్టి దివ్యయుగ మిది. తమ విభేదములను పరిష్కరించుకొని, ఆయన సాదరమృదు కారుణ్య మహీజచ్ఛాయన పరిపూర్ణ శాంతిసమైక్యతలతో వసియించుట సమస్త ప్రపంచవాసులకును విధాయకము. ఈ యుగమున తమ స్థానౌన్నత్య మునకును, తమ పరమప్రయోజనాభివృద్ధికిని దోహదకారియగు దానికి విధేయులై యుండుట వారికి యుక్తము."**[3]

మన కథనాన్ని కొనసాగించడానికి ముందుగా, మీరు – పై వివరణను చదివి పేరా వెంట పేరాగా బృందంలోని మిగతావారితో సమీక్షించాలి. ఆయా భావాలను మీలోని ప్రతి ఒక్కరూ సహజరీతిలో, అవలీలగా వ్యక్తం చేయగలిగేంత వరకూ, ఒకరి నొకరు ప్రశ్నలను వేసుకుని, వాటికి జవాబులను చెప్పుకోవచ్చు. ప్రత్యేకించి, ఉల్లేఖనాలను నేర్చుకోవడం ముఖ్యం, ఎందుకంటే దివ్యలేఖన భాగాలను, ఈ రకమైన చర్చలలో (పాల్గొనేవారితో) పంచుకోవడం తప్పనిసరి. ఈ విభాగంలో ప్రస్తావితమైన భావాలను గురించీ, ఉల్లేఖితమైన పవిత్ర రచనాభాగాలను గురించీ ఆలోచించడంలో ఈ క్రింది అభ్యాసాలు మీకు ఉపకరిస్తాయి:

1. భగవంతుడు ఒక అవ్యక్త (అంతుబట్టని) తత్త్వం – అన్న అంశాన్ని మీ రెవరికైనా ఎలా వివరిస్తారు? పై వివరణలోని మొదటి పేరా, ఈ విషయంలో మీకు ఉపకరిస్తుంది.

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

2. భగవంతుడు మనలను ఎందుకు సృష్టించాడు? ____________________________________________

____________________________________________

3. "ఒడంబడిక" అనే మాటకు అర్థం ఏమిటి? ____________________________________________

____________________________________________

4. భగవంతుడు తన శాశ్వత ఒడంబడికలో మానవాళికి ఏమని వాగ్దానం చేశాడు? ____________________

____________________________________________

5. మన జీవితాల పరమలక్ష్యం ఏమిటి? ____________________________________________

____________________________________________

6. భగవంతుడి తత్త్వాన్ని మన మెన్నటికీ తెలుసుకోలేకపోతే, ఆయనను తెలుసుకోవడమే మన జీవితాల పరమలక్ష్యమన్న దానికి అర్థం ఏమిటి? ______________________________

______________________________

7. ''అవతరించడ,'' మన్న పదానికి అర్థం ఏమిటి? ______________________________

______________________________

8. భగవంతుని దివ్యావతారాల పేర్లను కొన్నింటిని పేర్కొనండి. ______________________________

______________________________

9. దివ్య ఒడంబడికలో మనం మన పాత్రను నిర్వర్తించాలంటే, మన నుండి దేనిని ఆశించడం జరుగుతున్నది? ______________

______________________________

10. ఈ వాక్యాలను పూర్తి చేయండి:

అ. ఈ దివ్యయుగంలో, భగవంతుని ______________________ మానవులపై అభివర్షితమైనాయి.

ఆ. ఈ దివ్యయుగంలో, భగవంతుని ______________________ సమస్తసృజితాంశములకూ అనుగ్రహీతమైనది.

ఇ. ఈ దివ్యయుగంలో, మనం మన విభేదములను ______________ కొని, ఆయన సాదరమృదు కారుణ్యా మహీజచ్ఛాయన ______________________ లతో వసియింపవలె.

11. బహాఉల్లా ప్రపంచప్రజలను ఏం చేయమని కోరుతున్నాడు? ______________________________

______________________________

## 4వ విభాగము

అలెహాంద్రా మనస్సులో ఉన్నది: కేవలం – తాను సాంజీజ్ దంపతులతో పంచుకోవాలనుకుంటున్న అంశానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. పక్షపాతానికీ, అభిమానవైఖరికీ ఉండే దుష్ప్రభావాలను గురించి, ప్రత్యక్షానుభవపూర్వకంగా ఆమెకు తెలుసు. సహజంగానే, ఆమె వాటిని పట్టించుకోదు; ఆమె అభ్యసించిన పై చదువులు, ఆమెలోని అణకువను తగ్గించలేదు. సాంచీజ్ దంపతులపట్ల నిజమైన గౌరవాభిమానాలు తప్ప ఆమె మనస్సులో ఇంకేమీ లేదు. తాను మొదటి అంశాన్ని ఎలా వివరించాలో ఆలోచిస్తున్నప్పుడు, అనేక వారాలపాటు జరగబోయే నిరంతర చర్చలకు ఇది ఆరంభం అని తనకు తనే చెప్పుకుంటుందామె. ఆ భావపరంపరను విస్పష్టంగా వివరించడం ప్రధానమే అయినా, ఆ దంపతుల స్పందనను వినేందుకు – కొన్నిచోట్ల – తాను ఆగుతూ ఉండాలని కూడా ఆమె గుర్తిస్తుంది. ''నేను భయపడకుండా ఉండేందుకు ప్రయత్నించాలి; ఎందుకంటే, నేనప్పుడు అలా మాట్లాడుతూనే ఉంటాను; ఇక చర్చ ఒక రూపాన్ని తీసుకునే అవకాశమూ ఉండ,'' దని కూడా అనుకుంటుం దామె. తన సందర్శనను గురించి, అలెహాంద్రా కొంతకాలంగా దాదాపు ఈ తీరులోనే, ఆలోచిస్తూనే ఉంటుంది. మీరే కనుక తన స్థానంలో ఉండి ఉంటే, ఇక్కడున్న వాటిలో ఏవి, మీ మనస్సులోకి రాదగినవిగా మీరు పరిగణిస్తారు?

_______ దివ్యధర్మాన్ని గురించి సాంచీజ్ దంపతులకు తెలియచెప్పి, నేను బోధించిన దాన్నంతటినీ వాళ్లు తెలుసుకునేలా చూడడం నా పని.

_______ ఈ ఆదర్శ దంపతులతో కొంత సమయాన్ని గడిపి, వారితో దివ్యలేఖన భాగాలను పంచుకోగలగడం ఎంతటి మహద్భాగ్యం!

_______ ఈ సందర్శన ముఖ్యమని నాకు తెలుసు. అయినా, ఇది అంత ఎక్కువ సమయాన్ని తీసుకోకూడ దనుకుంటున్నాను, ఎందుకంటే, నాకు వేరే పనులున్నాయి.

_______ ప్రశ్నలు వాళ్లకు మరీ కష్టమౌతాయి. వారికి కేవలం, ఒకటి రెండు మామూలు విషయాలను చెబుతాను. వారిపై ప్రేమను చూపడం ప్రధానం.

_______ సాంచీజ్ దంపతులు ఈ వయస్సులో పెద్దగా ఏమీ నేర్చుకోలేరు.

_______ ఈ సందర్శన కోసమూ, ప్రధానాంశాన్ని చర్చిస్తూ, ఉల్లేఖనాలను గురించి సమీక్షిస్తున్నప్పుడు వారు ఏర్పరచుకునే అవగాహనలను వినడానికీ – ఎదురుచూస్తున్నాను.

_______ వారు చదువుకోగలరు. విషయాన్ని వాళ్లకు పరిచయం చేసి, ప్రశ్నలను మాత్రం, మీరే చదువుకొమ్మని వారికే వదిలివేస్తాను.

_______ ఈ భావాలను పరిచయం చేస్తున్నప్పుడు, అప్పుడప్పుడూ నేను ఆగుతూ ఉంటే, కలిసి ఉల్లేఖనాలను అధ్యయనం చేస్తూ, వాటిని గురించి పర్యాలోచన చేస్తూ ఉండవచ్చు.

_______ భావాన్నంతటినీ ఏకబిగిన పరిచయం చేసివేసి, వాళ్లను మీకేమైనా ప్రశ్నలున్నాయా అని అడగవచ్చు ననుకుంటున్నాను.

ఇటువంటి సందర్శనకు సంసిద్ధమయ్యే క్రమంలో – మీరు ఏర్పరచుకోవాలనో, ఏర్పరచుకోకూడదనో భావించే ఇంకేవైనా భావాలను గురించి ఆలోచించగలరా?

## ౫వ విభాగము

సాంచీజ్ దంపతుల నివాసానికి అలెహాంద్రా సందర్శన చక్కగా జరుగుతుంది. వారు తన భయాన్ని గమనించి, తమ ఆదరాభిమానాలతో తనను స్థిమితపడేలా చేస్తారు. ఆమె మాటలను జాగ్రత్తగా వింటూ, ఉల్లేఖనాల మీద ప్రత్యేకశ్రద్ధను చూపుతూ, వారు చర్చలో పూర్తిగా పాల్గొంటారు. చర్చలో చోటుచేసుకున్న ఒకే ఒక్క క్లిష్టమైన ఘట్టం మాత్రం – మిసెస్ సాంచీజ్: ''బహాయి సమాజంలో చేరడంతో, ఇక నేను క్రీస్తును మరిచిపోతున్నట్టేనా?'' అని ప్రశ్నించి అలెహాంద్రాను తడబాటుకు గురిచేయడం. అలెహాంద్రాకు జవాబేమిటో తెలుసు, అయితే దానిని సూత్రీకరించడానికి తనకు వ్యవధి పడుతుంది. ఇంతలో మిస్టర్ సాంచీజ్ చిన్నగా నవ్వి, ''బహాయి బోధనలను గురించి మనకు తెలియవచ్చినప్పటి నుండీ, క్రీస్తు పట్ల నా ప్రేమ ఇంకా పెరుగుతున్నట్లనిపిస్తున్న,'' దంటూ అలెహాంద్రాకు సాయంగా వస్తారు. ఆ సరికి తన ఆలోచనలను కూడదీసుకున్న అలెహాంద్రా, ''ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అనుకుంటున్నదీ అదే,'' నంటుంది. ''భగవంతుని ఏకత్వం గురించీ, మతఏకత్వం గురించీ, మానవాళి ఏకత్వం గురించీ అదే బహాఉల్లా బోధిస్తున్న దాని కారణంగా మోషే, శ్రీకృష్ణుడు, జొరొాస్టర్, బుద్ధుడు, క్రీస్తు, మహమ్మదుల పట్ల వారికి ఉన్న ప్రేమ పటిష్టమైం,'' దని వివరిస్తుం దామె.

ఇక్కడ మీ బృందంలో కొంత విరామాన్ని తీసుకుని – అలెహాంద్రా సందర్శన అంతగా ఫలప్రదం కావడానికి, ఆ సమయంలో అక్కడ నెలకొని ఉన్న లక్షణాలు, వైఖరులలో కొన్నింటిని గురించి చర్చించడం మీకు ఉపకరిస్తుంది. మీరు ముఖ్యంగా వాటిలో అధ్యయనం చేయవలసింది – వినమ్రత. సమస్త వినమ్రతకూ ఆధారం – భగవంతుని పట్ల వినమ్రతే. దానినుండే ఉత్పన్నమౌతుంది – ఆయన సృష్టించిన జీవుల పట్ల వినమ్రత. ఏ సందర్భంలోకన్నా కూడా – భగవంతుడిని గురించీ, ఆయన దివ్యావతారాలను గురించీ మాట్లాడేటప్పుడే వినమ్రత మనకు అత్యంత ప్రధానం. బహాఉల్లా వెలువరించిన ఈ క్రింది వాక్కులను సమీక్షించి, వాటిని కంఠస్థం చేయడానికి శాయశక్తులా ప్రయత్నించండి:

> **''భగవత్ప్రియతవము లెచట సమకూడిననను, ఎవ్వరితో సమావేశమైననను, భగవంతునియెడ వారి ప్రవర్తనయందుననను, ఆయన ప్రస్తుతీవైభవములను వారు శ్లాఘించు రీతియందుననను – వారి పదధూళియందలి ప్రతి యణువూ వారి భక్తిస్థాయి నభివ్యక్తము సేయగల – వినయవిధేయతలు ప్రదర్శితములు కావలె. ఈ పవిత్రమూర్తు లొనరించు సంభాషణమునకు, తత్ప్రభావమున, తదణువులు సైతము సముద్వేగపూరితము లగునంతటి శక్తి చేకూరవలె. తాము నడయాడిన భూమి, 'నీకన్నను నాకే ప్రాధాన్యత లభియింపవలె. కర్షకుడు నాపై యుంచిన భారమును భరియించుటయందున నే నెంతటి యోరిమిని ప్రదర్శించి యుం దునో పరికింపుము. సకలౌదార్యభాండారమైన భగవంతుడు నా కొప్పగించిన యనుగ్రహములను సర్వప్రాణులకును నిర్విరామముగ నందించు సాధనమును నేను. నా కనుగ్రహీత**

**వైన గౌరవమును, సమస్తసృష్ట్యావసరములను సమృద్ధిగ దీర్పగల యైశ్వర్యనిదర్శనములును – అగణితముగ నా కున్నను, నా వినమ్రతా పరిమాణము నవలోకింపుము; మనుష్యపాదములక్రింద నలుగుట కెంతటి పూర్ణ వినమ్రతతో నన్నర్పించుకొంటినో తిలకింపు. . .' మని తమనెన్నడును సంబోధింప కుండునటుల వారు వర్తింపవలె.''[4]**

పైన పేర్కొన్నట్టు – మన సాటి మానవుల పట్ల వినమ్రతతో ఉండడమన్నది, భగవంతుని పట్ల వినమ్రతతో ఉండడం నుండే ఉత్పన్నమౌతుంది. కొన్ని అంశాల పరంగా మన అవగాహనను దృఢీకరించుకునేందుకని, మనం – మిత్రుని లేదా పొరుగువారి ఇంటిని సందర్శిస్తున్నప్పుడు ప్రార్థనాపూర్వక వైఖరిని వహించేది, ఈ వినమ్రతతోనే. సంభాషణలు (చర్చలు) జరుగుతున్నప్పుడు – మన, ఇంకా అక్కడ ఉన్నవారి మనస్సులనూ, హృదయాలనూ చైతన్యభరితాలను చేయమని కోరుతూ మన ఆలోచనలను తరచుగా భగవంతుని వంకకు మరలించుకుంటూ ఉంటాం. ఈ ఉద్దేశ్యాన్ని మనస్సులో ఉంచుకుని, ప్రార్థనల నుండి ఉల్లేఖితాలై, మనం కంఠస్థం చేయదగిన పలు పదబంధాలూ, దివ్య వాక్యాలూ ఉన్నాయి. వాటిలో కొన్ని:

**''మా హృదయములను జ్యోతిర్మయ మొనరించి, దర్శించునేత్రములను, సావధాన శ్రవస్సులను మా కనుగ్రహింపుము.''[5]**

**''ఓ ప్రభూ ! నీ యనంతవదాన్యతల ననుగ్రహించి, నీ మార్గదర్శనాజ్యోతిని శోభింపనిమ్ము.''[6]**

**''నిజావగాహనా ద్వారములను దెఱచి, విశ్వాసజ్యోతిని సముజ్జ్వలముగ ప్రకాశింపనిమ్ము.''[7]**

**''ఓ ప్రభూ ! మేము నీ శోభను వీక్షింప గల్గునటుల, మా నేత్రములను జ్యోతిర్మయములను గావింపుము.''[8]**

**''ఈ నీ దివ్యైక్యతావృత్తమున, నీ యిచ్ఛకు విరుద్ధముగ వర్తించు సమస్తము నుండియు నన్ను సంరక్షింపుమని నా పూర్ణహృదయముతో, నా మనస్సుతో, నా వాక్కుతో సముద్వేగపూర్వకముగ ని న్నభ్యర్థింపుచు సంపూర్ణముగ ని న్నాశ్రయింపుచున్నాడను. . .''[9]**

## 6వ విభాగము

సాంచీజ్ దంపతుల ఇంటిని సందర్శించి, శాశ్వత ఒడంబడికను గురించి సంభాషించిన తరువాత, అలెహాంద్రా మనస్సు ఆనందభరితమౌతుంది. ''బహాఉల్లా జీవితాన్ని గురించి తమ పరిజ్ఞానాన్ని దృఢీకరించుకోవడానికి, తదుపరి సందర్శన వారికొక చక్కని అవకాశ మౌతుం,'' దని మనస్సులోనే అనుకుంటుందామె. ఇందుకోసమని తను ఉపయోగించే వివరణ ఇది:

బహాఉల్లా 1817 సం. నవంబర్ 12న పర్షియా రాజధానీ నగరమైన టెహరాన్‌లో జన్మించాడు. బాల్యం నుండీ ఆయన అసాధారణ లక్షణాలను ప్రదర్శిస్తూ ఉండడంతో, ఆయన చాలా గొప్పవా డౌతాడన్న విశ్వాసం కలిగిం దాయన తల్లిదండ్రులకు. రాజాస్థానంలో మంత్రి అయిన బహాఉల్లా తండ్రికి, కుమారుడంటే అంతులేని అనురాగం. ఒక నాటి రాత్రి ఆయన – తన కుమారు డొక అనంత మహాసాగరంలో ఈదుతున్నట్లుగానూ, ఆయన శరీరం మెరిసిపోతూ, సువిశాలసముద్రాన్ని శోభాయమానం గావిస్తున్నట్లుగానూ కల వచ్చింది. ఆయన పొడవాటి నల్లని జుట్టు ఆయన శిరస్సు చుట్టూతా అన్ని వైపులకూ విస్తరించి తేలియాడుతున్నది. ఒక్కొక్క తలవెంట్రుక కొసనూ కరిచిపట్టుకుని బ్రహ్మాండమైన చేపల సమూహం ఒకటి ఆయన చుట్టూ చేరి ఉన్నది. చేపల సంఖ్య బాగా పెద్దదిగానే ఉన్నప్పటికీ, బహాఉల్లా శిరస్సు నుండి ఒక్కవెంట్రుకకైనా వేరు కాలేదు. స్వేచ్ఛగా, నిరాటంకంగా ఈదుకుంటూ ముందుకు సాగా డాయన; ఆ చేపలన్నీ ఆయనను అనుసరించాయి. ఈ కలను (అంతరార్థాన్ని) వివరించవలసిందని, ఒక ప్రముఖ విజ్ఞానిని బహాఉల్లా తండ్రి కోరాడు. అస్తిత్వప్రపంచమే అనంతసాగరం; బహాఉల్లా ఒక్కడే తనకుతానుగా దానిపై ఆధిపత్యాన్ని సాధిస్తాడు; చేపల సమూహం – ప్రపంచప్రజలలో అయన రేకెత్తించే కల్లోలానికి ప్రతీక. సర్వశక్తిమంతుని నిత్యసంరక్షణ లభ్యమౌతుంది; సంక్షోభం ఆయన కేమీ హాని చేయదు అని వ్యాఖ్యానించా డావిజ్ఞాని.

తన తండ్రి దివంగతుడయ్యేనాటికి, బహాఉల్లా వయస్సు ఇరవైరెండేళ్లు; తండ్రి స్థానాన్ని తనయుడికి ఇవ్వజూపింది ప్రభుత్వం. అయితే, తన సమయాన్ని ఐహిక వ్యవహారాల నిర్వహణకు వెచ్చించే ఉద్దేశ్యం ఆయనకు లేదు. తనకోసం భగవంతుడు ఏర్పరచిన మార్గాన్ని అనుసరించేందుకని, రాజాస్థానాన్నీ, రాజసచివులనూ త్యజించా డాయన. పీడితులకూ, పేదలకూ, రోగులకూ తోడ్పడేందుకు తన సమయాన్ని వెచ్చిస్తూ, అచిరకాలంలోనే ధర్మపక్షపాతిగా విఖ్యాతుడైనాడు బహాఉల్లా.

భగవంతుని నవీన దివ్యావతారం ఒకటి – చిరకాలంగా మానవాళి నిరీక్షిస్తున్న శాంతిసమైక్యతలనూ, న్యాయాన్నీ ప్రపంచానికి ప్రసాదించ బోయే దివ్యయుగాన్ని—నవయుగోదయాన్ని—గురించి ఉద్ఘోషిస్తున్న దివ్యమూర్తి బాబ్ పవిత్రలేఖనాలను కొన్నింటిని, తనకు ఇరవ య్యేడేళ్ల వయస్సున్నప్పుడు, ఒక ప్రత్యేక దూత ద్వారా అందుకున్నాడు బహాఉల్లా. ఆయన వెంటనే బాబ్ దివ్యసందేశాన్ని స్వీకరించి, అకుంఠిత విశ్వాసులైన ఆయన అనుయాయులలో ఒకడయ్యాడు. కాని విధి విలాసం! పర్షియా ప్రజాపాలకులు స్వార్థవాంఛలతో కళ్లు మూసుకుపోయి, బాబ్ అనుయాయులను అత్యంత దారుణంగా వేధించడానికి సమకట్టారు. ఉన్నత వంశీయుడైనా, బహాఉల్లాను సైతం వారు వదిలిపెట్టలేదు. బాబ్ దివ్యప్రకటన అనంతరం ఎనిమిదేళ్లకు, సాక్షాత్తూ ఆయనే ప్రాణత్యాగం చేయవలసివచ్చిన రెండేళ్లకు – బహాఉల్లాను అంధకారబంధురమైన ఒక భూగృహం *(Black Pit)* లో బంధించారు. తన తలను పైకెత్తడానికి సైతం అవకాశాన్నివ్వ నంత బరువైనవి ఆయన మెడచుట్టూ వేయబడిన సంకెళ్లు. బహాఉల్లా అక్కడ నాలుగు మాసాలపాటు, విపత్కర పరిస్థితిలో దుర్భరంగా కాలం గడిపాడు. అయినప్పటికీ, భగవదాత్మ ఆ భూగృహంలోనే ఆయన ఆత్మను ఆవహించి, ఆయనే 'సమస్తయుగాల దివ్యవాగ్దత్త పురుషు,' డని ప్రకటించింది. సమస్తసృష్టినీ తేజోభరితం గావిస్తూ ఆ అంధకారబంధుర కారాగారంనుండి ఉదయించాడు బహా సూర్యుడు.

ఆ అంధకారపూరిత భూగృహంలో నాలుగు మాసాలు గడిపిన తరువాత, బహాఉల్లా సమస్త సంపదలనూ దోచుకున్నారు; ఆయననూ, ఆయన కుటుంబాన్నీ ప్రవాసులుగా బహిష్కరించి వేశారు. పర్షియా పశ్చిమ పర్వతాలవెంట శరీరాలు కొరడుబారిపోయే చలిలో – అప్పటి అట్టోమాన్ సామ్రాజ్య నగరమూ, ఇప్పటి ఇరాక్ రాజధానీ అయిన – బాగ్దాద్ దిశగా వారు ప్రయాణాన్ని కొనసాగించారు. మంచుతో కప్పబడిన మార్గంలో, వందలాది కిలోమీటర్ల దూరం ఆ ' విధిప్రేరిత' నగరానికి కాలినడకన ప్రయాణిస్తూ వారు అనుభవించిన బాధలను వర్ణించడానికి మాటలు చాలవు.

బహాఉల్లా కీర్తి త్వరలోనే – బాగ్దాద్‌లోనూ, పరిసర నగరాలలోనూ పరివ్యాప్తమైంది. ఆ బహిష్కృత దివ్యఖైదీ ఆశీస్సులను అందుకోవ డానికి, ఎందరో ప్రజలు ఆయన నివాసద్వార సమీపానికి వచ్చారు. అయితే, ఆయన కీర్తిప్రతిష్ఠలపట్ల అసూయాగ్రస్తులైన వారూ ఉన్నారు కొందరు. వారిలో: బహాఉల్లా సాదర సంరక్షణలోనే ఉన్న ఆయన సవతి తమ్ముడు మీర్జా యాహ్యా ఒకడు. అతని కుతంత్రం బాబ్ అనుయాయులలో అనైక్యతనూ, బహాఉల్లాకు తీవ్రమనస్తాపాన్నీ కలిగించింది. అంతటితో, ఆయన – ఒక నాటి రాత్రి, ఎవరితోనూ చెప్పకుండా తన ఇంటిని వదలి, కుర్దిస్తాన్ పర్వతాలలోనికి వెళ్లిపోయి, ప్రార్థన, ధ్యానాదులలో నిమగ్నుడై ఏకాంతజీవితాన్ని గడిపాడు. అతి సామాన్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ఒక చిన్న గుహలో నివసించాడాయన. ఆయన ఎక్కడివాడో ఆ ప్రాంతవాసులెవరికీ తెలియదు; ఆయన పేరైనా ఎవరూ ఎఱుగరు. అయితే, క్రమేణా ఆ ప్రాంతప్రజలు – భగవంతునిచే దివ్యజ్ఞాన ప్రసాదిత మహర్షి అయిన ఒక "నామ రహితుడి,"ని గురించి చెప్పుకోనారంభించారు. ఈ పవిత్రమూర్తికి సంబంధించిన సమాచారం తెలియవచ్చి నప్పుడు, అందులో – తన ప్రియతమ తండ్రికి సంబంధించిన ప్రతీకలను బహాఉల్లా జ్యేష్ఠపుత్రుడైన అబ్దుల్–బహా వెంటనే గుర్తించాడు. బాగ్దాద్‌కు తిరిగి వచ్చివేయవలసిందిగా అభ్యర్థిస్తూ ఒక ప్రత్యేకదూత ద్వారా బహాఉల్లాకు లేఖలను పంపించడం జరిగింది. రెండేళ్ల దుర్భరవియోగానికి స్వస్తి చెబుతూ, ఆ విన్నపాన్ని మన్నించా డాయన.

బహాఉల్లా బాగ్దాద్‌లో లేని సమయంలో బాబీ సమాజ పరిస్థితి త్వరితగతిన పతనమైంది. తాను వెనుదిరిగి వచ్చిన తరువాత, బాగ్దాద్‌లో నివసించిన ఏడేళ్ల వ్యవధిలోనూ, వేధింపులకూ, సందిగ్ధానికీ లోనైన బాబీలకు నవచైతన్యాన్ని కలిగించాడు బహాఉల్లా. అప్పటికి ఆయన తన మహనీయస్థానాన్ని ప్రకటించకపోయినా, ఆయన వాక్కుల శక్తీ, విజ్ఞతా ఎంతోమంది బాబీల విశ్వాసానికీ, సమాజంలోని వివిధవర్గాల ప్రజల విధేయతకూ పాత్రమైంది. అయితే, అసంఖ్యాకుల మీద ఆయన కలిగించిన మహత్తరప్రభావాన్ని చూసి ఛాందస మహమ్మదీయ మతగురువులు భరించలేకపోయారు. చివరికి పర్షియా ప్రభుత్వం, అట్టోమాన్ సామ్రాజ్యాధికారులు కొందరితో చేతులు కలిపి బహాఉల్లాను ఈసారి మరింత దూరంగా – కాన్‌స్టాంటినోపుల్ నగరానికి – పంపివేసేంత వరకూ వారు అధికారుల వద్ద ఆయనపై అభియోగాలను మోపుతూనే వచ్చారు.


1863వ సం. ఏప్రిల్ మాసం బాగ్దాద్ ప్రజానీకాన్ని తీవ్రమైన విచారానికి గురిచేసింది. తామెంతో ప్రేమించిన దివ్యమూర్తి తమ నగరాన్ని వీడిపోనున్నాడు; తమకు తెలియని గమ్యం దిశగా వెళ్లిపోతున్నా డాయన. తన నిష్క్రమణకు కాస్త ముందుగా, నగరశివార్లలో ఉన్న ఒక ఉద్యానవనానికి తరలివెళ్లి, అక్కడ తన గుడారాన్ని ఏర్పరచుకున్నాడు బహాఉల్లా; తనకు వీడ్కోలు చెప్పడానికి ప్రవాహ సదృశంగా వచ్చిన సందర్శకులను అక్కడే కలుసుకున్నా డాయన. బాబ్ అనుయాయులు బరువెక్కిన హృదయాలతో వచ్చారక్కడికి. కొందరు – ప్రవాసపు తదుపరి మజిలీ వరకూ ఆయనకు తోడుగా వెళ్లినా, అనేకమంది తప్పనిసరై ఆగిపోయి, బహాఉల్లా సాన్నిహిత్యానికి దూరమై పోయారు. అయితే, ఆ సందర్భం విషాదభరితం కా రాదన్నది భగవదేచ్ఛ! ఆయన అనంతానుగ్రహ ద్వారాలు సువిశాలంగా తెరుచుకున్నాయి; బాబ్ అంతకుమునుపే ప్రకటించి ఉన్న దివ్యమూర్తీ, భగవంతుడు ప్రత్యక్షీకరించే దివ్యావతారమూ తానేనని, తన చుట్టూచేరిఉన్న వారికి వెల్లడించాడు బహాఉల్లా. అంతులేని విచారం స్థానంలో అమితానందం చోటు చేసుకున్నది. మనస్సులు ఉప్పొంగాయి. ఆత్మలు ఆయన ప్రేమాగ్నితో ప్రజ్వలించాయి. ఏప్రిల్ మాసపు ఈ పన్నెండు రోజుల కాలాన్నీ – బహాఉల్లా ప్రపంచా వృత దివ్యలక్ష్య ప్రకటనా వార్షికంగా—రిద్వాన్ పండుగ దినాలుగా—ప్రతిచోటా జరుపుకుంటారు.

అట్టోమాన్ సామ్రాజ్య పాలనాకేంద్రం – కాన్‌స్టాంటినోపుల్. అక్కడ కూడా, కేవలం నాలుగు మాసాల్లోనే, బహాఉల్లా మహావిజ్ఞానమూ, మూర్తిమత్త్వమూ అనేకమందిని ఆకర్షించనారంభించాయి. ''ఆయన ఇక కాన్‌స్టాంటినోపుల్‌లో ఉండ తగ,'' దని భావించిన ఛాందస మహమ్మదీయ మతగురువులు, బహాఉల్లాను అడ్రియానోపుల్ పట్టణానికి ప్రవాసిగా పంపివేసేలా అధికారులను ఒప్పించారు. అడ్రియా నోపుల్‌లో తాను గడిపిన నాలుగేళ్ల కాలంలోనూ – నిరంకుశ విధానాలను వీడమనీ, తమ ప్రజల సంక్షేమానికి అంకితం కమ్మనీ పిలుపు నిస్తూ ప్రపంచ రాజులకూ, పాలకులకూ అనేక దివ్యఫలకాలను వ్రాసి పంపించాడు బహాఉల్లా. దాంతో, శత్రువులు ఆయనకు మరింత కఠిన శిక్షను విధించడానికి సంకల్పించారు. ఆ శిక్ష: అప్పట్లో అట్టోమాన్ సామ్రాజ్యంలోనే అతి నికృష్టమైన కారాగార నగరానికి ఆయననూ, ఆయన కుటుంబాన్నీ బహిష్కరించడం. తాము, సాక్షాత్తూ భగవంతుడే ఆరంభించిన ప్రణాళికను నిరోధించగలిగామని భావించిన దుర్బలహృదయులు, ''ఆయన ఆ దుర్భర కారాగార పరిస్థితులకు తప్పకుండా బలైపోతా,'' డని భావించారు.

అక్కా నగరంలో బహాఉల్లా అనుభవించిన కష్టాలకు అంతు లేదు. అక్కడ ఎలాంటి కనీస సౌకర్యాలూ ఆయనకు లభ్యం కాలేదు; పైగా, శత్రువులు రాత్రింబవళ్లు ఆయన చుట్టూతా ఉండేవారు. అయితే, క్రమేణా కారాగార పరిస్థితులు మారుతూ వచ్చాయి. తమ నగరానికి బహిష్కృతులైన ఆ కొద్దిమంది బహాయిలూ అమాయకులని అక్కా నగర ప్రజలకూ, ప్రభుత్వానికీ నమ్మకం కుదిరింది. బహాఉల్లా ఔన్నత్యం చాలామందికి అర్థం కాకపోయినా, ఆ అపూర్వదివ్యమూర్తి విజ్ఞతానురాగాలకు ప్రజలు మరోసారి ఆకర్షితు లయ్యారు. దాదాపు తొమ్మిదేళ్ల తరువాత – బహాఉల్లాకూ, ఆయన అనుయాయులకూ కారాగార నగరద్వారాలను తెరవడం జరిగింది ఆయన ప్రియపుత్రుడైన అబ్దుల్–బహా తన తండ్రి కోసమని ముందుగా నగరకుడ్యాలకు ఆవలగా గౌరవప్రదంగా ఉండే ఒక నివాసాన్ని సంపాదించగలిగాడు; చివరకు గ్రామీణప్రాంతంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడాయన. తన పదమూడేళ్ల శేషజీవితాన్ని అంతకుముందుకన్నా అక్కడే సుఖంగా, ప్రశాంతంగా గడపగలిగాడు బహాఉల్లా . తన మహనీయతావైభవాల పరంగా సమున్నతశిఖరాలను అందుకుని – మనకిప్పుడు బహ్‌జీ సౌధంగా తెలిసిన ఆ ఇంట్లోనే – 1892 సం. మే నెలలో దివంగతుడైనా డాయన.

విశ్వవ్యాప్త శాంతిసౌభ్రాత్ర కేతనాన్ని ఎగురవేసి, భగవంతుని దివ్యవాక్కులను వెలువరించాడు బహాఉల్లా. శత్రువులు తనకు వ్యతిరేకంగా తమ శక్తులను సంఘటిత పరచినా – టెహరాన్‌లోని పాతాళగృహంలో తాను శృంఖలాబంధితుడై ఉన్నప్పుడు భగవంతుడు వాగ్దానం చేసినట్లుగానే – వారిమీద విజయాన్ని సాధించా డాయన. ఆయన దివ్యధర్మసందేశం ఆయన జీవితకాలంలోనే అనేకవేల మంది మనస్సులను ఆకట్టుకున్నది. ఈనాడు ఆయన బోధనలు ప్రపంచమంతటా వ్యాపిస్తూనే ఉన్నాయి. మానవజాతినంతటినీ – ఒకే విశ్వధర్మంలో, ఒకే సార్వత్రికధర్మంలో సమైక్య పరచాలన్న మహోన్నతలక్ష్యాన్ని సాధించడంలో ఏదీ ఆయనను నిరోధింపజాలదు.

బహాఉల్లా జీవితచరిత్రకు సంబంధించిన పై వివరణ కాస్తంత సుదీర్ఘమైనదే! క్రింది అభ్యాసాలకు వెళ్లేందుకు ముందుగా, ఈ వివరణకు సంబంధించిన ప్రతి పేరానూ మీ బృందంలో చదివి, విషయం మీకు పూర్తిగా అర్థమై, అవలీలగా చెప్పగలిగేంతవరకూ ఒకరినొకరు ప్రశ్నలను వేసుకోండి. బహాఉల్లా ప్రవాసయాత్రామార్గాన్ని స్ఫురణకు తెచ్చుకోవడంలోనూ, దారిలో చోటుచేసుకున్న సంఘటనలను గుర్తు చేసుకోవడంలోనూ తదుపరి పుటలోని మానచిత్రం *(map)* మీకు ఉపకరిస్తుంది.




1. ముందు పుటలోని వివరణ ఆధారంగా, ఇక్కడున్న స్థలంలో – బహాఉల్లా జీవితానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలను ఒక క్రమంలో వ్రాయడం మీకెంతైనా ఉపయుక్తమని గ్రహించగలరు.

2. బహాఉల్లా జీవితగాథాంశానికి సంబంధించి జరిగే చర్చలో, ఘటనాక్రమానికన్నా ప్రాధాన్యత నివ్వవలసిన భావనలెన్నో ఉన్నాయి. వాటిలో ప్రత్యేకమైనది – మానవాళిపట్ల తనకుగల ప్రేమకొద్దీ ఆయన భరించిన వేదనను గురించిన, వ్యతిరేకత నెదిరించి ఆయన సాధించిన అసాధారణ విజయాలను గురించిన సమీక్ష. ఈ వాక్కులు మీ మనోఫలకాలమీద శిలాక్షరాలై నిలిచిపోవాలి:

**"ప్రాచీనసౌందర్యుడు, మానవజాతిని బానిసత్వంనుండి విముక్తం చేయడంకోసం శృంఖలాలతో బంధింపబడుటకు అంగీకరించాడు; సర్వ ప్రపంచము నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందడంకోసం, ఈ అత్యంత దృఢ దుర్గంలో కారాగారనివాసి గావింపబడేందుకు ఒప్పుకున్నాడు. భూమిమీద ప్రజ లందరూ ఎదురు చూసే సౌఖ్యాన్ని పొందడానికీ, వారు సంతోషపరిపూర్ణితులు కావడానికీ ఆయన ప్రపంచ కాలుష్యాల దుఃఖచషకాన్ని పానం చేశాడు. ఇది దయాన్వితుడు, మహానుగ్రహుడు అయిన మీ ప్రభుని కారుణ్యము. ఓ ఏకేశ్వరత్వంలో విశ్వాసం కలవారలారా, మీరు సమున్నతులు గావింపబడటానికి మేము అవమానాన్ని, మీరు సఫలతను పొంది వర్ధిల్లడానికి మేము బహుముఖీన వ్యథల వల్ల బాధలనూ అనుభవించాము. దైవసమానులమని చెప్పుకొనినవారు, సర్వప్రపంచాన్నీ అతి నూతనంగా నిర్మింపవచ్చిన ఆయనను, అతి నిర్జననగరాలలో నివాసం చేయించడంకోసం ఎలా బలవంతపెట్టారో పరికించండి!"**[10]

3. బహాఉల్లా వేదనను గురించి మాట్లాడేటప్పుడు, మనం – ఆయనను శత్రువుల చేజిక్కిన ఒక నిస్సహాయబాధితునిగా చిత్రించకుండా జాగ్రత్త వహించాలి. మానవజాతిని విముక్తం చేయడానికే, తాను శృంఖలాబద్ధుడు కావడానికి (గొలుసులతో బంధింపబడటానికి) అంగీకరించాడాయన. అత్యంత వ్యథాభరిత సంఘటనల మయమైనప్పటికీ, ఆయన జీవితగాథ మహత్తర విజయసమన్వితమే. బహాఉల్లా జీవితానికి సంబంధించి ఇప్పుడున్న పరిజ్ఞానంతో – ఆయన వ్యథలను గురించీ, విజయాలను గురించీ – మీ బృంద శిక్షకుని సహకారంతో మీరొక చిన్న ఉపన్యాసాన్ని తయారు చేయగలరా? ఇక్కడున్న ప్రశ్నలు ఈ విషయంలో మీకు ఉపకరించవచ్చు:

అ. శృంఖలాబద్ధుడు కావడానికి బహాఉల్లా ఎందుకు అంగీకరించాడు? ____________________

____________________________________________

ఆ. కారాగారబద్ధుడు కావడాన్ని బహాఉల్లా ఎందుకు ఆమోదించాడు? ____________________

____________________________________________

ఇ. విషాదకలశ పానం చేయడానికి బహాఉల్లా ఎందుకు అంగీకరించాడు? ____________________

____________________________________________

ఈ. అవమానితుడు కావడానికి బహాఉల్లా ఎందుకు అంగీకరించాడు? ____________________

____________________________________________

ఉ. అన్ని కష్టాలను బహాఉల్లా ఎందుకు అనుభవించాడు? ____________________

____________________________________________

ఊ. మరేం చేసేందుకైనా అశక్తుడు కావడం వల్ల, బహాఉల్లా కష్టాలను అనుభవించాడా? ____________________

____________________________________________

ఋ. బహాఉల్లా తన శత్రువులకన్నా అశక్తుడు కాకపోయి ఉంటే, కష్టాలను ఎందుకు కోరుకున్నట్లు? ____________________

____________________________________________

## 7వ విభాగము

సాంచీజ్ దంపతుల ఇంటికి, అలెహాంద్రా రెండవ సందర్శన, తొలిసారి మాదిరిగానే ఆహ్లాదభరితంగా జరుగుతుంది. ఆ దంపతులకు బహాఉల్లా జీవితగాథతో అప్పటికే కొంతవరకూ పరిచయం ఉన్నప్పటికీ, అలెహాంద్రా ఇచ్చిన వివరణతోమరిన్ని విశేషాలు తాము తెలుసుకోగలగడం వారికి ఆనందాన్నే కలిగించింది. ఆయన కష్టాల కథనంతో, నిజంగా వారు చలించిపోయారు. మిసెస్ సాంచీజ్ అయితే, ఒక దశలో: "భగవంతుడి దివ్యావతారా లెప్పుడూ నాయకత్వ, ప్రాపంచికాధికార దాహంతో వెంపరలాడే వాళ్ల చేతుల్లో వేదనలు పడుతూనే ఉన్నట్టుంది," అంటారు, సాలోచనగా. తాను కంఠస్థం చేసిన—గత విభాగాధ్యయనంలో మీరూ తెలుసుకుని ఉన్న—ఉల్లేఖనాన్ని వారితో పంచుకోవడం సందర్భోచితంగా ఉంటుందని నిర్ణయించుకుంటుంది అలెహాంద్రా; మనం నియంతృత్వం నుండి స్వేచ్ఛనొంది, శాశ్వతానందాన్ని సాధించుకోవాలని, మానవాళి కోసం తాను భరించిన వేదనను గురించి ప్రస్తావించిన దివ్యలేఖన భాగం అది. ఆనాటి చర్చలతో ముగ్గురు మిత్రులూ ఉత్తేజభరితు లౌతారు.

తన తదుపరి సందర్శనను గురించి ఆలోచిస్తున్నప్పుడు, ఆ సందర్భానికి తగిన చర్చనీయాంశం: 'అబ్దుల్-బహా స్థాయి' అన్న నిర్ణయానికి వెంటనే వచ్చివేస్తుంది అలెహాంద్రా. అప్పుడు తను తప్పకుండా ప్రస్తావించా లనుకుంటున్న అంశాలివి:

> మానవజాతి చరిత్రలోనే ఒక విశిష్టవ్యక్తి: బహాఉల్లా జ్యేష్ఠపుత్రుడు అబ్దుల్-బహా; ఆయనవంటి అపూర్వమూర్తి ఏ ప్రాచీన మతంలోనూ మన కగుపించడు. తానింకా చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడే ఆయన తన తండ్రి దివ్యత్వస్థాయిని గుర్తించాడు; ఆయన ప్రవాసాలలోనూ, వ్యథలలోనూ పాలుపంచుకున్నాడు. తన మరణానంతర బహాయి సమాజాన్ని బహాఉల్లా అప్పగించి వెళ్లిపోయింది, అబ్దుల్-బహా సంరక్షణలోనే. తన అలౌకిక దివ్యావిష్కరణను మాత్రమే కాక, స్వీయ విజ్ఞానవిజ్ఞతలతో ప్రపంచానికి మార్గదర్శకుడూ, జ్ఞానప్రదాతా కానున్న తన కుమారుడిని సైతం ప్రసాదించడం ద్వారా, బహాఉల్లా మానవాళికి ఎంతటి మహదాశీస్సును అనుగ్రహించాడో మనమెన్నటికీ సంపూర్ణంగా గ్రహించలేం.
>
> అబ్దుల్-బహా జీవితాన్నీ, ఆయన వాక్కులనూ అధ్యయనం చేస్తున్నప్పుడు, ఈ దివ్యపాలనాకాలంలో ఆయన వహిస్తున్న విశిష్టస్థానాన్ని గురించిన అవగాహన మనకు ఏర్పడుతుంది. ఈ స్థానానికి సంబంధించిన మూడు అంశాలను, మనస్సుల్లో ఉంచుకోవడం మనకు చాలా ముఖ్యం:
>
> మొదటిది: బహాఉల్లా దివ్యఒడంబడికకు కేంద్రం – అబ్దుల్-బహా. తన అనుయాయులతో ఒక ఒడంబడికను చేసుకుని, ఆ కేంద్రం వంకకు తమ హృదయాలను మరలించి, సంపూర్ణంగా దానికి విధేయులై ఉండవలసిందిగా వారికి పిలుపునిచ్చా డాయన. అబ్దుల్-బహా తన వీలునామా-శాసనగ్రంథంలో షోఘీ ఎఫెండీని దివ్యధర్మసంరక్షకునిగా, తన అనంతరం సర్వులూ ఆశ్రయించవలసిన కేంద్రంగా నియుక్తం గావించాడు. ఈ నాడు ఈ కేంద్రం: బహాఉల్లా విస్పష్టాదేశం మేరకూ, అబ్దుల్-బహా, సంరక్షకుడూ ఇచ్చిన ప్రస్ఫుటాదేశాల ప్రకారమూ, స్థాపించబడిన విశ్వన్యాయ మందిరం. దివ్య ఒడంబడిక శక్తి – బహాయి సమాజాన్ని సంఘటితంగా ఉంచి, అనైక్యత-అస్థిరతల నుండి దానిని కాపాడుతుంది.
>
> రెండవది: బహాఉల్లా వాక్కులకు అమోఘ వ్యాఖ్యానకర్త – అబ్దుల్-బహా. బహాఉల్లా దివ్యావిష్కరణ ఎంతటి విస్తృతమూ, ఆయన దివ్యప్రవచనాలలో నిక్షిప్తమై ఉన్న అర్థాలు ఎంత లోతైనవీ అంటే, స్వయంగా తానే స్ఫూర్తిని అనుగ్రహించే ఒక మహావ్యాఖ్యాతను ప్రసాదించి తాను నిష్క్రమించవలసిన అవసరాన్ని గుర్తించా డాయన. ఆ విధంగా, అబ్దుల్-బహా వెలువరించిన అసంఖ్యాక దివ్యఫలకాల లోని వ్యాఖ్యానాల ద్వారానూ, ఆయన ఉపన్యాసాల ప్రామాణిక లిప్యంతరీకరణల *(Authenticated Transcripts)* ద్వారానూ – బహాఉల్లా బోధనలను, భావితరాలలో మానవాళి అర్థం చేసుకోగలుగుతుంది. అబ్దుల్-బహా అనంతరం, బహాఉల్లా బోధనలకు వ్యాఖ్యాత సంరక్షకుడే; ఆయనతో – ఆ వ్యాఖ్యాన కర్తవ్యం ముగిసింది. ఇక బహాఉల్లా దివ్యపాలనాకాల శేషంలో, ఆయన వాక్కులను వ్యాఖ్యానించే అధికారం ఎవరికీ లేదు.
>
> గతంలో ప్రతి మతమూ, తన పవిత్ర లేఖనాలకు సంబంధించిన పలు భాగాలకూ విభిన్నవ్యాఖ్యానాలు ఉత్పన్నమైనందువల్ల ఏర్పడిన శాఖాభేదాలతో ఆవేదనకు లోనైంది. అయితే, ఈ దివ్యపాలనాకాలంలో బహాఉల్లా రచనా భాగపు టంతరార్థానికి సంబంధించి సందిగ్ధత తలెత్తినప్పుడు, అబ్దుల్-బహా, సంరక్షకుడూ వెలువరించిన వ్యాఖ్యానాలనే ప్రతి ఒక్కరూ ఆశ్రయిస్తారు. సందిగ్ధత వీడకపోతే, మనం విశ్వన్యాయ మందిరం నుండి స్పష్టతను కోరవచ్చు. అలా, బోధనల అంతరార్థం గురించి వివాదానికి తావూ లేదు; దివ్యధర్మపు టైక్యతా పరిరక్షితమైంది.

మూడవది: తన తండ్రి బోధనలకు పరిపూర్ణ ఆదర్శమూర్తి – అబ్దుల్-బహా. పరిపూర్ణత పరంగా అంతటి స్థానాన్ని అందుకోగలమని మనం ఏనాటికీ ఆశించలేకపోయినా, ఆయనను మన మెప్పుడూ కండ్ల ఎదుట నిలుపుకొని, ఆయన ఆదర్శమూర్తిమత్వాన్ని అనుసరించ డానికి శ్రమించాలి. దివ్యలేఖనాలలో ప్రేమను గురించి చదివేటప్పుడు, అబ్దుల్-బహానే మనం ఆశ్రయిస్తాం, ప్రేమానురాగాల మూలతత్త్వాన్నే చూస్తాం. స్వచ్ఛత, న్యాయం, సత్ప్రవర్తన, ఆనందం, దాక్షిణ్యం వంటి అంశాలను అధ్యయనం చేసేటప్పుడు మనం ఆయననే ఆశ్రయించి, ఆయన జీవితాన్ని గురించే పర్యాలోచన చేయవచ్చు; ఈ లక్షణాలన్నీ సర్వసమగ్రంగా ఆయనలో ఎలా మూర్తీభ వించి ఉన్నాయో మనం గమనిస్తాం.

ఆయన జీవితానికి ప్రామాణిక చిహ్నం – ఆయన సేవానిరతి. అబ్దుల్-బహా అనే పేరుకు అర్థం: ''బహా సేవకు,'' డని; తనకు ఆరోపితమైన అనేక బిరుదులకన్నా ఆయన ప్రాథమ్యత నిచ్చింది ఈ బిరుదుకే. సేవపట్ల అయనకు గల ప్రగాఢవాంఛకు, నిజమైన వ్యక్తీకరణ ఆయన ఈ పలుకులే :

**''నా పేరు అబ్దుల్-బహా. నా అర్హత అబ్దుల్-బహా. నా యథార్థం అబ్దుల్-బహా. నా ప్రశంస అబ్దుల్- బహా. శుభసంపూర్ణుని ఆరాధన నాకు వైభవాన్విత, శోభాప్రపూరిత కిరీటము, సమస్త మానవాళి పట్లనూ సేవానిరతి నా శాశ్వతమతం. . . ఏ పేరూ, ఏ బిరుదూ, ఏ ప్రస్తావనా ఏ ప్రశంసా నాకు లేవు, మరెన్నడూ ఉండవు – అబ్దుల్-బహా అని తప్ప. నా అభిలాష యిది. నా ప్రగాఢవాంఛ యిది. నా అఖండ జీవిత మిది. నా అక్షయకీర్తి యిది.''**[11]

తన తదుపరి సందర్శన సందర్భంగా సాంచీజ్ దంపతులతో అలెహాంద్రా పంచుకోవా లనుకుంటున్నది – ఒక అత్యంత విశిష్టమూర్తిని గురించిన పరిచయమే తప్ప మరొకటి కాదు; ఈ దివ్యపాలనాకాలంలో అబ్దుల్-బహా వహించిన స్థానం గురించిన వారి అవగాహన – రానున్న సంవత్సరాలలో ఇంకా అలా పెరుగుతూనే ఉంటుంది. జీవితంలో మీరు సేవాపథాన పయనిస్తున్నప్పుడు, ఆయన ఆదర్శమూర్తిమత్వాన్ని మనస్సులో ఉంచుకుని ఆయన వాక్కులను సమీక్షించుకునే అవకాశాలు అనేకం వస్తాయి మీకు. మునుపటి భాగంలో ఇప్పటికే, ఆయన ప్రవచనాలలో కొన్నింటితో మీకు పరిచయం ఏర్పడి ఉన్నది; ఆయన తన భావాలను తన దివ్యఫలకాలలోనూ, బహిరంగ ప్రసంగాలలోనూ వెల్లడించినట్లుగానే, మీరు సైతం (మీ భావాలను) వ్యక్తీకరించాలని ప్రోత్సహించడమైనది. ఇప్పటికైతే, ఆయన స్థానాన్ని గురించి ప్రస్తుతం మీకున్న అవగాహనను పటిష్టపరచుకుని, పైన ప్రస్తావితమైన ప్రధానాంశాలను గురించి మీ బృందసభ్యులతో సమాలోచించి, వాటిని చక్కగా వివరించడాన్ని అభ్యాసం చెయ్యండి. ఉల్లేఖితమైన పవిత్ర రచనా భాగం – సేవాపథంలో పయనించడంలో మీరు చేసే యత్నాలకు స్ఫూర్తి నిస్తుంది.

## 8వ విభాగము

సాంచీజ్ దంపతులను సందర్శించ నారంభించినప్పటినుండీ, అలెహాంద్రా మనస్సును తొలుస్తూ వస్తున్న సమస్య: సామీప్యప్రాంతానికి *(Neighborhood)* సంబంధించిన సమాజనిర్మాణ ప్రక్రియలో స్థైర్యవంతులైన క్రియాశీలక పాత్రధారులుగా రూపొందడంలో ఏ ఏ చర్చనీయాంశాలు వారికి బాగా ఉపకరిస్తాయి? అన్నదే. ఒక వైపున – వారి ఆధ్యాత్మిక జీవిత పునాదుల నిరంతర సశక్తీకరణ కోసమని వారితో ఆమె చర్చించాలను కుంటున్న ప్రార్థన, ఆత్మ అమరత్వం, భగవత్ప్రేమలో స్థైర్యం – వంటి అంశాలున్నాయి. మరోవైపున, క్రమానుగతంగా రూపుదిద్దుకుంటూ వస్తున్నలాంటి ఒక సమాజాన్ని గురించిన దార్శనికతను ఏర్పరచుకోవడమూ, దాని సాకారానికి తామెంతోఅమూల్యమైన తోడ్పాటును అందించ గలమని తెలుసుకోవడమూ కూడా వారికి ముఖ్యమే. సాంచీజ్ దంపతులతో అబ్దుల్-బహా స్థానాన్ని గురించి సంభాషిస్తున్నప్పుడే, తన తరువాయి సందర్శనకు ప్రధానాంశం ఏమై ఉండాలో కూడా క్రమంగా గ్రహిస్తూ వస్తుంది అలెహాంద్రా. ''ప్రజలను సమైక్యపరచాలన్న దివ్యధర్మలక్ష్యం పరంగా వారికి చాలా స్పష్టత ఉంది, కనుక, బహుశః మే మిప్పుడు అధ్యయనం చేయవలసింది – సమీకృత సమాజాన్ని నిర్మించి, కొనసాగించడం ఎలా గన్నదే,'' నని ఆలోచిస్తుందామె.

ప్రస్తుతం సామీప్యప్రాంతంలోని చిన్నపాటి మిత్రబృందం ఒకటి నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి వివరించడంతో, అలెహాంద్రా తన నాలుగవ సందర్శనను ఆరంభిస్తుంది. ''మా సంఖ్య పెరిగేకొద్దీ, మేమందరమూ వహించవలసిన అత్యంత గురుతర బాధ్యత – మా మాటలలోనూ, మా ఆలోచనలలోనూ, మా చేతలలోనూ మరింతగా సమైక్యం కావడం. మరి, మీరు అంగీకరిస్తే, ఇవ్వాళ మనం కలిసికట్టుగా, సమైక్యంగా ఉండడం అనే అంశం గురించి చర్చిద్దాం,'' మని ప్రతిపాదిస్తుందామె.

మిసెస్ సాంచీజ్ స్పందిస్తూ, ''మన సమాజాభివృద్ధికి సమైక్యత ఎంత ముఖ్యమో కనిపిస్తూనే ఉంది నాకు,'' అంటారు.

''అసలు ముందుగా మా మనస్సులను బహాఉల్లా బోధనలవైపుకు ఆకర్షించింది ఆయన సమైక్యతాసందేశమే,'' నంటారు మిస్టర్ సాంచీజ్.

'' నేను కొన్ని భావనలనూ, వాటిలో ఒక్కొక్కదానికీ ఒక్కో ఉల్లేఖనాన్నీ ఎంపిక చేశాను, మీరేమీ అనుకోకపోతే, వాటిని ఒకదాని వెంట ఒకటిగా చదివి చర్చించుకుందా,'' మంటుంది అలెహాండ్రా.

ఆమె ఎంపిక చేసిన భావనలు ఇవి:

- బహాయి సమాజం నిజంగా ఐక్యతతో ఉండేందుకై, మనలో ప్రతి ఒక్కరమూ విరోధాన్నీ, కలహాన్నీ విడనాడాలి. బహాఉల్లా ఇలా వచిస్తున్నాడు:

  **''ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు. భగవంతుని శక్తితో, ఆయన సమున్నతసాహాయ్యముతో వానిని పారద్రోలి, ఏకీకరణుడును, సర్వజ్ఞుడును, సకలవివేకియును నగు ఆయన దివ్యనామధేయమున మానవహృదయములను మమేక మొనరించుటకు కృషి సల్పుడు.''[12]**

- సమాజంలోని ప్రతి ఒక్కరిపట్లనూ మనకు ప్రేమ ఉండాలి. అది భగవంతుని పట్ల మనకున్న ప్రేమకు ప్రతిబింబం. అబ్దుల్–బహా ఇలా వచిస్తున్నాడు:

  **''పరిపూర్ణ సమైక్యతతో మెలగండి, ఒకరిపట్ల ఒకరు ఎన్నడూ కోపావిష్టులు కావలదు... ప్రాణులను వాటి కోసం కాక, భగవంతుని కోసం ప్రేమించండి. భగవంతుని నిమిత్తం మీరు వాటిని ప్రేమిస్తే, ఎన్నడూ ఆగ్రహానికీ, అసహనానికీ లోనుకారు. మానవజాతి పరిపూర్ణంకాదు. ప్రతి మానవుని యందునా లోపములున్నవి, మరి మానవులవంకకే మీ దృష్టిని సారిస్తే , ఎన్నటికీ మీరు విచారగ్రస్తులే. అయితే, మీరు భగవంతుని వంకకు చూస్తే, వారిని (మానవులను) మీరు ప్రేమిస్తారు, వారిపట్ల ఆదరంతో వర్తిస్తారు, ఎందుకంటే, భగవత్ప్రపంచం పరిపూర్ణమూ, కారుణ్య ప్రపూరితమూ.''[13]**

- ఒకరి గురించి ఒకరం పరిపూర్ణ ప్రేమభావాన్ని అనుభూతి చెందితే, మనలో ఉద్రిక్తతలు తలయెత్తినప్పుడు, మనం వెంటనే ఈ అబ్దుల్–బహా ఉపదేశాన్ని గుర్తు చేసుకోవాలి:

  **''మీలోని ప్రతి ఒక్కరూ మీ సమస్తమనోభావనలనూ – ప్రేమపైనా, ఐక్యతపైనా కేంద్రీకరించవలెనని మీ అందరికీ నిర్దేశిస్తున్నాను. యుద్ధపుటాలోచన వచ్చినప్పుడు, దాని నంతకుమించిన శాంతభావముతో ఎదిరించండి. ద్వేషభావ మింకను శక్తివంతమైన ప్రేమభావముతో నిర్మూలితము కావలె. యుద్ధాలోచనలు యావత్సామరస్య, సంక్షేమ, స్థిమిత, సంతుష్టులకు నష్టిని కలిగిస్తాయి.**

  **''ప్రేమభావనలు శాంతిసౌభ్రాత్రాలకూ, మైత్రీసమ్మోదాలకూ ఉపకరిస్తాయి.''[14]**

- మనోవికారాలను అదుపు చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలనూ చేస్తూనే ఉన్నా, అవి మననే అదుపు చేస్తూ, ఆ కారణంగా ఇతరులతో వివాదాల పాలౌతున్నట్లైతే, బహాఉల్లా ఈ వాక్కులను మనం గుర్తుంచుకోవాలి:

  **''మీయం దెట్టి వివాదము తలయెత్తినను, నేను మీ యెదుట నిలచియుండుట నవలోకింపుడు; నా నామధేయ నిమిత్తమునను, నా ప్రత్యక్షప్రభాసమాన దివ్యధర్మముపట్ల మీ ప్రేమకు సంకేతముగను – ఒండొరుల దోషముల నుపేక్షించుకొనుడు.''[15]**

- ఇతరుల దోషాలను పరిగణించక, వారి ప్రశంసనీయ లక్షణాలపై దృష్టిని కేంద్రీకరించి, పరోక్షనిందకు పూర్తిగా దూరం కావడమన్నది అనైక్యతపై విజయసాధనకు అత్యంత సమర్థవంతమైన ధార్మికలక్షణం. మనం ఒకరినొకరం ప్రేమించుకున్నప్పుడు, పరోక్షనిందాపేక్షను జయించడం సులభతరమే. మనం ప్రేమించేవారి దోషాలను ఎత్తిచూపేందుకు మొగ్గు చూపకూడదనీ, క్షమాపూర్వక దృష్టితో వారిని చూడడం కష్టమేమీ కాదనీ మనం గుర్తుంచుకోవాలి. అబ్దుల్–బహా అంటున్నాడిలా:

**''దోషయుత నేత్రం దోషాలను వీక్షిస్తుంది. దోషగోప్య నేత్రం ఆత్మల స్రష్టను చూస్తుంది. వాటిని ఆయన సృజించాడు, వాటికి శిక్షణనిచ్చి, పోషణనొసగి, సామర్థ్యజీవనవములను, దృక్‌శ్రవణశక్తులను ప్రసాదిస్తాడు; కనుక, అవి ఆయన వైభవచిహ్నములు. మీరు ప్రతి ఒక్కరినీ ప్రేమించి, వారి పట్ల ఆదర భావముతో నుండవలె. పేదలను కాపాడవలె, బలహీనులను రక్షింపవలె, రోగులకు చికిత్స చేయవలె, అజ్ఞానులకు బోధనగావించి, సుశిక్షితులను చేయవలె.''**[16]

బహాఉల్లా మనకిలా ప్రబోధిస్తున్నాడు:

**''ఓ నా సింహాసన సహచరుడా! చెడు వినకు, చెడు కనకు, ఆత్మహైన్యత చేసికొనకు, నిట్టూర్చకు, విలపించకు. నీ పరముగ పల్కెడు చెడుమాటలు నీకు వినపడకుండుటకు, నీవు చెడు అనకు; నీ దోషములు పెద్దవిగా నగుపడకుండుటకు, పరుల దోషములను బృహత్తర మొనరింపకు; నీ నైచ్యము బహిర్గతము గాకుండుటకు, ఏ యొక్కరి నైచ్యమును ఆశింపకు. నీ బుద్బుదప్రాయ జీవితమును నిష్కల్మషమనస్కుడవై, నిష్కళంకహృదయముతో, సదాలోచనలతో, పవిత్రప్రవృత్తిని కలిగి, అపరాధీనుడవై, సంతుష్టుడవై, ఈ నశ్వరదేహమును వదలి అద్భుతస్వర్గము నధిరోహించి అనంతసామ్రాజ్యమున సదా వసియించుట కర్హుడవగు నటుల జీవింపుము.''**[17]

ఇంకా ఇలా అంటున్నా డాయన:

**''ఓ ప్రవాసులారా! నన్ను స్మరియించు నిమిత్తము నేను సృజియించిన జిహ్వను నిందాస్తుతితో, మలినము గావింప వలదు. అహంకారాగ్ని మి మ్మావరించినచో, మీ స్వీయాపరాధములనే మననము చేసికొనుడు, కాని నా సృజితుల దోషములను కాదు; ఎంతయేని, మీలో ప్రతి యొక్కడును అన్యుల దోషముల కన్నను తన దోషములనే లెస్సగ నెఱుగును.''**[18]

- కేవలం కలహాలూ, విభేదాలూ లేకపోవడమే సమైక్యత కాదు; ప్రేమ అనేది కేవలం మాటలలో వ్యక్తం చేసి ఊరుకోవలసింది కాదు. ఒకరిపట్ల ఒకరికి ఉండే ప్రేమ, సేవగా పరివర్తితమైతేనే, మన కార్యకలాపాలు సంపూర్ణ సహాయసహకార స్ఫూర్తితో, పరస్పర తోడ్పాటుతో నియంత్రితమైతేనే – మనమధ్యన నిజమైన ఐక్యత నెలకొని ఉన్నదని చెప్పగలం. అబ్దుల్–బహా మనకిలా పిలుపు నిస్తున్నాడు:

**''విశ్రమింపవలదు క్షణకాలమేని, సౌఖ్యము నాశింపవలదు లిప్తమాత్రమేని; మిత్రులయం దొక్కరికైనను సభక్తిక సేవ జేయుటకును, తేజోమయ హృదయ మొక్కదానికైనను ఆనందాహ్లాదములను కలిగించుటకును మనఃపూర్వకముగ శ్రమియింపుడు. నిజముగు యనుగ్రహమిది, అబ్దుల్–బహా ఫాలము దీనితో శోభిల్లును. నా భాగస్వామివై, అందున కలసిరమ్ము.''**[19]

ఇంకా యిలా అంటున్నా డాయన:

**''సహకార, ఆదానప్రదానములు మానవాళి మహదావశ్యకత. మానవుల యందున స్నేహ, సంఘీభావ బంధము లెంత దృఢతరములై యుండిన, సమస్త మానవ కార్యకలాప క్షేత్రముల యందునను నిర్మాణాత్మక, లక్ష్యసాధనాత్మక శక్తి సైత మంతియే దృఢతరమై యుండును.''**[20]

- విజయవంతమైన సమాజ కార్యక్రమానికి ప్రధాన కీలకం: అన్ని విషయాల మీదా నిర్మోహమాటంగా, ప్రేమపూర్వకంగా జరిపే సమాలోచనలు (సంప్రదింపులు). సమాలోచన ద్వారా, ఒక సమస్యను మనం పరిశీలించే వివిధదృక్పధాలూ మమేకమౌతాయి, మన సమిష్టి కార్యక్రమాలలో మనం అనుసరించవలసిన మార్గాన్ని తెలుసుకుంటాం. సమాలోచనతో – మనం భావసమైక్యతను సాధిస్తాం, మన భావాలూ, అభిప్రాయాలూ ఏకం కావడం వల్ల, మన సమాజాల ప్రగతికి సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించు కుంటాం. మన ఆలోచనలనూ, అభిప్రాయాలనూ సంఘటితపరచుకొని సామాజికాభివృద్ధికి అవసరమైన వ్యూహాత్మక పథకాలను రూపొందించుకుంటాం. సమాలోచనలను చేసేవారిని గురించి అబ్దుల్–బహా ఇలా అంటున్నాడు:

> **''సంయుక్తంగా సంప్రదింపులను జరుపుకునేవారికి ప్రాథమికంగా ఉండవలసినవి : పవిత్రోద్దేశ్యం, తేజోమయ హృదయం, భగవంతునిలో తప్ప అన్య విషయాలపట్ల అనాసక్తత, ఆయన దివ్యపరిమళాలపట్ల ఆకర్షణ, ఆయన ప్రీతికి పాత్రులైనవారియెడ నమ్రత, అణకువ, కష్టాలలో సహనం, సుదీర్ఘవ్యథ, ఆయన మహోన్నత దివ్యద్వారంపట్ల సేవాభావం. వారీ లక్షణముల నలవరచుకొనుటలో ననుగ్రహపూర్వకముగ సాహాయ్యమునొంద గల్గితిరేని, అగోచర బహా దివ్యసామ్రాజ్యము నుండి వారికి విజయము అనుగ్రహీత మగును.''[21]**

- ఏకీకృత (సమిష్టి) కార్యాచరణగా పరివర్తన చెందకపోతే, భావసమైక్యత సాకారం కాదు. ఏకీకృతభావంతో వ్యవహరించడ మంటే, అందరూ కలిసి ఒకే పనిని చేయడం కాదు. సమిష్టి కార్యాచరణలో సభ్యుల వివిధ నైపుణ్యాలూ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తాయి. మన శక్తులు పెరుగుతాయి, మన సంఖ్యలు చిన్నవే అయినా, ప్రపంచంలోనే పెద్దవీ, శక్తివంతమైనవీ అయిన సంస్థలు సాకారం గావించలేని దానిని మనం సాధించగలం. అబ్దుల్–బహా ఇలా వచిస్తున్నాడు:

> **''ధన్యజీవులు స్వర్లోకశక్తులను వినియోగిస్తూ, స్ఫూర్తిప్రదలక్షణములతో నుద్యమించి, ఏకీకృతులై, శ్రేణి వెంట శ్రేణిగా పురోగమించినపుడు, వారియందలి యొక్కొక్కరును వేయిమం దగుదురు; ఎగసిపడు ఆ మహాసంద్రపుటలలు సైతము, ఊర్ధ్వలోక దేవగణ సేనాదళములౌతాయి.''[22]**

పైన ఉన్న వాటిని శ్రద్ధగా చదివి, విషయాన్ని ఏ అంశానికా అంశంగా చర్చించిన తరువాత, గత మూడు విభాగాలలో మాదిరిగానే, ప్రధానాంశం మీద ప్రసంగించడాన్ని అభ్యసించడంలో ఒకరికొకరు సహకరించుకోవచ్చు. దిగువన ఉన్న అభ్యాసాలు, మీ ప్రయత్నాలలో కొంతవరకూ ఉపకరిస్తాయని గ్రహించగలరు:

1. ఈ క్రింది వాక్యాలను పూర్తి చేయండి:

అ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి ____________________, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

అ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము ____________________, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

ఇ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క ________________ ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

ఈ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, ________________ దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

ఉ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, ________________, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

ఊ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, పోరాటము, _____________, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

ఋ. ఈ యుగమున భగవత్ప్రియతములయందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్కవేరేదియును, ఈ _____________ నకు తీవ్రతరహానిని కలిగింపజాలవు.

2. రెండవ ఉల్లేఖనంలో అబ్దుల్–బహా మనకు ఇలా చెబుతున్నాడు:

అ. మనం పరిపూర్ణ _____________________________మెలగాలి (జీవించాలి).

ఆ. మనం ఎప్పుడూ ఒకరిపట్ల ఒకరం ________________________ కూడదు.

ఇ. మనం ప్రజలను వారి కోసం కాక _____________________ కోసమే ప్రేమించాలి.

ఊ. ___________________నిమిత్తం మనం ప్రజలను ప్రేమించినట్లైతే మనం ఎన్నడూ _______________ కీ _______________ కీ లోను కాము.

ఋ. మానవజాతి __________________________కాదు.

ౠ. మనం ____________________వంకకే దృష్టిని సారిస్తే, ఎన్నటికీ ___________.

ఎ. మనం ______________వంకకు చూస్తే, ______________ప్రేమిస్తాం, వారిపట్ల ఆదరంతో______________.

3. మూడవ ఉల్లేఖనంలో అబ్దుల్–బహా మనకు ఇలా చెబుతున్నాడు:

అ. మనం, మన సమస్త మనోభావనలనూ______________________ పైనా ______________________ పైనా కేంద్రీకరించాలి.

ఆ. యుద్ధపుటాలోచన వచ్చినప్పుడు, దానిని ________________________________________ఎదిరించాలి.

ఇ. ద్వేషభావము __________________________________________నిర్మూలితం కావాలి.

ఈ. యుద్ధాలోచనలు ____________________________________________కు నష్టిని కలిగిస్తాయి.

ఉ. ప్రేమభావనలు ____________________________________ ఉపకరిస్తాయి.

4. మీకూ, సమాజంలోని ఇతరులకూ మధ్య అభిప్రాయభేదాలు తలయెత్తడాన్ని గమనించినప్పుడు మీరు చేయవలసిందేమిటి?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

5. మీ సమాజంలో సమైక్యతకు తోడ్పడడంలో, మీకు ఉపకరించే ఆధ్యాత్మిక లక్షణాలను వివరించండి

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

6. వీటిలో ఏవి సమైక్యతకు దోహదం చేస్తాయి?

_______ ఇతరులలో లోపాలను వెదకడం.

_______ ఇతరులలోని లోపాలను పట్టించుకోకపోవడం.

_______ ఎవరిలోనో ఉన్న లోపాలను గురించి ఒక మిత్రుడి వద్ద వ్యాఖ్యానించడం.

_______ మరో వ్యక్తిని చెడ్డవాడిగా చూపేందుకని అతిగా మాట్లాడడం, విషయాన్ని మార్చివేయడం.

_______ ఇతరుల దోషాలను గురించి ఆలోచించడం.

7. ఎవరైనా ఒక తప్పును చేస్తే మనం వారిని విమర్శిస్తాం, అదే తప్పును మరెవరైనా చేస్తే విమర్శించం. ఎందువల్ల?

_______________

_______________

_______________

_______________

8. ప్రజలు ఒకరిపై ఒకరు పరోక్ష నిందలను చేసుకుంటూ ఉండే పరిస్థితిలో, సమైక్యత నెలకొనడం సాధ్యమేనా? ఎందువల్ల?

_______________

_______________

_______________

_______________

_______________

9. ఒకరిని గురించి అబద్ధం చెప్పడం నిస్సందేహంగా తప్పే. ఒక వ్యక్తి నిజంగా చేసిన పనిని గురించి ఇతరుల వద్ద, నిశిత వ్యాఖ్యలను చేయడం సరైనదేనా? _______________

_______________

10. వ్యర్థప్రసంగం, పరోక్షనింద, ఇతరులను విమర్శించడం – వీటి మధ్యన ఉండే వ్యత్యాసం ఏమిటి? _______________

_______________

_______________

_______________

11. వ్యర్థప్రసంగం, పరోక్షనింద, నిత్య విమర్శలు సమాజం మీద చూపించే ప్రభావాలేమిటి? _______________

_______________

_______________

_______________

_______________

12. ఈ అలవాట్లను మన జీవితాలలోంచి ఎలా వదిలించుకోగలం? _______________

_______________

_______________

13. మనం ఏ వ్యక్తులను గురించైనా – సరిగ్గా వారే అక్కడే ఉన్నట్లుగా – మాట్లాడితే, ఏం జరుగుతుంది? ____________________

14. పిల్లల ముందు మనం పరోక్షనింద చేస్తే, వారి మీద దాని ప్రభావం ఎలా ఉంటుంది? ____________________

15. వ్యర్థప్రసంగం, పరోక్షనింద – అసలు వీటిల్లోకి దిగాలన్న ప్రవృత్తి ఎక్కడి నుండి వస్తుంది ? ____________________

16. "అహంకారాగ్ని మిమ్మావరించినచో, ____________________, కాని ఎ ____________________ కాదు; ఎంతయేని, మీలో ప్రతి యొక్కడును ____________________ కన్నను ____________________లెస్సగ నెఱుగు," నని బహాఉల్లా మనకు ఉపదేశిస్తున్నాడు.

17. ప్రేమ అనేది కేవలం మాటలలో వ్యక్తం చేసి ఊరుకోవలసింది కాదు. మరి ఇంకేం చేయాలి? ____________________

18. ప్రేమ, సమైక్యతల గురించి అబ్దుల్–బహా: "____________________క్షణకాలమేని, ____________________వలదు లిప్తమాత్రమేని; మిత్రులయం దొక్కరికైనను ____________________సేవ జేయుటకును, తేజోమయ హృదయ మొక్కదానికైనను ____________________లను కలిగించుటకును ____________________ ____________________," డని మనకు పిలుపునిస్తున్నాడు.

19. ____________________, ____________________ మానవాళి మహదావశ్యకత. మానవుల యందున ____________________, ____________________ బంధము లెంత దృఢతరములై యుండిన, సమస్త మానవ కార్యకలాప క్షేత్రముల యందునను ____________________, ____________________ సైత మంతియే దృఢతరమై యుండును.

20. సామాజిక కార్యక్రమ విజయానికి కీలకం ఏమిటి? ____________________

21. సమాలోచనలను చేసేవారిని గురించి అబ్దుల్-బహా ఇలా అంటున్నాడు: "సంయుక్తంగా సంప్రదింపులను జరుపుకునేవారికి ప్రాథమికంగా ఉండవలసినవి : ____________, ____________, ____________ ____________, ____________ ____________, ఆయన ప్రీతికి పాత్రులైనవారి యెడ ____________, ____________, కష్టాలలో ____________, ____________, ఆయన మహోన్నత దివ్యద్వారంపట్ల సేవాభావం. వా రీలక్షణముల నలవరచుకొనుటలో ననుగ్రహపూర్వకముగ సాహాయ్యము నొందగల్గితిరేని, అగోచర బహా దివ్యసామ్రాజ్యము నుండి వారికి ____________ ____________."

22. ఏకీకృతంగా అంటే సమిష్టిగా వ్యవహరించడం గురించి, అబ్దుల్-బహా: "ధన్యజీవులు ____________లను వినియోగిస్తూ, ____________లతో నుద్యమించి, ____________, శ్రేణి వెంట శ్రేణిగా పురోగమించినపుడు, వారియందలి యొక్కొక్కరును ____________; ఎగసిపడు ఆ మహాసంద్రపుటలలు సైతము, ____________ ____ ____________లౌతా," యని మనకు ప్రబోధిస్తున్నాడు.

## 9వ విభాగము

నాలుగువ సారి సాంచీజ్ దంపతులను సందర్శించినప్పుడు, సమీపంలోనే ఉన్న హైస్కూల్‌లో చదువుకుంటూ తన బామ్మా, తాతయ్యలతో కలిసి ఉంటున్న వారి మనవరాలు బియాట్రిస్‌ను కలుసుకునే అవకాశం వస్తుంది అలెహాంద్రాకు. సమైక్యతను గురించిన అమితాసక్తి కొద్దీ, మనిపించి, చర్చలో తనూ ఉత్సాహంగా పాల్గొంటుంది బియాట్రిస్. చర్చ ముగింపుకు వస్తూ ఉండగా మిసెస్ సాంచీజ్ అందరికీ కాఫీని, కేకులనూ తీసుకువస్తారు. ఇది అలెహాంద్రాకు బియాట్రిస్‌ను గురించి ఇంకా తెలుసుకునే అవకాశాన్నిస్తుంది; తనను సామీప్యప్రాంత సమాజనిర్మాణ ప్రయత్నాలను గురించి మాట్లాడేందుకని మరుసటి రోజున కలుసుకునే ఏర్పాటు చేసుకుంటుందామె. "శిక్షణాక్రమాల ప్రధానశ్రేణిని అధ్యయనం చేయడం తనకు ఆసక్తిగా ఉంటుందేమో. మొదటి పుస్తకాలు కొన్నింటిని ఏగబిగిన చదవడంలో నేను తనకు సాయపడగలను. తరువాత, తను చిన్నపిల్లల కోసం ఒక తరగతిని నిర్వహించడమో, సామీప్యప్రాంతంలో రూపుదిద్దుకుంటున్న కిశోరప్రాయుల బృందానికి సేవలను అందించడంలో నాకు సహాయపడడమో చేయవచ్చు. అలా అయితే, 5వ పుస్తకం దాకా ముందుకు సాగవచ్చు; ఆ విధంగా తను ప్రయోక్తగా తయారు కావచ్చు," నని లోలోపల అనుకుంటుంది అలెహాంద్రా. అనేక మందిని శిక్షణాసంస్థాన ప్రక్రియలోకి ప్రవేశింపచేసిన కొన్ని చర్చనీయాంశాలపై కేంద్రీకృతమైన పలు యువజన సమావేశాలలో అంతకుముందు తను పాల్గొని ఉన్నది. మరుసటిరోజున బియాట్రిస్‌తో తన చర్చకు, అవే అంశాల పరంపరను అనుసరించాలని నిర్ణయించుకుంటుందామె. ఆమె చర్చ ఇలా మొదలౌతుంది:

> ప్రపంచం మరింతగా మెరుగుపడాలని మనమంతా కోరుకుంటాం. విశ్వశాంతి నెలకొని, మానవకుటుంబం సామరస్యంగా జీవించే భవిష్యత్తు కోసం మనం ఎదురు చూస్తున్నాం. అటువంటి భవిష్యత్తు స్వప్నమేమీ కాదు; దానిని, మనలో ఎంతోమందిమి – ప్రపంచక్షేమానికి తోడ్పడేందుకు యత్నిస్తూ నిర్మించవచ్చు. మన సమాజాలకు సేవలనందించాలన్న ఆకాంక్ష మనలో ప్రతి ఒక్కరి మనస్సులోనూ లోతుగా ఉంటుంది. మనం చేయవలసింది – ప్రజాక్షేమం కోసం నిస్వార్థపూరిత సేవాకార్యక్రమాలను నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం.
>
> మనం సహపయనం గావించే సేవాపథాన్ని ఊహించుకోవడం ద్వారా, మానవాళికి మనం అందించగలిగే సేవను గురించి ఆలోచించగలం. ఈ పథంలో అందరూ పయనించవచ్చు. ఇందులో ప్రవేశించడాన్ని ఎంచుకుని, మనదైన వేగంతో ముందుకు సాగుతాం. ఈ పథంలో మనం ఒంటరిగా పయనించం; కలిసి నేర్చుకుంటూ, ఒకరికొకరం తోడ్పాటును అందించుకుంటూ, మిత్రులతో కలిసి సేవలను అందిస్తాం. మనం వేసే ప్రతి అడుగూ ఆనందాన్నీ, అభయాన్నీ ప్రదానం చేస్తుంది, మనం చేసే ప్రతి యత్నమూ దైవాశీస్సులను తెచ్చిపెడుతుంది.

బియాట్రిస్‌కు తాను వింటున్నది నచ్చింది; ఈ చిరు వివరణ తరువాత చక్కని సంభాషణ జరుగుతుంది. మరింత ముందుకు వెళ్లడానికి ముందు, ఇక్కడ కాస్తంత ఆగి – ఆ ఇద్దరు మిత్రుల మధ్యనా చోటుచేసుకున్న వ్యవహారణ స్వభావాన్ని సమీక్షించుకుందాం. శిక్షణాసంస్థాన ప్రక్రియలో పాల్గొనేలా బియాట్రిస్‌ను ఆహ్వానించడం కోసమని, అర్థవంతమైన చర్చలో పాల్గొనాలని నిర్ణయించుకుంటుంది అలెహాంద్రా. శిక్షణా సంస్థానం కొన్ని శిక్షణాక్రమాలను అందిస్తున్నదనీ, వచ్చి వాటిలో పాల్గొనమనీ, బియాట్రిస్‌తో అలెహాంద్రా మామూలుగా చెబితే సరిపోయి ఉండేది కాదా? ఎందుకని?

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## 10వ విభాగము

అలెహాంద్రా, బియాట్రిస్‌ల మధ్యన సంభాషణ దాదాపుగా రెండు గంటల సేపు సాగుతుంది. తన కొత్త స్నేహితురాలితో పంచుకునే వేరే విషయాలు చాలానే ఉన్నాయిక్కడ. అయితే, తానొక సుదీర్ఘమైన అఖండోపన్యాసాన్ని ఇవ్వదని మనకు అర్థమౌతూనే ఉంది. ఆ రెండు గంటలలోనూ చాలా వరకూ, ఇక్కడున్న పేరాలలో సంగ్రహంగా వివరించిన భావాలపై చర్చించుకోవడానికి సరిపోతుంది.

> యువజనులం మనం, మనకు శక్తి ఉంది, ఎంతో ఉత్సాహముంది. మనమేమీ పట్టించుకోమని అందరూ గట్టిగా నమ్ముతారు. అయినా, అదేమీ కాదు; మానవాళి పట్ల మనకు ఆందోళన ఉంది, సమాజంలో నిజమైన మార్పును తీసుకురావాలనుకుంటున్నాం. చదువు, పని, మిత్రులు, కుటుంబం—ఇలా మన జీవితాలను గురించి కూడా మనం ఆలోచించాలి. ఏడాది కేడాదికీ మనం ఎదుగుతూ ఉంటాం, మరిన్ని బాధ్యతలు వచ్చి మన భుజాలపై పడుతూ ఉంటాయి; అమ్మానాన్నలు మననుంచి ఎంతో ఆశిస్తూ ఉంటారు. నాకున్న బాధ్యతలను గురించి ఆలోచిస్తున్నప్పుడు, ఒక్కోసారి నాకు చెప్పరానంత ఉద్వేగంగా అనిపిస్తుంటుంది. నేను నేర్చుకుని ఉన్న "మానవజీవితమునకు స్వీయ వసంతకాలమున్నది, మహావైభవానుగ్రహీతమది. బలపరాక్రమ స్వభావసమన్వితమై మానవజీవితమున సర్వశ్రేష్ఠ సమయం యౌవనదశ," అనే ఉల్లేఖనాన్ని అప్పుడు గుర్తు చేసుకుంటూ ఉంటాను.
>
> నేను నీతో పంచుకోవా లనుకుంటున్నది: ప్రపంచం అంతటా ఉన్న మనలాంటి సమాజాలకు చెందిన అనేకమంది యువజనులు తమ శక్తిసామర్థ్యాలను 'తమ మేధో–ఆధ్యాత్మికాభివృద్ధికి బాధ్యతను తీసుకోవడం, సమాజపరివర్తనకు తోడ్పడడం' అనే ద్వివిధలక్ష్యం కోసం వినియోగించవచ్చునని గ్రహిస్తున్నారు. మన లక్ష్యాలకు సంబంధించిన ఈ రెండు అంశాలకూ పరస్పర సంబంధం ఉంది. మన సమర్థతలను పెంపొందించుకునే కొద్దీ, మరింత మెరుగైన సేవలను ఇతరులకు అందించగలం; అలా ఒకరికొకరం సహాయం చేసుకోవడంలో మనం వ్యక్తులుగా ఎదుగుతాం, మనకున్న లక్షణాలను పటిష్ఠ పరుచుకుంటాం.
>
> ఇక్కడ వస్తుంది, నేనింతకు ముందు నీతో ప్రస్తావించిన సేవాపథం. ఇందులో పయనించడ మన్నది, కేవలం దేనినో మన జీవితాలకు తెచ్చిపెట్టుకోవడం లాంటిది మాత్రం కాదు; అది మనం చేసే ప్రతి పనికీ అర్థాన్నిస్తుంది. సమాజసేవ: మన విద్యాలక్ష్యాన్ని మరింత బాగా అర్థం చేసుకోవడానికీ, భవిష్యత్తును గురించిన మన ఆలోచనలలో స్పష్టతను తెచ్చుకోవడానికీ, మన కుటుంబాల క్షేమానికి తోడ్పడేందుకు మనకు కావలసిన లక్షణాలను పెంపొందించుకోవడానికీ – మనకు ఉపకరిస్తుంది. అది మన స్నేహాలను పటిష్ఠపరుస్తుంది. మన శక్తిసామర్థ్యాలను వ్యర్థవ్యాసంగాలపై వృథా చేయకుండా కాపాడుతుంది.
>
> మన ఆధ్యాత్మిక–మేధోపరమైన అభివృద్ధిని గురించి ఆలోచించే క్రమంలో, మనను ప్రభావితులను చేసే అనేక శక్తులను గురించి మనం తెలుసుకుని ఉండాలి. వాటిలోని కొన్ని—విద్యాశక్తి, న్యాయశక్తి, ప్రేమశక్తి లాంటివి మనలను సన్మార్గంలోనే నడిపిస్తాయి,

కాకుంటే మనం వాటికి అనుసంధానం చేసుకోవడాన్ని నేర్చుకోవాలి. భౌతికవాదం, స్వాభిమానం వంటి ఇతర శక్తులు అందుకు విరుద్ధంగా వర్తిస్తాయి; వాటిని మనం ప్రతిఘటించాలి. సమున్నతస్థాయి సాధనకు మనం శ్రమించాలి, మన యత్నాలకు దైవానుగ్రహం ప్రసాదితమౌతుందన్న విశ్వాసాన్ని పెట్టుకోవాలి.

ఇక, సమాజ పరివర్తనకు మనం అందించే తోడ్పాటులను గురించి—అంటే హింస, పేదరికం, వేదనలతో నిండిఉన్న ప్రపంచాన్ని శాంతి, సౌభాగ్య, సామరస్య పూరిత ప్రపంచంగా పరివర్తన చెందించడం గురించి— ఆలోచించేటప్పుడు భౌతిక, ఆధ్యాత్మిక ప్రగతులు రెండింటినీ మనం పరిగణనలోకి తీసుకోవాలి. మనం ఆధ్యాత్మిక ప్రగతిని సాధించకపోతే, సమస్తప్రజల భౌతికాభ్యుదయ సాధన జరగదు. ఈ రెండు చేయీచేయీ కలుపుకుని సాగితేనే ప్రపంచసంక్షేమ సాధన సాధ్యం: ''భౌతికమైన నాగరికత దీపం లాంటిది కాగా, ఆధ్యాత్మికమైన నాగరికత ఆ దీపకాంతి వంటిది. భౌతిక, ఆధ్యాత్మిక నాగరికతలు ఒక్కటైతే, అప్పుడు మనకు దీపమూ, కాంతీ మమేకమై లభ్యమౌతాయి, ఫలితమూ సమగ్రతను సంతరించుకుంటుంది,'' అనే మరో ఉల్లేఖనాన్ని నేను గుర్తు పెట్టుకున్నాను.

మనం సేవాపథంలో పయనించేటప్పుడు బృందాలతో—ప్రత్యేకించి, బాలలతో, కిశోరప్రాయులతో – పరిజ్ఞానాన్నీ, నైపుణ్యాలనూ, ఆధ్యాత్మిక లక్షణాలనూ సంతరించుకోవడంలో వారికి తోడ్పడుతూ—పని చేయడమెలాగో నేర్చుకుంటాం. మన సమాజాలలో సమైక్యత పట్ల శ్రద్ధను వహించడాన్ని సైతం నేర్చుకుంటాం. సమాజప్రగతికి తోడ్పడదలిచే వ్యక్తులూ, కుటుంబాలూ, సంస్థలూ సహకరించాలి. ఉమ్మడి దార్శనికతనూ, లక్ష్యాన్నీ ఏర్పరుచుకుని, ఘర్షణ విధానాలను విడిచి పెట్టాలి.

మరి, యువతగా ఉన్నప్పుడు, మనం ఇతరులతో సామరస్యపూర్వక వ్యవహరణాల తాలూకు అలవాట్లను పెంపొందించుకోవడం, ముఖ్యం. చేసే పనిలో ఒకరికొకరం తోడ్పాటును అందించుకుంటూ, ప్రతి ఒక్కరి సహాయసహకారాలనూ స్వీకరిస్తూ, ఒకరినొకరం ప్రోత్సహించుకుంటూ, సహకరించుకుంటూ, ప్రతి ఒక్కరికీ/నుండీ ఉపకరించే సలహాను ఇస్తూ/తీసుకుంటూ, ఒకరి కార్యసాధనలపట్ల ఒకరం ఆనందిస్తూ –– మనం స్నేహపూర్వకంగా ఉండడం అవసరం. సేవాపథంలో పయనించేటప్పుడు మనం ఆచరించాలి, మన ఆచరణలను సమీక్షించుకోవాలి, సమాలోచించుకోవాలి, సంయుక్తంగా అధ్యయనం చేయాలి.

బహాయి సమాజం, గత కొన్ని దశాబ్దాలకు పైగా, నిజానికి, ప్రపంచంలోని ప్రతిదేశంలోనూ, విశిష్టతరహా విజ్ఞానవ్యవస్థ నొకదానిని నెలకొల్పే విషయంలో విజయాన్ని సాధిస్తూ వస్తున్నది. మనం ప్రస్తావించే ఈ వ్యవస్థలు మనలోని సమాజసేవా సామర్థ్యాలను సశక్తీకరించే శిక్షణాక్రమాలను అందిస్తాయి. ఈ శిక్షణాక్రమాలను అధ్యయనం చేయడం ద్వారా, మనం – సేవాపథంలో సహపయనాన్ని సాగించేం దుకు అవసరమైన ఆధ్యాత్మి కావగాహనలనూ, ఆచరణాత్మక నైపుణ్యాలనూ అలవరచుకుంటాం. వాటిని మనం అధ్యయనం చేసేకొద్దీ, మరింత సంక్లిష్టతతో కూడిన సేవాకార్యక్రమాలను నిర్వర్తించడంలో మన సామర్థ్యం పెరుగుతుంది. ఈ మొత్తం ప్రక్రియలోనూ మనకన్నా అనుభవజ్ఞుల తోడ్పాటును మనం అందుకుంటాం, కాలక్రమేణా, మనకన్నా తక్కువ అనుభవమున్న వారికి, సహజంగానే, మనమూ తోడ్పాటును అందిస్తాం. ఆరంభం నుండీ మనమంతా వ్యక్తిగత, సామాజిక పరివర్తనలో – స్వీయజ్ఞానానికీ, సమాజసేవకూ మనస్ఫూర్తిగా బాధ్యతను వహిస్తున్న – పాత్రధారులమే.

'' పాత్రధారి కావడ,'' మంటే ఆలోచనాపూర్వకంగా వ్యవహరించాలన్న అభిలాషను కలిగి ఉండడమూ, మన ప్రయత్నాల పరంగా పట్టుదలతో వ్యవహరించడమూ, వేసే ప్రతి అడుగులోనూ పరిజ్ఞానాన్ని సంతరించుకోవడమూ, వినియోగించడమూ – అని అర్థం. పాత్రధారి అంటే కేవలం నిష్క్రియగా ఉంటూ ప్రయోజనాలను అందుకునే వాడు, క్రియాశీలకంగా ప్రగతికి తోడ్పడే వ్యక్తి. పాత్రధారి కావడానికి గాను, మనం సృజనాత్మకమైన, క్రమశిక్షణాయుతమైన చొరవను తీసుకోవడాన్నీ నేర్చుకోవాలి. సమాజనిర్మాణ ప్రక్రియలో పాత్రధారులం కాగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో శిక్షణా సంస్థాన శిక్షణాక్రమాలు మనకు ఉపకరిస్తాయి.

పై పేరాలలో ప్రస్తావనకు వచ్చిన భావనలను గురించి సమీక్షించేందుకు మనం కాస్తంత సమయాన్ని తీసుకోవాలి. ఈ విభాగం మొదట్లోనే చెప్పుకున్నట్టు, అలెహాంద్రా ఈ భావనలన్నింటినీ కేవలం పరిచయం చేస్తూ పోకుండా, వాటిని గురించి ఆలోచించి, చర్చకు తన వంతుగా దోహదపడేందుకు తగినంత అవకాశం బియాట్రిస్‌కు లభ్యమయ్యేలా చూస్తుంది. ఇందులోని ప్రతి పేరానూ మీ బృందంలో చర్చించి, ఆయా అంశాలను మీ అంతట మీరు చక్కగా వ్యక్తీకరించడాన్ని నేర్చుకున్న తరువాత, మీరు సమీక్షించ గలిగింది: ఆ చర్చ— రూహి శిక్షణాసంస్థాన శిక్షణాక్రమాలలో కొన్నింటిని గురించి కాస్త చెప్పి, 1వ పుస్తకపు టధ్యయనంలో పాల్గొనవలసిందిగా బియాట్రిస్‌ను ఆహ్వానించేంత ఆత్మవిశ్వాసాన్ని అలెహాంద్రా కూడగట్టుకునే స్థాయికి, చర్చ విస్తరించిందా అన్నదానిని. మీరే కనుక తన స్థానంలో ఉంటే, ఏం చెప్పేవారో, ఈ క్రింది స్థలంలో

వ్రాయగలరా? 1వ, 2వ పుస్తకాలను గురించీ, అవి తప్పనిసరి గావించే సేవాకార్యక్రమాలను గురించీ మీరెలా వివరిస్తారు? తరువాయి పుస్తకాలలో కొనసాగించబడిన సేవాకార్యక్రమాలను—ప్రత్యేకించి, బాలల ఆధ్యాత్మిక విద్యాభ్యాసానికి సంబంధించిన తరగతులను బోధించడం, ప్రయోక్తగా ఒక కిశోరప్రాయుల బృందానికి మార్గదర్శకత్వం వహించడం మొ. వి—గురించిన సంక్షిప్త ప్రస్తావన, భవిష్యత్తులో తను సేవను అందించగలదన్న అంశాన్నీ గురించి ఒక దృక్పథాన్ని ఏర్పరుచుకోవడంలో బియాట్రిస్‌కు నిస్సందేహంగా ఉపకరిస్తుంది. ఈ రెండు సేవాకార్యక్రమాలను గురించి – బియాట్రిస్‌ను 1వ పుస్తకపు టధ్యయనానికి ఆహ్వానించే క్రమంలో అలెహాంద్రా చేర్చే లాంటి – కొన్ని వాక్యాలను వ్రాయడంలో, మీ బృందశిక్షకుడు మీకు సహకరిస్తాడు.

## 11వ విభాగవము

సాంచీజ్ దంపతులను అలెహాంద్రా మరోసారి సందర్శించడానికి ముందు,రెండు వారాలు గడిచిపోతాయి. ఆ వ్యవధిలో ఒక విశేష శిక్షణా శిబిరంలో పాల్గొని 1 పుస్తకంలోని మొదటి రెండు భాగాల అధ్యయనాన్నీ పూర్తి చేస్తుంది – బియాట్రిస్. తను ఇప్పుడు – సామీప్యప్రాంతంలోనే వారానికి రెండు సార్లు సమావేశమౌతూ ఉండే ఐదుగురు మిత్రుల బృందం ఒక దానితో కలిసి మూడవ భాగాన్ని అధ్యయనం చేస్తున్నది. ''ప్రార్థన'' గురించి సాంచీజ్ కుటుంబంతో సంభాషించడానికి ఇదే అవకాశమని భావిస్తుంది అలెహాంద్రా; ఈ విషయంలో తనకు సాయం చేయడం కుదురుతుందేమోనని, ఆమె బియాట్రిస్‌ను అడుగుతుంది కూడా. 1వ పుస్తకంలోని రెండవ భాగాన్ని మీరూ అధ్యయనం చేసే ఉన్నారు; అందువల్ల, అలెహాంద్రా, బియాట్రిస్‌లు ఈ సందర్శనకు తీసుకున్న విషయాన్ని ఇక్కడ సంగ్రహంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆ భాగాన్ని సమీక్షించిన తరువాత, ఈ అంశం ప్రధానంగా సాగే చర్చలో మీరు వెల్లడించదలిచే ముఖ్యాంశాలను మీరు పొందుపరుచుకో గలగాలి. మీ భావాలను వ్రాయడానికి ఇక్కడ కొంత స్థలం ఉన్నది:

## 12వ విభాగము

సాంచీజ్ దంపతుల కుటుంబాన్ని అలెహాంద్రా సందర్శించడం అటుపై కొన్నివారాలపాటు కొనసాగుతుంది, ప్రార్థన ప్రాముఖ్యత గురించిన తమ చర్చలో సహజంగానే దొర్లుతూ ఉండే—ఆత్మ జీవనం, ఆధ్యాత్మిక లక్షణాల అభివృద్ధి, భగవంతుని శాసనాలపట్ల, ఆదేశాలకుపట్ల విధేయత, ఆయన పట్ల సుస్థిరప్రేమ వంటి ఎన్నో అంశాలను చర్చించే అవకాశం వారికి లభిస్తుంది. ఒక సందర్భంలోనైతే, వారు పరిపాలనా సంవిధానానికి సంబంధించిన వ్యవస్థలను – ప్రత్యేకించి స్థానిక, జాతీయ ఆధ్యాత్మిక సభలను – గురించి కూడా కొంచెం సంభాషించుకుంటారు. ఇక ఈ సందర్శనల సందర్భంగా చర్చకు వచ్చిన విషయాలను గురించి మనమిప్పుడు ఆలోచించ నవసరం లేదు. అయితే, మనం ఊహించుకుంటున్న లాంటి చర్చల పరంపరలో పాల్గొనే వారిలో తరచుగా తలెత్తేవి – రెండు ప్రశ్నలున్నాయి. వాటిలో మొదటిది, సమాజం నిర్వహించుకునే

సమావేశాల స్వభావానికి చెందినది కాగా, రెండవది, ఆర్థిక వనరులకు సంబంధించినది. మనమిప్పుడు, సమావేశాలను గురించి – ప్రత్యేకించి పంథొమ్మిదవ రోజు విందును గురించి – మాట్లాడుకుని, తదుపరి విభాగంలో ఆర్థిక వనరుల విషయాన్ని గురించి అధ్యయనం చేస్తాం.

- బహాయి సమాజంలో సమావేశాలను—ప్రార్థనలను చేయడానికీ, అధ్యయనం చేయడానికీ, ప్రత్యేక సందర్భాలను స్మరించుకోవడానికీ, సామాజిక వ్యవహారాలపైనా, సంఘసేవను గురించీ సమాలోచించుకోవడానికీ, కార్యాచరణ ప్రణాళికలను గురించి చర్చించడానికీ – ఇలా అనేక కారణాలతో నిర్వహించడం జరుగుతూ ఉంటుంది. బహాఉల్లా ఇందుకు సంబంధించి ఇలా అభయ ప్రదానాన్ని చేస్తున్నాడు:

  **''నా జీవితవముపై , దివ్యధర్మవముపై యాన! ఏ నివాసవమున భగవన్మిత్రులు ప్రవేశించి, దివ్యప్రభుని సంకీర్తించి, శ్లాఘింపుచుండగ వారి గళరవవము వెలువడునో – అద్దాని చుట్టును నిజవిశ్వాసుల యాత్మలును, అనుగ్రహీత దేవదూతలెల్లరును పరివేష్టింతురు.''[23]**

- మిత్రుల సమావేశాలలో, భగవద్వచనాలను ఆలకించడం, మనస్సులకు ఆహ్లాదాన్నీ కలిగించి, సమైక్యతానుబంధాలను పటిష్ఠపరుస్తుంది. బహాఉల్లా ఉపదేశించినట్లు:

  **''ఏ దేశవమున తావున్ననను, సవమావేశవములయందున సమిష్టిగ సవమకూడి విజ్ఞతాయుతముగ, వాక్చతురతతో ప్రసంగించుటయు, భగవద్వచనములను పఠియించుటయు మిత్రుల కనివార్యవమగునను; ఏలయన, ప్రేవమాగ్నిని రగుల్కొలిపి, దానిని ప్రజ్వలింపజేయునవి భగవద్వచనములే.''[24]**

  అబ్దుల్–బహా ఇలా వ్రాశాడు :

  **''సమావేశముల నేర్పరచి, దివ్యబోధనలను పఠించి, ఆలపించండి; తద్వారా దైవవశమున ఆ దేశవము సత్యజ్యోతితో సుప్రకాశితవై, ఆ భూభాగవము పవిత్రాత్మానుగ్రహవముతో వమనోహర స్వర్గవమువలె రూపొందవచ్చును. ఏలయనగా, సకలవైభవనాథుని శతాబ్దమీయుగవము, వమనుష్యప్రపంచైక్యతా వమధురగీతిక ప్రాక్పశ్చిమవముల శ్రవస్సులను జేరుచున్నది.''[25]**

- బహాయి సమావేశా లన్నింటిలోనూ, పంథొమ్మిదవ రోజును గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. బహాయి క్యాలెండరులో పంథొమ్మిది రోజులతో కూడిన పంథొమ్మిది మాసాలుంటాయి; స్వయంగా బహాఉల్లాయే నిర్దేశించిన ఈ సమావేశం కోసమని, ప్రపంచవ్యాప్త బహాయిలు పంథొమ్మిదిరోజుల కొక పర్యాయం కలుసుకుంటారు:

  **''మాసమున కొక్క పర్యాయము విందును గావించుట, కేవలమది జలసమర్పణమైనను సరియే, నిశ్చయవముగ మీకు విధియింపబడినది; ఏలయన, పరవమాత్ముడు భూస్వర్గ సాధనవములు రెండింటి సాహాయ్యముననను హృదయవములను సమైక్యవము గావింపదలచి యున్నాడు. ''[26]**

- పంథొమ్మిదవ రోజు విందు సమావేశంలో మూడు విభాగాలుంటాయి. మొదటిది : ఆధ్యాత్మిక/భక్తి ప్రధానమైనది; ఇందులో ప్రార్థనలను పఠించడం, పవిత్రలేఖన భాగాలను చదవడం జరుగుతుంది. రెండవది: పరిపాలనా సంబంధమైనది; సమాజ వ్యవహారాలపై సమాలోచనలు ఉంటాయిందులో. ఇక మూడవది: సామాజికం.

- అబ్దుల్–బహా వెలువరించిన ఈ వాక్కులనుండి, పంథొమ్మిదవ రోజు విందులోని ఆధ్యాత్మిక/భక్తి విభాగ ప్రాధాన్యతను కొంతవరకూ తెలుసుకోవచ్చు:

  **''ఓ ప్రాచీనసౌందర్యుని విధేయసేవకులారా! విందును ప్రతి యావృత్తవముననూ, దివ్యపాలనా కాలవముననూ అభివమానించి, ఆదరింపనైనది, భగవత్ప్రియతవముల నిమిత్త మొక భోజనపీఠవము నేర్పరచుట ప్రశంసార్హ కార్యవముగ పరిగణింపనైనది. విశేషించి, ఈ యప్రతివమాన దివ్యపాలనా**

**కాలమున, ఈ మహావదాన్యతాన్విత యుగమునాటి, ఇది మహత్తర మని ప్రకీర్తితమైన యీనాటి స్థితి యిది, ఏలననగా, దైవము నారాధించి, సంకీర్తించుటకై జరుగు సమావేశముల వంటిదిగ, దీనిని పరిగణింపనైనది. ఇక్కడ, పవిత్ర సుభాషితములను, దివ్యగానములను, స్తుతిగీతికలను ఆలపింపనగును; హృదయ మిక ప్రఫుల్లితయై, పారవశ్యము నొందును.''**[27]

- పంధొమ్మిదవ రోజు విందులోని పరిపాలనా విభాగంలో, సమావేశమైన మిత్రులు – ఇరుగు పొరుగు బహాయి సమాజాల కార్యకలాపాల నివేదికలను ఆలకిస్తారు, తమ సమాజంలోని దివ్యధర్మ వ్యవహారాలపైనా, సాంఘిక సంక్షేమానికి తమవంతు సేవలను గురించీ సమాలోచిస్తారు, విశ్వన్యాయమందిర మార్గదర్శకత్వం గురించి బాగా తెలుసుకుంటారు, దివ్యధర్మ వ్యవస్థలకు సూచనలను ఇస్తారు. పంధొమ్మిదవ రోజు విందు సమావేశంలో జరిగే సమాలోచనలు అత్యంత ప్రధానమైనవి, ఎందుకంటే, ప్రతి ఒక్కరూ ఈ విధానం ద్వారానే, ప్రపంచవ్యాప్త బహాయి సామాజిక వ్యవహారాలలో పాల్గొనగలరు.

- ఇక విందుకు సంబంధించిన సామాజిక విభాగానికి సంబంధించినంత వరకూ – ఇది స్నేహ, సమాదరణలకు అవకాశాన్నిచ్చే సమయమిది. ఈ సందర్భంలో సంగీతాన్ని వినిపించవచ్చు, ఉత్తేజభరిత ప్రసంగాలను చేయవచ్చు, బాలబాలికల ప్రదర్శనలు ఉండవచ్చు. క్లుప్తంగా చెప్పాలంటే, విందులోని ఈ విభాగానికి ఔన్నత్యాన్ని చేకూర్చేవీ, హుందాతనాన్నీ, ఆహ్లాదాన్నీ కలిగించేవీ అయిన సాంస్కృతిక ప్రదర్శనలను సైతం నిర్వహించవచ్చు.

- దివ్యధర్మ పరిపాలనాసంవిధాన విశిష్టలక్షణం: పంధొమ్మిదవ రోజు విందు. ఇది – సమాజానికి సంబంధించిన ఆధ్యాత్మిక (భక్తి), పరిపాలన, సామాజిక వ్యవహారాలను సమ్మిళితం చేస్తుంది. ఈ మూడు వ్యవహారాలూ సమానప్రాధాన్యత కలిగినవే; ఎందుకంటే, విందు విజయవంతం కావడమన్నది – ఈ మూడింటినీ తగు స్థాయిలో నిర్వహించగలగడం మీదనే ఆధారపడి ఉంది. 1989 ఆగస్టులో విశ్వన్యాయ మందిరము వారు వ్రాసిన ఒక సందేశంలో ఇలా ఉంది:

**''బహాఉల్లా ప్రపంచ సంవిధానం మానవ సామాజిక రంగాలన్నింటినీ ఆవరిస్తున్నది, జీవితపు టాధ్యాత్మిక, పాలనా, సాంఘిక ప్రక్రియలను సంఘటితం గావిస్తున్నది; నవీన నాగరికతా నిర్మాణం దిశగా మానవవ్యక్తీకరణను వివిధరూపాలలో క్రమబద్ధీకరిస్తున్నది. ఈ అంశాల నన్నింటినీ పంధొమ్మిదవ రోజు విందు సమాజ ప్రాథమికస్థాయినుండే చేపడుతున్నది. గ్రామంలోనూ, పట్టణంలోనూ, నగరంలోనూ నిర్వహింపబడే ఇది – సమస్త బహాజనులూ సభ్యులే అయి ఉన్న ఒక వ్యవస్థ. సమైక్యతను ప్రోత్సహించేందుకూ, ప్రగతి సాధనకూ, ఆహ్లాద పరివ్యాప్తికీ ఇది ఉద్దేశితమైనది.''**[28]

- పంధొమ్మిదవ రోజు విందువంటి కార్యక్రమం త్వరత్వరగా తేల్చివేయవలసిన సందర్భం మాత్రం కాదు. ప్రతి విశ్వాసీ ప్రార్థనాపూర్వకంగా, ధ్యానయుక్తంగా ఈ విందుకు తనను తాను ఆధ్యాత్మికంగా సంసిద్ధం చేసుకోవాలి; విందు సందర్భంలోకూడా – ఆధ్యాత్మిక/భక్తి విభాగంలో పఠనాలలో పాల్గొంటూనో, లేదంటే అలా పఠించబడుతున్న పవిత్రరచనాభాగాలను శ్రద్ధగా వింటూనో, నివేదికలను సమర్పిస్తూనో, మార్గదర్శకత్వాన్ని స్వీకరిస్తూనో, సలహాలను ఇస్తూనో; అతిథేయిగా వ్యవహరిస్తూనో, అతిథి మర్యాదలలో తన వంతుగా పాలుపంచుకుంటూ సహకరిస్తూనో – ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా పాల్గొనాలి. పంధొమ్మిదవ రోజు విందును గురించిన ఇదే లేఖలో విశ్వన్యాయ మందిరం ఇంకా ఇలా తెలియపరచడం జరిగింది:

**''విందుకు సంసిద్ధం కావడంలో – సముచిత పఠనాభాగాలను ఎంపికచేసి, చక్కని పఠితలకు ముందే అప్పగించడమూ, ఆధ్యాత్మిక/భక్తి విభాగ నిర్వహణలో, ఆదరణలో సౌజన్యస్ఫూర్తి వంటి ముఖ్యాంశాలుంటాయి. విందు జరిగేది ఇంట్లో అయినా, ఆరుబయలైనా – పర్యావరణంపట్ల ప్రదర్శితమయ్యే శ్రద్ధ కూడా సంబంధిత అనుభూతిని ప్రభావితం చేస్తుంది. పరిశుభ్రతా, విందు జరిగే స్థలాన్ని ఆచరణాత్మకంగానూ, అలంకరణపూర్వకంగానూ తయారు చేయడమూ— అన్నీ ప్రధానపాత్రను పోషిస్తాయి. సరైన సంసిద్ధతకు సమయపాలనా ప్రామాణికమే.**

**''విందు సాఫల్యత చాలావరకూ వ్యక్తిగత సంసిద్ధత, భాగస్వామ్యాల నాణ్యతలపై ఆధారితమై**

**ఉంటుంది. ప్రియ గురువర్యుడు ఈ క్రింది సూచన నిస్తున్నాడు: 'పంథొమ్మిదవ రోజు విందు సమావేశాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వండి. తద్వారా, ఈ సందర్భములలో భగవత్ప్రియ తములూ, కృపాన్వితుని సేవికలూ తమ వదనములను దివ్యసామ్రాజ్యము దెసకు మరలించి, ప్రార్థనల నాలపింపవచ్చును, భగవత్సాహాయ్యము నాశించి, పరస్పరానంద ముగ్ధులై, స్వచ్ఛతా పవిత్రతలతో, దైవభీతితో స్వార్థమోహములను ప్రతిఘటించి ప్రగతిని సాధింపవచ్చును. ఆ విధముగ, వారు యీ భౌతికప్రపంచ విముక్తులై ఆత్మోద్వేగ మగ్నులగుదురు గాక.' "[29]**

ఎప్పటిలాగే, మీరు పై భావనలను అనేక పర్యాయాలు చదివి, చర్చించండి; తద్వారా, వాటిని అవలీలగా ఎలా వ్యక్తం చెయ్యాలో మీరు తెలుసుకుంటారు. పంథొమ్మిదవరోజు విందు ప్రాధాన్యతను గురించి మరింత అవగాహనను ఏర్పరుచుకోవడంలో, ఈ క్రింది అభ్యాసాలు మీకు ఉపకరిస్తాయి:

1. దివ్యప్రభుని సంకీర్తించడానికీ, శ్లాఘించడానికీ మిత్రులు సమావేశమయ్యే ప్రతి నివాసపు లక్షణం ఏమిటి?

______________________________

______________________________

2. సమావేశాలలో మనం సమకూడినప్పుడు (పాల్గొన్నప్పుడు) ______________గ, ______________తో ప్రసంగించాలనీ; ______________లను పఠించాలనీ, ఎందుకంటే, ______________ని రగుల్కొలిపి, దానిని ______________ చేసేవి భగవద్వచనములేననీ, రెండవ ఉల్లేఖనంలో – బహాఉల్లా మనకు చెబుతున్నాడు.

3. పైన ఉన్న మూడవ ఉల్లేఖనంలో, సమావేశాలను నిర్వహించి,

– మనం జీవించే దేశం ______________________________

– మనం నివసించే భూభాగం ______________________________

దివ్యబోధనలను పఠించి, ఆలపించవలసిందిగా, అబ్దుల్–బహా మనకు సూచిస్తున్నాడు.

4. బహాయి క్యాలెండరులో ఎన్ని నెలలు ఉన్నాయి? ______________

5. నెలకు ఎన్ని రోజులు? ______________

6. నెలకొక్కసారి బహాయిలు నిర్వహించుకునే సమావేశం ఏమిటి? ______________

7. పంథొమ్మిదవ రోజు విందులోని మూడు విభాగాలు ఏవి? ______________

______________________________

______________________________

8. పంథొమ్మిదవ రోజు విందులోని విభాగాలను ఏ క్రమంలోనైనా నిర్వహించడం జరుగుతుందా? ______________

9. విందులోని ఆధ్యాత్మిక/భక్తి విభాగ ప్రాధాన్యత ఏమిటి? ______________

______________________________

______________________________

______________________________

______________________________

10. విందులోని పరిపాలనా విభాగ ప్రాధాన్యత ఏమిటి? ________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

11. విందులోని సామాజిక విభాగ ప్రాధాన్యత ఏమిటి? ________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

____________________________________________________________________

12. ఈ క్రింది వాటిలో ఏవి, విందుకు సంబంధించిన పరిపాలనా విభాగంలో చర్చకు రాదగినవి?

_______ సామాజిక పథకాల ఆర్థికావసరాలు

_______ జాతీయ ఫుట్‌బాల్ టీమ్ సాధించిన స్కోర్

_______ ఇద్దరు సమాజసభ్యుల మధ్యన నెలకొన్న విభేదాన్ని పరిష్కరించడం

_______ సమాజంలోని బహాయి బాలల తరగతుల ప్రగతి

_______ సమాజసభ్యులొకరు ఆ వారం మొదట్లో అధ్యయనం చేస్తూ ఉండిన ఒక దివ్యలేఖన భాగానికి అర్థం

_______ సమాజంలోని కిశోరప్రాయుల కార్యక్రమంలో తొణికిసలాడుతున్న చైతన్యం

_______ స్థానికంగా యువజనులకు లభ్యమౌతున్న ఉద్యోగావకాశాలు

_______ సేవాపథకాలు సంక్లిష్టంగా ఉన్న యువజనబృందాలకు సమాజం అందించగల తోడ్పాటు.

_______ శిక్షణాసంస్థానం ఏర్పాటుచేసిన విద్యాకార్యక్రమాలలో పాల్గొంటున్న బాలల, యువజనుల తల్లిదండ్రులను వెళ్లి కలుసుకోవడం

_______ సమాజపు టాధ్యాత్మిక స్వభావాన్ని పటిష్ట పరచడం

_______ టి. వి. లో ప్రసారిత మౌతున్న షోల (కార్యక్రమాల) వివరాలు.

_______ సమాజపు టాధ్యాత్మిక స్వభావాన్ని పటిష్ట పరచడం

_______ అధ్యయన కేంద్రాలలో ఆహ్లాదపూరిత, క్రమశిక్షణాయుత వాతావరణాన్ని ప్రోత్సహించడం గురించి ఏర్పరుచుకోబడుతున్న అవగాహనలు.

_______ రానున్న పవిత్రదినాన్ని జరుపుకోవలసిన తీరు.

_______ రానున్న పవిత్రదినాన్ని జరుపుకోవలసిన తీరు.

_______ సమాజనిర్మాణ ప్రక్రియ మూలంగా మొదలయ్యే సామాజిక కార్యక్రమ యత్నాలు.

13. ఈ ప్రశ్నను మీ బృందంలో చర్చించండి: విందు కార్యక్రమపు మూడు విభాగాల నిర్వహణలోనూ సమతులనానికి ఎందుకంత?

14. ఇప్పుడు ఈ రెండు ప్రశ్నలనూ మీ బృందంలో చర్చించండి:

అ. విందుకు మీరే అతిథేయిగా వ్యవహరిస్తున్నట్లైతే, ఎలా సన్నద్ధమౌతారు?

ఆ. విందులో మీరు కేవలం పాల్గొంటున్నట్లైతే, అందుకు ఎలా సన్నద్ధమౌతారు?

## 13వ విభాగము

దివ్యధర్మాన్ని గురించి జరిగే సంభాషణలలో తరచుగా తలెత్తే రెండవ ప్రశ్న: బహాయి సమాజం తన ఆర్థికావసరాలను ఎలా తీర్చుకుంటుందన్నది. అటువంటి ప్రశ్నలకు స్పందించే విషయంలో మీకు ఉపకరించే కొన్ని అంశాలు ఇక్కడున్నాయి:

- బహాయి సమాజం తన భౌతికావసరాల నిమిత్తం ఉపయోగించే సాధనం: బహాయి నిధి. దీనిని, దివ్యధర్మవ్యవస్థలు – స్థానిక, జాతీయ, ఖండాంతర, అంతర్జాతీయ—ఇలా వివిధస్థాయిలలో నిర్వహిస్తూ ఉంటాయి. తమ దివ్యధర్మాన్ని ప్రచురపరుచుకునేందుకై తాము చేసే ప్రయత్నాలకు అయ్యే వ్యయాలను తామే భరించుకు తీరాలని బహాయిలు విశ్వసిస్తారు; కనుకనే, దివ్యధర్మనిధికి విరాళాలు కేవలం (బహాయి) సమాజసభ్యుల నుండి మాత్రమే స్వీకరించడం జరుగుతూ ఉంటుంది.

- నిధికి విరాళాన్ని ఇవ్వడమన్నది స్వచ్ఛందంగా చేయవలసిన పని. కేవలం వ్యక్తికీ, దివ్యధర్మ వ్యవస్థలకూ మధ్యన ఉండవలసిన అంశం కావడం వల్ల, దీనిని గోప్యంగా ఉంచుతారు; విరాళదాతల పేర్లనైనా, విరాళంగా ఇచ్చిన మొత్తాలనైనా సరే – ప్రకటించడం కూడా జరగదు. విరాళాలను ఇవ్వవలసిందని సమాజసభ్యులపై ఎటువంటి వత్తిడినీ తీసుకురావడం జరగదు. వ్యవస్థలు – సమాజానికి సాధారణ విజ్ఞప్తులను చేస్తాయి, నిధి ప్రాముఖ్యతను గుర్తు చేస్తాయి, దాని అవసరాలను తెలియచేస్తాయి. ఒక్కోసారి సమాజమే కొంత విరాళాన్ని సమర్పించాలన్న లక్ష్యాన్ని తనకు నిర్దేశించుకుంటుంది. అయితే, వ్యక్తుల విరాళాలను నిర్ణయించడమూ జరగదు, అలాగే డబ్బుకోసం అడగడమూ ఉండదు. ఇందులో అంతర్లీనమై ఉన్న నియమాలకు సంబంధించి తనకు కలిగిన అవగాహన మేరకు, తానెంత విరాళాన్ని ఇవ్వాలో నిర్ణయించుకునే అంశాన్ని వ్యక్తికే విడిచిపెట్టడం జరిగింది.

- మనం నిర్మించ యత్నిస్తున్న నాగరికత భౌతికంగానూ, ఆధ్యాత్మికంగానూ కూడా సౌభాగ్యవంతమై ఉంటుంది. కొన్ని నిబంధనలను నెరవేర్చడం జరిగితే – సంపద ఆమోదయోగ్యమే. మనం దానిని (అంటే సంపదను) నిజాయితీగా సంపాదించాలి. మానవ కళ్యాణానికి దానిని వ్యయం చేయాలి. సమాజమంతా సమున్నత స్థాయికి చేరుకోవాలి. అధికసంఖ్యాకులు కనీస జీవితావసరాల కోసం అల్లాడుతూ ఉండగా, అతి కొద్దిమంది మాత్రం అమితసంపన్నులై పోవడం ఆమోదనీయం కాదు. బహాఉల్లా ఇలా అంటున్నాడు:

  **''సకలలోకాధీశుడగు ఆ దేవదేవుని ప్రేమకై, తమ వృత్తి మూలమున జీవనభృతి నార్జించి, తమకై, తమ వారి నిమిత్తమై వెచ్చించువారు మానవులయం దుత్తములు.''[30]**

  **'' . . . మీకును, ఇతరులకును ప్రయోజనకరములగు శ్రేష్ఠ, అద్భుతఫలముల నిండు. ఓ అవగాహనా శక్తిగల మనుష్యులారా! అవ్విధముగ వృత్తియందునను, కళలయందునను నియతులగుట ప్రతి యొక్కరి విధి, ఏలయన సంపద్రహస్యము లందే దాగియున్నవి.''[31]**

  అబ్దుల్–బహా ఇలా చెబుతున్నాడు:

  **''యావత్ప్రజానీకమూ సంపన్నమైతే, సంపద ఎంతైనా శ్లాఘనీయమే. అయితే, ఏ కొందరో అపార సంపదలను పొంది ఉండి, తక్కినవారు పేదవడి నట్లైతే, ఆ సంపదతో ఫలమైనా, ప్రయోజనమైనా చేకూరదు; అప్పుడది కేవలం తన స్వామికి భారం మాత్రమే.''[32]**

- అన్యాయమూ, దైన్యమూ లేని సమాజాన్ని నిర్మించడానికి గాను, మనమందరమూ ఉదారులమూ, దానశీలురమూ కావాలి. ఒకవేళ మన ఆర్థికవనరులు స్వల్పమైనవే అయినా, వాటిలోనుండే ఎంతో కొంతవంతును మానవజాతి ప్రగతికి విరాళంగా ఇవ్వాలి, ఎందుకంటే, కేవలం ప్రదానంతోనే నిజమైన సౌభాగ్యాన్ని సాధించగలం. ఔదార్యం – మానవలక్షణం; దానికీ మన భౌతికస్థితిగతులకూ సంబంధమేమీ లేదు. నిగూఢ ప్రవచనములలో బహాఉల్లా వాక్కులివి:

  **''ప్రదానము చేయుట, ఔదార్యము వహించుట యనునవి నా విశేష గుణ స్వభావములు; నా సద్గుణాలంకృతుడు ధన్యుడు.''[33]**

- మనం ఆర్జించుకునే ఏ సంపదైనా సర్వోదారుడైన భగవంతుడిదేనని మనం గుర్తుంచుకోవాలి. ఆయన మన అస్తిత్వానికి సాధనాలను సమకూరుస్తాడు; మనం పురోగమించేందుకు అవకాశా న్నిస్తాడాయన. మనం నిధికి విరాళా న్నిస్తున్నామంటే, ఆయన మనకు ప్రసాదించినదానిలో కొంత భాగాన్ని ఆయన దివ్యధర్మం కోసం వెచ్చిస్తున్నామన్న మాట. కనుక, నిధికి విరాళాల నివ్వడమంటే, అది కేవలం ఔదార్యం (దాతృత్వం) కాదు; అదొక ఆధ్యాత్మిక వరం, వైయక్తిక బృహత్కర్తవ్యం. ధర్మసంరక్షకుడు మనకిలా సూచిస్తున్నాడు:

**"మనం – తనకున్న దాన్నంతటినీ ఖాళీచేసుకుంటూ, తిరిగి అదృశ్య మూలం నుండి నిరంతరమూ తనను తాను నింపుకుంటూ ఉండే జలయంత్రంలా లేక నీటిచెలమ (ఊట)లా ఉండాలి. పేదవారమై పోతామనే భయాన్ని విడనాడి సర్వసంపదలకు ఆలవాలమైన భగవంతుని కృప మీద నమ్మికనుంచి, మన సాటివారి క్షేమానికై మనం దానం చేస్తూ ఉండాలి. ఆదర్శజీవన రహస్యమిదే. . ."[34]**

ఇక్కడున్న భావనలలో కొన్నింటిని మరింత లోతుగా అధ్యయనం చేసే అవకాశం, ఈ శ్రేణిలోనే భౌతిక వనరులను గురించి చర్చించే మరో శిక్షణాక్రమంలో మీకు లభ్యమౌతుంది. ఇప్పటికైతే, ఎప్పటి మాదిరిగానే – పై విషయాన్ని అంశాలవారీగా చర్చించుకుని, దిగువన ఉన్న అభ్యాసాలను చేయవలసిందనీ, తద్వారా – మీరు ఆయా భావాలను సహజంగా, అవలీలగా వ్యక్తం చేయడాన్ని నేర్చుకోగలరని, మీకు సూచించడమైనది.

1. ఉల్లేఖనాల ఆధారంగా, క్రింది వాక్యాలను పూర్తిచేయండి:

అ. మనం మన వృత్తి మూలంగా ______________ ని ఆర్జించి ______________________ వెచ్చించాలని బహాఉల్లా మనకు చెబుతున్నాడు.

ఆ. మనం __________, ______________ ఫలాలను ఇవ్వాలి, తద్వారా మనకూ, ఇతరులకూ ప్రయోజనం చేకూరుతుంది.

ఇ. మనలోని ప్రతి ఒక్కరమూ ______________ లోనూ, ______________ లలోనూ నియతులం కావాలి, ఎందుకంటే, ____________________ అందులోనే దాగి ఉన్నాయి.

ఈ. యావత్ప్రజానీకమూ ________________ఐతే, ________________ ఎంతైనా శ్లాఘనీయమే నని, అబ్దుల్–బహా వివరిస్తున్నాడు.

ఉ. ఏ ____________ అపార సంపదలను ______________, ______________వారు పేదవడినట్లైతే, ఆ ______________తో______________, ______________ చేకూరదు; అప్పుడది కేవలం తన __________కి ______________మాత్రమే.

ఊ. "______________చేయుట, ______________ వహించుట యనునవి నా విశేషగుణ స్వభావములు; నా ____________________ ధన్యుడు," అని చెబుతున్నాడు బహాఉల్లా.

ఋ. ధర్మసంరక్షకుడు కూడా, తనకున్న దాన్నంతటినీ ఖాళీచేసుకుంటూ, తిరిగి అదృశ్యమూలం నుండి నిరంతరమూ __________ __________ ఉండే ____________________లా లేక ____________________లా ఉండాలని ప్రోత్సహిస్తున్నాడు.

ౠ. ____________________ భయాన్ని విడనాడి సర్వసంపదలకు ఆలవాలమైన ______________ మీద నమ్మికనుంచి, మన సాటివారి ______________ మనం______________ఉండాలి. ఆదర్శజీవన రహస్యమిదే

2. పై వివరణలోని భావాలను ఒక క్రమంలో వ్రాయండి:

2. ''నిధి సమర్పణ – ఆధ్యాత్మిక పరమైన అభివృద్ధికి మూలం'' అనే అంశంపై మీ అధ్యాపకుని సహాయంతో ఒక చిన్న ప్రసంగాన్ని తయారు చేయండి.

## 14వ విభాగము

ఒక గ్రామంలోనో, సామీప్యప్రాంతంలోనో చోటుచేసుకునేలాంటి చర్చలను గురించిన అవగాహనను ఏర్పరచుకునేందుకై, అలెహాంద్రా అనే ఒక యువ విశ్వవిద్యాలయ విద్యార్థిని చేసిన ప్రయత్నాలను గమనిస్తూ వచ్చాం. అనేక వారాలపాటు, అనేక పర్యాయాలు సాంచీజ్ దంపతులను సందర్శిస్తూ, వారితో అనేక విషయాలపై చర్చించిందామె; దివ్యధర్మం గురించి తమ పరిజ్ఞానాన్ని దృఢీకరించుకోవడంలో వారికి అవి తోడ్పడతాయనీ, తాము ఆదరించిన బోధనల పట్ల వారి నిబద్ధతను పటిష్టపరుస్తాయనీ ఆశిస్తున్నదామె. చివరికి, సాంచీజ్ దంపతుల మనుమరాలు బియాట్రిస్ రంగప్రవేశం – తమ సమాజాన్ని తామెలా సేవించాలో తెలుసుకునేందుకు ఉత్సాహంతో ఉన్న ఇద్దరు యువతుల మధ్యన జరిగిన మరోవిధమైన చర్చను అధ్యయనం చేసేందుకు మనకు వీలును కల్పించింది. ఆ కథనంలో ముందుకు సాగుతూ, సంబంధిత అభ్యాసాలను చేస్తూ – ఇక్కడ మనం ప్రాధాన్యతనిస్తున్న చర్చలను స్థిరంగా కొనసాగించడానికి గాను, సంబంధిత అంశాలను గురించిన పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ పోవడంతో పాటు, కొన్ని ఆధ్యాత్మిక లక్షణాలూ, వైఖరులూ, నైపుణ్యాలూ అవసరమని గమనించాం.

ఇందులోనూ, తరువాయి విభాగంలోనూ మనం మరో రకమైన అంశాలను—అంటే, శిక్షణాసంస్థానం ప్రోత్సహించే విద్యా/శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనే యువజనుల కుటుంబాలను సందర్శించే సమయంలో సాధారణంగా చేపట్టబడేవాటిని—అధ్యయనం చేస్తాం. ఇంతకుముందే సూచించినట్లు, బాలలకోసం తరగతులను నిర్వహించడం, ప్రయోక్తగా కిశోరప్రాయులబృందానికి పథనిర్దేశం చేయడాలు 3వ పుస్తకంలోనూ, 5వ పుస్తకంలోనూ ప్రస్తావనకు వచ్చే సేవాకార్యక్రమాలు. అవి మీకు సుపరిచితాలా, కావా అన్నది: వాటిల్లో మీ చిన్నతనంలో స్వయంగా మీరే పాల్గొని ఉండడం మీద ఆధారపడి ఉంటుంది.

ముందుగా, కిశోరప్రాయుల కుటుంబాలతో జరిగే ఒక సమావేశానికి సాధారణ ప్రాతిపదికగా నిలిచే ప్రధానాంశాన్ని పరిశీలిద్దాం. మనం మన కథనాన్ని వదిలి ఇవతలకు వచ్చిన తరువాత, కొంతకాలం గడిచిందనీ, బియాట్రిస్ ఇప్పుడు 2వ పుస్తకాన్ని అధ్యయనం చేస్తున్నదనీ అనుకుందాం. తన తోడ్పాటుతో ఒక బృందాన్ని ఆరంభించబోతున్న కొందరు యువజనుల కుటుంబాలను సందర్శించేటప్పుడు తనకు తోడుగా రావడం వీలౌతుందా అని – అలెహాంద్రా, తన స్నేహితురాలిని అడిగి తెలుసుకుంటుంది. తనూ ఉత్సాహంగా ఒప్పుకుంటుంది.

తను ఊహిస్తున్నదేమిటో బియాట్రిస్‌కు వివరిస్తుంది అలెహాంద్రా. "మనం ప్రతి సందర్శననూ – (ఆ ఇంటి) వారి అబ్బాయి/అమ్మాయి పాల్గొనేందుకు ఆసక్తిని చూపిన కార్యక్రమాన్ని – అది, సామీప్యప్రాంతంలో కొనసాగుతున్న సమాజనిర్మాణ ప్రక్రియలో భాగమని చెబుతూ – తల్లిదండ్రులకు పరిచయం చేయడంతో మొదలుపెడతాం. తరువాత, కార్యక్రమానికి మూలాధారమైన భావాలలో కొన్నింటిని వారితో కలిసి సమీక్షిస్తాం. మనం చేయబోయే ఎన్నెన్నో సందర్శనలలో ఇది మొదటి దౌతుంది. కాలక్రమేణా మన చర్చ ముందుకు సాగే కొద్దీ, ఆ కుటుంబసభ్యులు బృందానికి వివిధ రీతుల్లో క్రియాశీలకంగా సహకరించడమే కాకుండా, సమాజంలోని యువజనుల ఆధ్యాత్మిక సశక్తీకరణకు ప్రోత్సాహకులూ అవుతారని మన ఆశ," అంటుంది తను.

అలెహాంద్రా, బియాట్రిస్‌లు ఒక్కొక్క కుటుంబంతోనూ తాము ప్రస్తావించవలసిన కొన్ని అంశాలపై చర్చను కొనసాగిస్తారు. తాము ముఖ్యమైనవని భావిస్తున్న భావాలన్నింటినీ వ్రాసుకోవాలని వారు నిర్ణయించుకుంటారు; మొదటి సందర్శనా సమయంలో తాము కొన్నింటిని మాత్రమే ప్రస్తావించగలమనీ, తక్కినవాటిని తదుపరి చర్చలలోనే చూసుకోవలసి ఉంటుందనీ వారికి తెలుసు. కిశోరప్రాయుల శక్తిసామర్థ్యాలను గురించి వారు పట్టికాబద్ధం చేసుకున్న అంశాలివి:

- మనిషిజీవితంలో 12, 15 సంవత్సరాలకు మధ్యవయస్సు అత్యంత ప్రధానమైన తరుణం—బాల్యం నుండి కౌమారప్రాయానికి పరివర్తన చెందే దశ ఇది.

- ఈ వయోపరిమితికి చెందిన యువతను మనం సాధారణంగా "కిశోరప్రాయు,"లని పేర్కొంటూ ఉంటాం. వారు ఇక పిల్లలు (బాలలు) కారు, అలా అని పూర్తిస్థాయి యౌవనాన్ని ఇంకా అందుకున్నవారూ కారు.

- దురదృష్టవశాత్తూ, కిశోరప్రాయులు దురుసుగా, ధిక్కారవైఖరితో, స్వాభిమానంతో, నిరంతర సంక్షోభాసక్తులై ఉంటారన్న అపోహ ఒకటి విస్తృతప్రచారంలో ఉన్నది. అయితే, మనం మాత్రం వారిని భిన్నకోణంలో చూస్తాం. జీవితంలోని ఈ స్వల్పకాలంలో మనమందరమూ భౌతికంగానూ, భావోద్వేగాలపరంగానూ, మానసికంగానూ కూడా తీవ్రమైన మార్పులకు లోనౌతామన్నది నిజం. పర్యవసానంగా కొంత తిరుగుబాటు ధోరణిని ప్రదర్శిస్తామన్నదీ నిజమే. కాని, వాస్తవానికి మహాశక్తి సమన్వితమూ, మహదవకాశపూరితమూ అయిన వయస్సిది.

- కొంతకాలం క్రితం వరకూ మనమూ కిశోరప్రాయులమే; ఈ మార్పులకు ఎలా ప్రభావితులమైనామో మనకూ గుర్తుంది. మనం కొన్ని సందర్భాలలో స్థైర్యంతో వ్యవహరించాం, మరి కొన్నింటిలో బెరుకుగా ఉండిపోయాం. కొన్ని సందర్భాలలో ఎంతో కలుపుగోలుగా ఉన్నాం, కొన్నింటిలో ఎంతో జంకుతనంతో ఉన్నాం. అవతలివాళ్లు మనలను ప్రత్యేకదృష్టితో చూస్తారన్న భావంతో, మనలను ఒంటరిగా వదిలివేయమన్న కోరికను తరచూ వ్యక్తం చేసేవాళ్లం. ఏ ఏ విషయాలలో మనం ప్రతిభావంతులమో, మన ప్రజ్ఞాప్రావీణ్యత లేమిటో అవగతం చేసుకోవాలని మనకుండేది. అలాగే, ఇతరులు మనలను ఎలా చూస్తున్నారో, మన భావాలను గురించి ఏమనుకుంటారోనన్న చింతా ఉండేది.

- ముఖ్యంగా గ్రహించవలసినది: ఇటువంటి ప్రవర్తన కేవలం తాత్కాలికమేనని. కొన్ని మానసికశక్తులు త్వరితగతిన అభివృద్ధి చెందేది మానవజీవితంలోని ఈ దశలోనే. అస్తిత్వానికి సంబంధించిన మౌలిక ప్రశ్నలకు, మనం జవాబులను అన్వేషించనారంభిస్తాం. మన చుట్టూ జరుగుతున్నదానిని విశ్లేషిస్తాం, మనకు బోధించబడిన దానిని ప్రశ్నిస్తాం. ఇక మనం పెద్దలు చెప్పిన దానిని, ఒకప్పటిలాగా ఇష్టపూర్వకంగా, అప్రయత్నంగానే అనుసరించే వాళ్లం కాదు – ముఖ్యంగా వారి మాటలకూ చేతలకూ మధ్యన వైరుధ్యాలు మనకు కనిపించినప్పుడు.

- తమనుండి ఉత్పన్నమౌతున్న శక్తులను ఫలప్రదంగా వినియోగించుకోవడంలో యువతకు సహకారాన్ని అందించాలంటే, వారిని పిల్లలుగా పరిగణిస్తూ వ్యవహరించడాన్ని మానడం అత్యవసరం. అబ్దుల్–బహా ఈ దశను ఎలా వర్ణించాడో గమనించండి:

**''కొంతకాలం తర్వాత - అతను తన పూర్వపరిస్థితులపైనా, అక్కరలపై నా తన స్థాయిలో ఎదుగుదలకు అనువర్తితాలయ్యే నవీనావశ్యకతలు ఆధిక్యతను సాధించే యౌవనదశలోకి ప్రవేశిస్తాడు. అతని పరిశీలనా కౌశలాలు విస్తృతినొంది, దృఢత్వాన్ని సంతరించుకుంటాయి; అతని మేధోసామర్థ్యాలు సుశిక్షితాలు, సచేతనాలూ అవుతాయి; బాల్యపు హద్దులూ, వాతావరణమూ ఇక ఆతని శక్తిసామర్థ్యములనూ, కార్యసాధనలను నియంత్రించవు.''[35]**

- దివ్యధర్మపు సర్వోన్నత పాలనావ్యవస్థ అయిన విశ్వన్యాయ మందిరం, కిశోరప్రాయులతో కలిసి పనిచేయడానికి సంబంధించి మనం అవలంబించిన విధానాన్ని గురించి ఇలా అంటున్నది:

**''ప్రపంచపు తీరుతెన్నులు ఈ వయోవర్గాన్ని అత్యంత తీవ్ర శారీరక, మానసిక పరిణామాల అలజడులలో కృంగిన నిర్లిప్త, స్వయంనాశక, సమస్యాత్మక వర్గంగా పరిగణిస్తుండగా, బహాయి సమాజం—తాను ఉపయోగించే భాషలోనూ, తాను అవలంబించే విధానాలలోనూ—కిశోరప్రాయులలో స్వార్థరాహిత్యాన్ని, ధర్మాభినివేశాన్ని, విశ్వం గురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాసను, మెరుగైన ప్రపంచ నిర్మాణానికి తోడ్పడాలన్న ఆకాంక్షను గమనిస్తూ దృఢసంకల్పంతో, వ్యతిరేకదిశలో సాగిపోతున్నది.''[36]**

అలెహాంద్రా, బియాట్రస్‌లు ఆ తరువాత తమ దృష్టిని ఆధ్యాత్మిక సశక్తీకరణ కార్యక్రమం మీదికే సారించి, దాని లక్షణాలను కొన్నింటిని గుర్తించేందుకు ప్రయత్నిస్తారు:

- 12, 15 సంవత్సరాలకు మధ్య వయస్సున్నవా రొక మిత్రబృందంతో కలిసి ఉంటారు, దానితో వారు తమ ఆలోచనలను పంచుకుంటారు, పథకాలపై పనిచేస్తారు, క్రీడలు మొ. వాటిలో పాల్గొంటారు. ఈ కారణంతోనే, ''కిశోరప్రాయ బృంద,'' మనే భావన ప్రధానకేంద్రంగా, కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ప్రతి బృందానికీ, చాలా సందర్భాలలో, వారికన్నా కాస్తంత పెద్దవాడైన ఒక ప్రయోక్త, బృంద సభ్యులు తమ సామర్థ్యాలను పెంపొందించుకునే క్రమంలో - వారికొక నిజమైన మిత్రునిగా సహకరిస్తూ దిశానిర్దేశం చేస్తూ ఉంటాడు.

- బృందాలు క్రమం తప్పకుండా సమావేశ మౌతూ ఉంటాయి. కిశోరప్రాయులు తమ సమావేశాలలో ఆయా భావనలను అధ్యయనం చేసి, ఆక్షేపణకో, అపహాస్యానికో గురౌతామన్న భయం లేకుండా భావాలను వ్యక్తపరచడాన్ని నేర్చుకుంటారు. ఆలకించేలా, మాట్లాడేలా, సమీక్షించేలా, విశ్లేషించేలా, నిర్ణయాలను తీసుకునేలా, వాటి ప్రకారం వ్యవహరించేలా వారిని ప్రోత్సహించడం జరుగుతుంది.

- కిశోరప్రాయులు ఆలోచించే, ప్రవర్తించే తీరును ప్రతికూల శక్తులెన్నో ప్రభావితం చేస్తున్న కాలంలో మనం జీవిస్తున్నాం. ఈ శక్తులతో పోరాడే విషయంలో—అంటే, విస్తృత సమాజపు నైతికపతనం నుండి తమనుతాము రక్షించుకోవడమే కాక, ప్రపంచశ్రేయస్సుకు కృషిచేయడంలో కూడా—ప్రయోక్తలు వారికి సహాయపడతారు.

- కార్యక్రమం మానవుడిలోని సహజ శక్తులను - కౌమారప్రాయపు తొలినాళ్లలో మహత్తరస్థాయిలో అభివ్యక్తం కానారంభించే శక్తులను - పెంపొందించ యత్నిస్తుంది. విశేష ప్రాధాన్యత గలవి: ఆలోచనా, అభివ్యక్తీకరణా శక్తులు. ప్రపంచం గురించిన లోతైన భావాలను అభివ్యక్తం చేయడానికీ, అది ఎలా మారాలని తాము ఆశిస్తున్నారో స్పష్టీకరించేందుకూ అవసరమైన భాషను యువత అభివృద్ధి చేసుకోవాలి.

- సునిశ్చిత జీవితానికి సర్వప్రధానమైన అంశాల భావాన్నిసమీక్షించడానికి కిశోరప్రాయులు ఉత్సుకతతో ఉన్నారు. ఆనందం, ఆశాభావం, ఔన్నత్యం లాంటివి కొన్ని ఉదాహరణలు. దురదృష్టవశాత్తూ, ప్రజలు ఈ భావనలను గురించి పై పై మాటలకు పరిమితమవడానికే మొగ్గుచూపుతూ ఉంటారు. అటువంటి భావనలను గురించి లోతైన అవగాహనను ఏర్పరచు కోవడమూ, నిత్యజీవితంలో వాటినెలా అభివ్యక్తం చేయవచ్చునో గుర్తించడమూ అన్నవి - యువజనుల మనస్సులకు బలమైన నైతికతత్వాన్ని కలిగించడంలోనూ, సమాజంలోని ప్రతికూలశక్తులను తట్టుకొని నిలవడంలోనూ తోడ్పడగలవు.

- భావనలసులను అవగతం చేసుకోవడం, మేధస్సు వృద్ధి చెందడానికి అత్యవసరం. కిశోరప్రాయులు పాఠశాలలో ఒక్కోసారి ఇబ్బందిని ఎదుర్కొంటూ ఉంటారు; కారణం – మూలభావాలను గ్రహించేందుకు అవసరమైన సహాయాన్ని అందుకోకుండానే వివిధ విషయాలను గురించీ వారెంతో సమాచారాన్ని తెలుసుకోవలసిన అగత్యం ఏర్పడుతుంది. నైతిక, గణిత, వైజ్ఞానిక మొ. భావాలను గురించి లోతుగా ఆలోచించేలా కార్యక్రమం, వారికి ప్రేరణనిస్తుంది; పాఠశాలలో వారి ప్రవర్తనాసరళిని ఇది నిర్ద్వంద్వంగా మెరుగు పరుస్తుంది.

- విషయాలను పసిగట్టాలనే ప్రబల వాంఛ కిశోరప్రాయులకు ఉంటుంది. వారు తమ చుట్టూ జరుగుతున్న దానికి కారణాలను అవగతం చేసుకోవాలనుకుంటారు. (ఇందులో) సఫలీకృతులు కావాలంటే, వారు తమ భౌతికనేత్రాలతోనే కాక మనోదృష్టితో కూడా చూడగలగాలి. ఇక, కార్యక్రమ ప్రధానలక్ష్యాలలో ఒకటి: ఆధ్యాత్మికావగాహన: ఆధ్యాత్మిక శక్తులను గ్రహించే, ఎదురైన పరిస్థితులలో ఆధ్యాత్మిక సూత్రాలను గుర్తించే సామర్ధ్యం – విస్తరణ.

- అనేక అధ్యయనపాఠ్యాల తోడ్పాటుతో, కార్యక్రమం—నైతిక విలువల, ఆధ్యాత్మిక దృక్పథం, అభివ్యక్తీకరణ శక్తుల అభివృద్ధి వంటి తన వివిధ లక్ష్యాలనూ సాధిస్తుంది. పాఠ్యాలలో ప్రపంచంలోని వివిధప్రాంతాల యువజనులను గురించిన కథనా లుంటాయి. కిశోరప్రాయులు ఈ పాఠ్యాలను కలిసికట్టుగా అధ్యయనం చేయడంతో పాటుగా క్రీడలలో రాణిస్తారు; కళలనూ, చేతిపనులనూ నేర్చుకుంటారు.

- బృందాలు: ప్రయోక్తల సహకారంతో – కార్యక్రమ ప్రధానాంశమైన పలు సేవాపథకాల పరంపరను రూపొందించి, నిర్వహిస్తాయి. ఈ పథకాల ద్వారా, కిశోరప్రాయులు సమాజం గురించీ, దాని అవసరాలను గురించీ ఆలోచించడాన్నీ, సమాలోచించడాన్నీ, తమలోతామూ, సమాజంలోని సాటివారితోనూ సంయుక్తంగా కలిసి పనిచేయడాన్నీ నేర్చుకుంటారు.

- పాఠ్యాలలో ప్రస్తావితమయ్యే అంశాలు అనేక రకాలు; ప్రతిదీ కిశోరప్రాయుల ఆధ్యాత్మిక సశక్తీకరణకు అత్యవసరమైన ఒక ప్రధానాంశం మీద కేంద్రీకృతమౌతుంది. ఉదాహరణకు, మొదటి పాఠ్యంలోని ప్రధానాంశం''అనుగ్రహం''—ఉన్నతలక్ష్యాలను సాధించేందుకు మనం చేసే యత్నాలకు భగవంతుడు అనుగ్రహాన్ని ప్రసాదిస్తాడని చెబుతుందది. మరొకటి ''ఆశ'' ను గురించి—అత్యంత కష్టకాలంలో కూడా, ఆశావాదంతో మనం భవిష్యత్తు వంకకు దృష్టిని సారించాలంటుంది. మరొకటి ''ఔన్నత్యం'' గురించి విశ్లేషిస్తుంది. ''ఆనందం'' మరో కథాంశం కాగా, ''వాక్శక్తి '' వేరొక దాని సమీక్షాంశం. గణితశాస్త్ర విషయాలను చర్చించే పాఠ్యాలలో ఒకటి – సక్రమ మేధస్సుకు ఉండే అలవాట్లను శోధిస్తుంది. విజ్ఞానశాస్త్ర రంగానికి సంబంధించి మన—భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక—ఆరోగ్యం గురించి శ్రద్ధను తీసుకోవడంమీదికి దృష్టిని మరలించే పాఠ్యం ఒకటుంది. ఇంకా, ఇటువంటివి, ఈ మూడేళ్లలోనూ కిశోరప్రాయులు అధ్యయనం చేసే పాఠ్యాలు దాదాపుగా పన్నెండుకు పైనే ఉన్నాయి.

ఒక వేళ తల్లిదండ్రులు చూడదలిస్తే చూపించడానికని ఒకటి రెండు పాఠ్యాలను వెంట తీసుకువెళ్లడానికి అలెహాంద్రా, బియాట్రస్‌లు ప్రణాళికను వేసుకుంటారు. పాఠ్యాలతో మంచి పరిచయం ఏర్పడి ఉండని పక్షంలో, మీరు కొంత సమయాన్ని తీసుకుని వీలున్నన్ని ఎక్కువ కథలను చదవడం మీకు ఉపకరిస్తుంది—సమాజంలో చోటుచేసుకునే విభిన్న చర్చలను మీరు మరింత బాగా అనుసరించ గలిగేలా చేస్తుందిది. ఈ లోపుగా మీరు, పైన ప్రస్తావించబడిన భావాలను – వీటిని 5వ పుస్తకంలో మరింత లోతుగా విశ్లేషించడం జరిగింది – మీ బృందంలోని తక్కిన సభ్యులతో కలిసి చర్చించవలసిందిగా ప్రోత్సహించడమైనది. ఆ పుస్తకాన్ని అధ్యయనం చేసిన తరువాత ఏ కిశోరబృందానికైనా మీరు ప్రయోక్తగా వ్యవహరించాలని నిర్ణయించుకుంటే, దాని సభ్యుల కుటుంబాలను మీరు ఒక పద్ధతిప్రకారం సందర్శిస్తారు, వారితో కలిసి వీటినీ, ఇలాంటివే మరెన్నో భావనలను సైతం అధ్యయనం చేస్తారు. అయినా, ఇప్పుడు కూడా, బియాట్రస్ లాగే మీరూ – మీ సమాజానికి చెందిన కిశోరప్రాయుల కుటుంబాలను అనుభవజ్ఞులెవరైనా సందర్శిస్తూ ఉంటే, వారికి తోడుగా వెళ్లవచ్చు.

## 15 వ విభాగము

మరునాడు అలెహాంద్రా, బియాట్రస్‌లు సామీప్యప్రాంతంలో ఏర్పడుతున్న నూతన బృందంలో చేరబోతున్న ముగ్గురు కిశోరప్రాయుల నివాసాలను సందర్శిస్తారు. ఆధ్యాత్మిక సశక్తీకరణ కార్యక్రమం గురించిన చర్చలో పాల్గొన తల్లిదండ్రులు ప్రదర్శించిన ఉత్సాహాన్ని చూసి బియాట్రస్ సంతోషిస్తుంది. అలెహాంద్రాకు తోడ్పడాలనీ, వీలైతే ఈ సంవత్సరంలో తనే కిశోర ప్రాయుల బృందం ఒకదానికి ప్రయోక్తగా సేవలను అందించడాన్ని

నేర్చుకోవాలనీ తనకున్నదని ఆమెకు – మధ్యాహ్నం తరువాత – నమ్మకం కుదురుతుంది. అయితే, ఈలోపుగా తను శిక్షణాసంస్థానం వారి కొన్ని పుస్తకాల అధ్యయనాన్ని ముగించాలని గ్రహిస్తుంది. అయినప్పటికీ, తాను ఇంతవరకూ పయనిస్తూ వచ్చిన అదే స్థిరమైన వేగంతోనే వాటి అధ్యయనంలోనూ ముందుకు సాగాలని దృఢంగా సంకల్పించుకుంటుం దామె.

అలెహాంద్రానుండి అందిన అదే నిరంతర సహకారంతో, ప్రోత్సాహంతో సేవాపథంలో ముందుకు సాగుతుంది బియాట్రస్. ఇక, కొన్ని మాసాల అనంతరం, 3వ పుస్తకాన్ని ముగించబోయే ముందటి తన కథను – మనం మళ్లీ కొనసాగిద్దాం. అమె అధ్యయన కేంద్ర శిక్షకురాలు, బాలల తరగతి అధ్యాపకురాలైన మారీబేల్‌ను – క్రొత్తగా ఏర్పడిన 1వ గ్రేడ్ తరగతిలోని చిన్నపిల్లల తల్లిదండ్రులను సందర్శించే విషయంలో, వంతులవారీగా తనకు తోడు రమ్మని బియాట్రస్‌నూ ఆమెతో పాటు బృందంలో పాల్గొంటున్నవారినీ ఆహ్వానించమని – అడుగుతుంది. 3వ పుస్తకం అధ్యయనం ద్వారా తాను చాలా నేర్చుకున్నానని భావిస్తుంది బియాట్రస్. ఆ పుస్తకం నుండి తాను ఏర్పరుచుకున్న అవగాహనలు ప్రయోక్తగా తన సేవాసామర్థ్యాన్ని పెంపొందిస్తాయని – అదే అంశాన్ని పలుమార్లు చెప్పిన – అలెహాంద్రానుండి తెలుసుకుంటుం దామె.

వాళ్లు సమావేశ మైనప్పుడు 'మనం ఎమ్మా తల్లిగారింటికి వెళుతున్నా,' మంటుంది మారీబేల్. "తను (ఎమ్మా) మంచి చురుకైన అమ్మాయి, నేర్చుకోవడం తనకెంతో ఇష్టం. నే నిప్పటికే తన అమ్మానాన్నలను ఒక సారి కలుసుకుని, బహాయి బాలల తరగతి స్వభావాన్ని వారికి వివరించాను. వారు కూడా సంతోషంగా ఎమ్మాను దానికి అనుమతించారు. తరగతిని గురించి ఇంకా వినాలన్న ఆసక్తిని వాళ్ల అమ్మ వ్యక్తం చేసింది; మనం బోధిస్తున్న అధ్యయన పాఠ్యాలలో అంతర్గతమై ఉన్న విద్యాసంబంధిత అంశాలను గురించి మళ్లీ వచ్చి కొంచెంగా వివరిస్తానని మాట ఇచ్చాను. నాకోసమని కొన్ని అంశాలను కూడా వ్రాసుకున్నాను. మీరు సరేనంటే, వాటిని కలిసి చదువుకుని, వాటి మీద మాట్లాడదా," మని వివరిస్తుందామె. వారు చర్చించిన అంశాలివి:

- ముందుగా మిసెస్ మార్టినెజ్‌కు, నా తరగతిలో ఎమ్మా ఉండడం ఎంత సంతోష మనిపిస్తున్నదో చెబుతాను; తనకున్న అపురూప లక్షణాలను కొన్నింటిని ప్రస్తావిస్తాను.
- బహాఉల్లా దివ్యలేఖనాల నుండి తీసుకున్న ఈ ఉల్లేఖనాన్ని అమెతో కలిసి చదవడంతో, చర్చను మొదలుపెట్టడం ఉత్తమం అనిపిస్తున్నది:

  **"అమూల్య మణిమయసంపన్నమగు ఖనిగ మానవుని పరిగణింపుడు. కేవలము విద్యమాత్రమే – అది తన యైశ్వర్యములను వెల్లడించి, తన్మూలమున మానవాళి లబ్ధినొందునటు లొనరింపగలదు."**[37]

- ఒక అధ్యాపకురాలిగా నన్ను, ఈ ఉల్లేఖనం ఎంతగా ప్రభావితం చేసిం దన్నదానిని గురించి కొన్ని భావాలను తనతో పంచుకుంటాను. తరగతిలో పిల్లలను చూస్తూ, వాళ్లు అమూల్యమైన మణులని భావించుకుంటున్నప్పుడల్లా, నా మనస్సు ఆనందంతో ఉప్పొంగిపోతూ ఉంటుం దంటాను. దైవిక లక్షణాలను ప్రదర్శించే సమర్థత వారిలోని ప్రతి ఒక్కరికీ ఉన్నది. వారిలో ప్రతి ఒక్కరికీ – తెలుసుకుని, అభివృద్ధి చేయవలసిన నిపుణతలు ఉన్నాయి. వారిలో ప్రతి ఒక్కరూ అమూల్యమైన సమాజసభ్యుడిగా తయారై, ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేయగలరు.
- తరువాత, నేను వీలైతే – ప్రతి బాలుడి/బాలికలోనూ విద్య వెలికితీయ ప్రయత్నించే మణులకు కొన్ని ఉదాహరణలను ఇస్తాను. మేధాశక్తులను కొన్నింటిని, అంటే ఉదాహరణకు ప్రకృతి నియమాలను కనుకొనడం, చక్కని కళాకృతులను రూపొందించడం, ఉదాత్తభావాలను వ్యక్తం చేయడం మొ. వి – ప్రస్తావించగలను. సరైన విద్య లభిస్తే, పిల్లలు ఈ శక్తులను అభివృద్ధి చేసుకో నారంభించగలరని వివరిస్తాను. కాని, ఇది జరగాలంటే చిరుప్రాయంలోనే వారు కొన్ని విశిష్ట లక్షణాలను సంతరించుకోవాలి. ఉదాహరణకు: వారు అప్రమత్తతను వహించడం, అవసరమైనప్పుడు కష్టించి పనిచేయడం, తాము చేస్తున్న పనిపై దృష్టిని కేంద్రీకరించడం లాంటివాటిని నేర్చుకోవాలి. సాటివారి క్షేమాన్ని పట్టించుకునే, సమాజాన్ని సేవించదలిచే వ్యక్తులుగా వారు ఎదగాలి. అందుకనే చిన్నతనంలోనే వారి ప్రవర్తన మెరుగుదలను గమనించే విషయంపై దృష్టిని సారించడం ముఖ్యం.
- ఇక, తన కూతురు ఎలాంటి వ్యక్తి కావాలని తాను ఆశిస్తున్నదన్న దానిని గురించి తన ఆలోచనలను కొన్నింటిని పంచుకోవలసిందిగా మిసెస్ మార్టినెజ్‌ను అడగడానికి ఇది చక్కని సందర్భమౌతుంది. ఎమ్మా ముఖ్యంగా సంతరించుకోవలసినవిగా ఆమె భావించే కొన్ని ప్రవర్తనాపరమైన లక్షణా లేమిటి?

- ఆమె పేర్కొనే విశిష్ట లక్షణాలలోనివి కొన్ని, నిస్సందేహంగా ఆధ్యాత్మిక లక్షణాల వర్గంలోకి వస్తాయి; నేను తరువాత పరిచయం చేసేదీ అదే. మనిషిఏర్పరుచుకోవలసినవీ, అతని అస్తిత్వానికి అత్యావశ్యకమైనవీ అయిన విశిష్టలక్షణాలు కొన్ని ఉన్నాయంటాను. అవి మానవుడి ఆత్మకు చెందుతాయి. దైవలక్షణాలను ప్రతిఫలించేలా మన మనోదర్పణాన్ని ప్రక్షాళించుకునే కొద్దీ వాటిని మనం అభివృద్ధి చేసుకుంటాం. వీటిని మనం ఆధ్యాత్మిక లక్షణాలని పేర్కొంటాం; మనం 1వ గ్రేడ్ తరగతులలో బోధించే పాఠాలు చాలావరకూ ఈ లక్షణాలపైననే కేంద్రీకృతాలౌతాయి.

- అలా (చర్చను) కొనసాగిస్తూ, 3వ పుస్తకపు 1వ గ్రేడ్‌లో ప్రస్తావితమైన కొన్ని ఆధ్యాత్మిక లక్షణాలను వ్రాసుకుని, వాటికి సంబంధించిన ఉల్లేఖనాలను తనతో పంచుకుంటాను. ఎమ్మా ఈ ఉల్లేఖనాలను కంఠస్థం చేస్తుందనీ, వీటినీ, అలాగే తాను నేర్చుకునే ప్రార్థనలనూ తనకోసం పఠించవలసిందిగా ఎమ్మాను అడగవచ్చునని మిసెజ్ మార్టిమెజ్‌కు వివరిస్తాను.

  – ప్రేమ

  **"ఓ స్నేహితుడా! నీ హృదయోపవనమున ప్రేమయను గులాబిని తప్ప వేరొక మొక్కను నాటవలదు. . . "**[38]

  – న్యాయము

  **"న్యాయమార్గము ననుసరింపుడు, ఏలయన, నిక్కముగ సత్పథమిదియే."**[39]

  – సత్యపరాయణత

  **"సత్యపరాయణతే సకల మానవసద్గుణాలకు మూలము."**[40]

  – ఉల్లాసము

  **"ఓ మనుష్యతనయా! నన్ను దర్శించి, నా సౌందర్యమును ప్రతిబింబించుట కర్షుడవగుదువు, కనుక నీ హృదయోల్లాసముతో ఆనందింపుము."**[41]

పై భావాలు ఒక సందర్శనకు సరిపోతాయని మారీబేల్, బియాట్రస్‌లు నిర్ధారించుకుంటారు. స్వయంగా మీరు కూడా త్వరలోనే 3వ పుస్తకాధ్యయనానికి వెళతారు; బాలల ఆధ్యాత్మికవిద్యకు సంబంధించి రూహి సంస్థానం వారి ఆరు సంవత్సరాల కార్యక్రమాన్ని రూపొందించే నియమాలను కొన్నింటిని సమీక్షించే అవకాశం మీకు వస్తుంది. ఒకవేళ అంతకు ముందే, ఒక బాలల తరగతి అధ్యాపకుడితో కలిసి (ఆ తరగతిలోని పిల్లల) తల్లిదండ్రులలో కొందరిని సందర్శించే సందర్భం తటస్థించిన పక్షంలో, ఇక్కడ ప్రస్తావితమైన భావనలు మీకు తప్పక ఉపకరిస్తాయి; కనుక, ఇప్పుడు వాటిని ఏ అంశానికా అంశంగా మీ అధ్యయన బృందంలో చర్చించండి.

## 16వ విభాగము

"మానవుల యందున స్నేహ, సంఘీభావ బంధము లెంత దృఢతరములై యుండిన, సమస్త మానవ కార్యకలాప క్షేత్రముల యందునను నిర్మాణాత్మక, లక్ష్యసాధనాత్మక శక్తి సైత మంతియే దృఢతరమై యుండు," అనే అబ్దుల్–బహా వాక్కులను మనం ఇంతకు ముందు చదివి ఉన్నాం. గృహాలను సందర్శించడంలోనూ, (ఆయా నివాసాల వాసులను) మన గృహాలకు ఆహ్వానించడంలోనూ, మనం: "సామాజిక స్ఫూర్తిని పెంపొందించే ఆధ్యాత్మిక అనుబంధాలను నెలకొల్పుతున్నా," మని విశ్వన్యాయమందిరం మనకు చెబుతున్నది. అభివృద్ధి చెందుతున్న మన సమాజ సంస్కృతిపై ఈ అభ్యాస ప్రభావాన్ని మనం తక్కువగా అంచనా వేయకూడదు.

మనం మునుపటి విభాగాలలో – ఒకరి ఇంటిని ఒకరం సందర్శించేటప్పుడు చోటుచేసుకోగల అనేక విశిష్టమైన చర్చలను మనం పరిశీలించాం. సేవాపథంలో పయనించేటప్పుడు, మన వైయక్తిక, సమిష్టి జీవితాలకు బహాఉల్లా బోధనల అనువర్తనను గురించి మన గ్రామంలో, పట్టణంలో లేదా సామీప్యప్రాంతంలో చోటుచేసుకునే సువిస్తృత చర్చలో మనమందరమూ పాల్గొంటాం. ఇది ఒక్కోసారి – ఈ బోధనలను గురించిన తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో ఎక్కువమందికి తోడ్పడేందుకై నిర్వహించబడే అనేకానేక సాధారణ సందర్శనల సందర్భంగా చోటుచేసుకుంటుంది. అనేక ఇతర సందర్భాలలోనూ, శిక్షణాసంస్థానం వారి విద్యా/శిక్షణా కార్యక్రమాలూ, వాటి లక్ష్యాలూ, వాటిలోని విషయమూ

చర్చనీయాంశమౌతుంది. సమాజనిర్మాణ ప్రక్రియలో పాల్గొనవలసిందన్న ఆహ్వానాలను ఎందరెందరో పొరుగువారికీ, మిత్రులకూ అందించడం జరుగుతుంది. భవిష్యత్తువంకకు దృష్టిని సారిస్తూ, మీముందర విస్తరించుకుని ఉన్న సేవాపథంలో పయనిస్తూ, ఈ భాగంలో ప్రస్తావితమైన విషయాన్ని చక్కగా తెలుసుకోవడానికీ, ఒక్కొక్క ప్రధానాంశం గురించీ సంభాషిస్తూ అనుభవాన్ని సంతరించుకుంటూ ఉండడానికీ, ఇంకా – బహాఉల్లా బోధనలను గురించిన మీ స్వీయపరిజ్ఞానాన్ని దృఢీకరించుకుంటూ ఉండడానికీ మీరు అన్ని ప్రయత్నాలనూ చేయాలి. ఆ విధంగా, భగవద్వచనాన్ని ఇతరులతో పంచుకోవడమన్న అనంతమైన ఆనందం మీదౌతుంది.

## ప్రస్తావిత గ్రంథాలు


1. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, **2018**, అరబ్బీ #**4** [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 4, p. 4.]
2. Bahá'u'lláh, in *Bahá'í Prayers*: *A Selection of Prayers Revealed by Bahá'u'lláh, the Báb, and 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'i´ Publishing Trust, 2002, 2017 printing), p. 4.
3. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, **2020**, # **4**, [*Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), IV, par. 1, p. 5.]
4. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, **5** [Ibid., V, par. 2, pp. 6–7.]
5. 'Abdu'l-Bahá, in *Bahá'í Prayers*, p. 81.
6. Ibid., p. 111.
7. Ibid.
8. From a talk given on 16 August 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'i´ Publishing, 2012), par. 23, p. 364.
9. 'Abdu'l-Bahá, in *Bahá'í Prayers*, p. 130.
10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #**45** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, XLV, par. 1, pp. 111–12.]
11. 'Abdu'l-Bahá, cited by Shoghi Effendi, *The World Order of Bahá'u'lláh: Selected Letters* (Wilmette: Bahá'i´ Publishing Trust, 1991, 2012 printing), p. 139.
12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, # **5** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, V, par. 5, p. 8.]
13. From a talk given by 'Abdu'l-Bahá on 5 May 1912, published in *The Promulgation of Universal Peace*, par. 4, p. 128.
14. From a talk given on 21 October 1911, published in *Paris Talks: Addresses Given by 'Abdu'l-Bahá in 1911* (Wilmette: Bahá'i´ Publishing, 2006, 2016 printing), no. 6.7–8, p. 22.
15. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, # **146** [*Gleanings from the Writings of Bahá'u'lláh*, CXLVI, par. 1, p. 357.]
16. From a talk given by 'Abdu'l-Bahá on 5 May 1912, published in *The Promulgation of Universal Peace*, par. 4, p. 128.
17. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # **44** [*The Hidden Words*, Persian no. 44, p. 37.]
18. నిగూఢ ప్రవచనములు, పారశీకం # **66** [Ibid., Persian no. 66, p. 45.]
19. From a Tablet of 'Abdu'l-Bahá. (authorized translation)
20. From a talk given by 'Abdu'l-Bahá on 25 September 1912, published in *The Promulgation of Universal Peace*, par. 2, pp. 478–79.
21. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2010, 2015 printing), no. 43.1, p. 125.
22. Ibid., no. 207.3, p. 360.

23. Bahá’u’lláh, in *Bahá’í Meetings: Extracts from the Writings of Bahá’u’lláh, ‘Abdu’l-Bahá, and Shoghi Effendi*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá’i´ Publishing Trust, 1976, 1980 printing), p. 3.

24. Ibid.

25. *Tablets of Abdul-Baha Abbas* (New York: Bahá’i´ Publishing Committee, 1916, 1930 printing), vol. 3, p. 631. (authorized translation)

26. **బహాఉల్లా, కితాబ్–ఎ–అఖ్దస్:** పరమ పవిత్రగ్రంథము, **(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2005)** # **57** [Bahá’u’lláh, in *The Kitáb-i-Aqdas: The Most Holy Book* (Wilmette: Bahá’í Publishing Trust, 1993, 2013 printing), par. 57, p. 41.]

27. *Selections from the Writings of ‘Abdu’l-Bahá*, no. 48.1, p. 130.

28. From a letter dated 27 August 1989, published in *Messages from the Universal House of Justice, 1986–2001: The Fourth Epoch of the Formative Age* (Wilmette: Bahá’í Publishing Trust, 2010), no. 69.2, pp. 132–33.

29. Ibid., no. 69.9–10, p. 135.

30. నిగూఢ ప్రవచనములు**,** పారశీకం # [**49** *The Hidden Words*, Persian no. 82, p. 51.]

31. Ibid., Persian no. 80, p. 51.

32. ‘Abdu’l-Bahá, *The Secret of Divine Civilization* (Wilmette: Bahá’í Publishing, 2007, 2016 printing), par. 46, p. 33.

33. నిగూఢ ప్రవచనములు**,** పారశీకం # **49** [*The Hidden Words*, Persian no. 49, p. 39.]

34. Shoghi Effendi, cited in *Bahá’í News*, no. 13 (September 1926), p. 1.

35. From a talk given by ‘Abdu’l-Bahá on 17 November 1912, published in *The Promulgation of Universal Peace*, par. 3, p. 617.

36. From a message dated 21 April 2010 (Ridvan 2010), published in *Framework for Action: Selected Messages of the Universal House of Justice and Supplementary Material, 2006–2016* (West Palm Beach: Palabra Publications, 2017), no. 14.16, p. 82.

37. బహాఉల్లా దివ్యలేఖన సంహిత**,** #**122** [*Gleanings from the Writings of Bahá’u’lláh*, CXXII, par. 1, p. 294.]

38. నిగూఢ ప్రవచనములు**,** పారశీకం # **3** [*The Hidden Words*, Persian no. 3, p. 23.]

39. బహాఉల్లా దివ్యలేఖన సంహిత**,** #**118** [*Gleanings from the Writings of Bahá’u’lláh*, CXVIII, par. 1, p. 283.]

40. ‘Abdu’l-Bahá, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice* (Wilmette: Bahá’i´ Publishing Trust, 2006, 2018 printing), par. 40, p. 39.

41. నిగూఢ ప్రవచనములు**,** అరబ్బీ # **36,** [*The Hidden Words*, Arabic no. 36, p. 12.]